ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

15-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 74, పేజీలు : 12 వెల : 6.50


వచ్చే పదేళ్లలో మరో కొవిడ్ తరహా మహమ్మారి 5లో

పత్తి ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం 7లో

# అడుగుజాడ అంబేద్కర్‌ది


హైదరాబాద్‌లో శుక్రవారం ఆవిష్కరించిన 125 అడుగుల అంబేద్కర్ మహావిగ్రహం

## అంబేద్కర్ ఆశయాలు పాటించడమే
# మనం ఇచ్చే ఘన నివాళి

### ప్రకాశ్ అంబేద్కర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్14:** దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్‌లోనే ఉండాలనే బిఆర్ అంబేద్కర్ ఆశయం నెరవేరలేదని ఆయన మనవడు ప్రకాశ్ అంబేద్కర్ తెలిపారు. హుస్సేన్‌సాగర్ వద్ద నెలకొల్పిన 125 అడుగుల బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన రాజ్యాంగ నిర్మాత ఆశయాలు, కీర్తిని గురించి ప్రసంగించారు. ≫2


శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సీఎం జగన్, తదితరులు

## దేశాన్ని శక్తిమంతం చేసిన రాజ్యాంగం ఆయనిచ్చినదే
## అంబేద్కర్ స్ఫూర్తితోనే పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టాం
## 132వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ, ఏప్రిల్14, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత దేశాన్ని విశ్వ వ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారురాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు.కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకోల్పేందుకు బాబా సాహేబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.ఆయన స్ఫూర్తితోనే పేదరికం అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందే దిశలో ఈ ఏడాది జూలై నాటికి విజయవాడలో బాబాసాహేబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.భారతరత్న బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి విగ్రహనికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్ని ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు.రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ప్రత్యేకంగా ≫2



## ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేసిన రాహుల్
### సామాన్లు సోనియా నివాసానికి తరలింపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తన ఎంపి పదవిపై అనర్హత వేటుపడటంతో ఢిల్లీలోని ప్రభుత్వ బంగ్లాను శుక్రవారం ఖాళీ చేశారు. ఏప్రిల్ 22లోగా ఆయన తన బంగ్లాను ఖాళీ చేయాలని లోక్ సభ హౌజింగ్ కమిటీ ఇప్పటికే నోటీస్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాహుల్ తనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేశారు. ఢిల్లీలోని 12తుగ్లక్ లేన్‌లోని ప్రభుత్వబంగ్లాలో ఉన్న సామానును శుక్రవారం ట్రక్కుల ద్వారా తరలించారు. ఢిల్లీలోని 10 జనపథ్‌లోని సోనియాగాంధీ నివాసానికి సామాన్లనుతరలించారు.రాహుల్‌గాంధీ 2004 నుంచి వరుసగా నాలుగుసార్లు లోక్ సభకు ఎన్నికయ్యారు.తొలిసారి ఎన్నికైననాటి నుంచి ఆయన ఢిల్లీలోని తుగ్లక్ లేన్ లోని భవనంలోనే ఉంటున్నారు. ≫2

# ఉక్కు ప్రై'వేటు' ఆగదు..
## వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నుంచి పెట్టుబడుల ఉపసంహారణ కొనసాగుతుందన్న కేంద్రం

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేది లేదని కేంద్రం స్పష్టం చేసింది. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్)లో పెట్టుబడుల ఉపసంహారణ ప్రక్రియను నిలుపదల చేయలేదని తెలిపింది.ఈ ప్రక్రియను నిలుపుదల చేసినట్లు వస్తున్న వార్తలను కేంద్ర ఉక్కుమంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. స్టీల్‌ప్లాంట్‌లో పెట్టుబడుల ఉపసంహారణ ప్రక్రియ కొనసాగుతొందని స్పష్టం చేసింది. స్టీల్‌ప్లాంట్ పనితీరు మెరుగుకు ప్రభుత్వం,రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ తన వంతు కృషి చేస్తున్నాయంటూ ఈ మేరకు ఉక్కుమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.ఇప్పటికిప్పుడు స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం చేయాలని కేంద్రం అనుకోవడం లేదని, ప్లాంటును బలోపేతం చేసే ప్రయత్నాలు చేస్తున్నామంటూ కేంద్రమంత్రి పగ్గన్ సింగ్ నిన్న ప్రకటించారు.

ఈ విషయంలో ఉక్కు యాజమాన్యం, కార్మిక సంఘాలతో ప్రత్యేకంగా చర్చిస్తామని తెలిపారు.మంత్రి కేంద్రమంత్రి పగ్గన్ సింగ్ ప్రకటన గమనించినప్పుడు ఆయన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ తాత్కాలిక ఆగుతుందనే విషయం స్పష్టమవుతుంది.ఈ రోజు ఉక్కు మంత్రిత్వ శాఖ ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రైవేటీకరణ ప్రకటన కొనసాగుతుంది. ఇందుకు సంబంధించిన సాంకేతికంశాలను వివరించింది.

## విద్యుదాఘాతానికి నలుగురు మృతి 2లో



## జనసేన ప్రధాన కార్యదర్శిగా నాగబాబు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొణిదెల నాగబాబును నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేసారు.నాగబాబు ప్రస్తుతం జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఉన్నారు. ఆయన సేవలు పార్టీకి మరింత ఉపయోగపడే విధంగా కీలక బాధ్యతలను అప్పగించారు. పార్టీ పరంగా కొన్ని కీలకనిర్ణయాలను తీసుకునే అవకాశం ప్రధాన కార్యదర్శికి ఉంటుంది.నాగబాబు ఇకపై పార్టీకార్యకలపాలను పూర్తి స్థాయిలో చూస్తారు. ఆయన వివిధ ప్రాంతాల్లో పార్టీ క్యాడర్‌ను పటిష్టం చేసేందుకు ఎక్కువగా దృష్టి పెడతారు. విదేశాల్లో ఉన్న జనసేన పార్టీ ప్రతినిధులు,అభిమానాల్ని సమన్వయ పరిచే బాధ్యతల్ని కూడా నాగబాబు నిర్వర్తిస్తారు. ఎన్ఆర్ఐల సేవలను పార్టీ కోసం ఉపయోగించుకోనన్నారు. నెల్లూరుకు చెందిన వేములపాటి అజయ్‌కుమార్‌ను ≫2

## వివేకా హత్యకేసు
# ఉదయ్‌కుమార్ రెడ్డి అరెస్టు
### గతంలో అవినాష్‌కు వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన ఉదయ్
### మరో 15మందికి త్వరలో నోటీసులు!

**పులివెందుల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ అధికారులు వేముల మండలం గొల్లలగూడూరు గ్రామానికి చెందిన గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసి మరోసారి దూకుడు పెంచారు. ఉదయ్‌కుమార్‌రెడ్డి తండ్రి ప్రకాష్‌రెడ్డి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మామకు చెందిన దినేష్‌నర్సింగ్ హోంనందు చాలా ఏళ్లుగా పనిచేస్తూ వారి కుటుంబానికి నమ్మకస్తుడిగా ఉన్నారు. వైఎస్ అవినాష్‌రెడ్డి ఎంపీ అయిన తరువాత ప్రకాష్‌రెడ్డి కొడుకు అయిన ఉదయ్‌కుమార్‌రెడ్డి కొంతకాలం వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. ఉదయ్‌కుమార్‌రెడ్డి యురేనియం కర్మాగారంలో ఉద్యోగం చేస్తున్నారు. వివేకా హత్య జరిగిన రోజు ఉదయ్‌కుమార్‌రెడ్డికి కూడా ఎక్కువ ఫోన్‌కాల్స్ వెళ్లినట్లు, హత్య సంఘటనలో ఆధారాలను తుడిచిన విషయంలో పాత్ర ఉందని సీబీఐ అధికారులు గుర్తించారు. ఈ కేసులో పలుమార్లు ఇప్పటికే విచారించారు. ఈ మధ్యకాలంలోనే సీబీఐ


ఉదయ్‌కుమార్ రెడ్డి


విచారణను ఏప్రిల్ చివరికల్లా పూర్తి చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సూచించడంతో సీబీఐ అధికారులు విచారణను వేగవంతం చేశారు. ఇందులో భాగంగానే ఉదయ్‌కుమార్‌రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. దీంతో పులివెందుల నియోజకవర్గంతో పాటు కడపజిల్లా వ్యాప్తంగా ఉదయ్‌కుమార్ ≫2

## ఒక్కరోజులోనే 11,109 కేసులు
### విజృంభిస్తున్న కరోనా
### కరోనాతో 29 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** భారత్‌లోకరోనా కొత్తకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 11,109 కేసులు నమోదయితే 29 మంది మృతిచెందారు. దీనితో క్రియాశీలకేసులు 50వేలకు చేరువగా ఉన్నాయి. మొత్తం 49,622కి పెరిగినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. చనిపోయిన వారిలో ముగ్గురు చొప్పున ఢిల్లీ, రాజస్థాన్ లోను ఛత్తీస్‌ఘర్, పంజాబ్‌లలో ఇద్దరు చొప్పున, హిమాచల్, కర్ణాటక, కేరళ, మధ్య ప్రదేశ్; మహారాష్ట్ర, ఒడిశా, పుదుచ్చేరి, తమిళనాడు, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్కరుచొప్పున మరణించారు. వీరితోపాటు మరో తొమ్మిది మంది ఉన్నట్లు కేరళ వెల్లడించింది. గత 24గంటల్లో 6456 మందిరోగులు కోలుకున్నారు.మొత్తం రికవరీలు 4,42,16,583కి పెరిగింది. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.71శాతంగా ఉంది. మరణాల రేటు 1.19శాతంగా ఉన్నట్లు తేలింది. రోజు వారి పాజిటివిటీరేటు 5.01శాతంగా ఉంటే వారం ప్రాతిపదికన పాజిటివిటీరేటు 4.29శాతంగా ఉంది. గత 24 గంటల్లో కేవలం 467డోసులు మాత్రమే టీకాలు వేసామని ఆరోగ్యశాఖ ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 220.66కోట్ల టీకాలు వేసారు. 95.21కోట్లు రెండో డోసు, ≫2

## హిందూరాజ్యం కోసం
# ప్రధాని మోడీ కుట్రలు

### సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ప్రకాష్ కరత్



**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో హిందూరాజ్యంను అమలులోకి తీసుకుని వచ్చేందుకు ప్రధాని నరేంద్రమోడీ కుట్రలు పన్నుతున్నారని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్ అన్నారు.ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద భారతీయ జనతా పార్టీని,ప్రధాని నరేంద్ర మోడీని సాగనంపుదామం,దేశాన్ని కాపాడుదమంటూ విజయవాడలో సీపీఎం,సీపీఐ సంయుక్తంగా "ప్రచారభేరీ"ని నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రకాశ్‌కారత్ మాట్లాడుతూ ఇప్పుడు మన దేశాన్ని పాలిస్తున్న వారు స్వతంత్ర సంగ్రామంలో ఎన్నడు పాల్గొనలేదన్నారు.ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని పాశ్యాత్య వైఖరిలో కాకుండా మనుస్మృతి అనుసరించాలని చెప్పుకొచ్చిందన్నారు. ఆర్ఎస్ఎస్ బ్రిటిష్ వాళ్ళకు వ్యతిరేకంగా పోరాడలేదన్నారు. వాళ్ళు ముస్లింలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.మోడీ రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఆ రాజ్యాంగాన్ని వమ్ముచేసి హిందు రాజ్యం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు నోరు ఎత్తడానికి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలను ఉపయోగించి ప్రతిపక్ష నాయకులను భయపెడుతున్నారన్నారు.మోడీ ప్రభుత్వం హిందుత్వ సిద్ధాంతం తెచ్చేందుకు ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ముస్లింలు, మైనార్టీల లవ్‌జిహాద్, గోహత్య అంటూ కొత్త చట్టాలు తెస్తూ కేసు పెడుతున్నారన్నారు. 2014లో అదాని ఆస్తి రూ.50వేల కోట్లు నుంచి 2022 నాటికి రూ.10,50లక్షల కోట్లుకు చేరిందని తెలిపారు.మోడీ ప్రభుత్వంలలో అసమానతలు పెరిగిపోయాయన్నారు.సాధారణ ప్రజలు ఈ సమయంలో ధరలు పెరుగుదల వల్ల ఎంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారులపై సంపదపన్ను,క్యాపిటల్‌గేన్స్ టాక్స్,ఇతర టాక్స్‌లు వేయడం లేదన్నారు.దీనితో సాధారణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులపై సంపద పన్ను, క్యాపిటల్‌గేన్స్ టాక్స్,ఇతర ట్యాక్స్‌లు వేయడం లేదన్నారు.దీనితో సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చిన్న తరహా పరిశ్రమలు ఉద్యోగాల కల్పన ≫2



## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు
# సిబిఐ నోటీసులు
### లిక్కర్ స్కాంలో రేపు విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సిబిఐ అధికారులు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను టార్గెట్ చేశారు. ఇప్పటివరకు ఆప్ పార్టీకి చెందిన ముఖ్య నేత ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సహ పలువురిని విచారించడంతో అరెస్టు చేసిన సిబిఐ తాజాగా ఇదేకేసులో సిఎం కేజ్రీవాల్‌కు శుక్రవారం నాడు నోటీసులు జారీచేసింది. ఈ నెల 16వ తేదీన విచారణకు రావాలని ఆ నోటీసులో ఆదేశించారు. ఢిల్లీలోని సిబిఐ ప్రధానకార్యాలయంలో ఈ విచారణ జరిగే వీలుంది.కాగా ఈ నోటీసులపై కేజ్రీవాల్ ≫2



శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చంద్రబాబు

## జగన్ హయాంలో
# దళితులపై దమనకాండ
### అంబేద్కర్ దేవుడితో సమానం: చంద్రబాబు

**గుడివాడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** వైస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో దళితులపై దమనకాండ జరుగుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. కృష్ణాజిల్లా, గుడివాడ వికెఆర్ అండ్ వివిఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో దళితులపై 6వేలకు పైగా దారుణాలు జరిగాయన్నారు. జగన్ లాంటి పాలకులు దళితుల్ని, ప్రజల్ని వేధిస్తారన్న విషయం మహానుభావుడు అంబేద్కర్‌కు తెలిసుంటే రాజ్యాంగం ద్వారానే ఇటువంటివారు అధికారంలోకి రాకుండా చేసేవారన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశ ఆస్తి అని, ఆయన పూర్తిగా ప్రజల మనిషి, ఆయన ఏ వర్గానికో ప్రాంతానికో పరిమితం కాదని, ఆయన రాసిన రాజ్యాంగాన్ని నిజంగా అమలు చేయడమంటే సమాజంలో ఆర్థిక అసమానతలు లేకుండా చేయడమేనన్నారు. ఎన్డీఏ కన్వీనర్‌గా నాడు కెఆర్.నారాయణన్‌ను రాష్ట్రపతిగా ప్రతిపాదించానన్నారు. ప్రతిభాభారతి, జిఎంసి బాలయోగిలను శాసనసభ, లోక్‌సభ స్పీకర్లను చేసింది తెలుగుదేశం పార్టీయేనన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి అది ఇచ్చిన 42ప్రతిపాదనలను ఆమోదించి అంటరానితనం నిరూ మ్మూలనకు టిడిపి ఎనలేని కృషి చేసిందన్నారు.

డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ గురించి నేటి యువత తెలుసుకోవాలన్నారు. సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ శక్తిగా ఎదిగిన మహానుభావుడు అంబేద్కరన్నారు. ఆయన చరిత్రతోపాటు ప్రజాహితం కోసం పనిచేసిన గొప్పవాళ్ళ గురించి యువత ఖచ్చితంగా తెలుసుకోవాలని సూచించారు. బడుగు బలహీనవర్గాలు, దళితుల్ని ఆర్థికంగా, సామాజికంగా చైతన్యవంతుల్ని చేయడానికి, వారిలో ధైర్యం నూరుపోయడానికి తాను అంబేద్కర్ మార్గాన్నే ఎంచుకొని, ఆయన చూపిన బాటలోనే నడిచానని స్వర్గీయ ఎన్టీఆర్ ఒక సందర్భంలో చెప్పారన్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి సమాజంలో చిన్నచూపుకు గురవుతున్న వర్గాలనుఆదుకోవడానికి వారికి అంబేద్కర్ ≫2



అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, సోనియాగాంధీ తదితరులు

# జగన్ హయాంలో దళితులపై దమనకాండ

≫రిజర్వేషన్లు కల్పించారన్నారు. అంబేద్కర్ మహాశయుడు కేవలం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వాడనే దురాభిప్రాయాన్ని వీడాలన్నారు. రాజ్యాంగం రూపొందించిన తరువాత అంబేద్కర్ నెహ్రూ కేబినెట్లో మంత్రిగా చేరారన్నారు. ఆ సమయంలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇవ్వాలని ప్రతిపాదించారని, కానీ ఆనాడు ఆ బిల్లు చట్టసభల్లో పాస్ కాలేదన్నారు. ఆనాటి అంబేద్కర్ కలను ఎన్టీఆర్ నిజం చేశారన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి, అంబేద్కర్‌కు నిజమైన వారసుడిగా పేరుపొందారన్నారు. వారసులు అంటే మహనుభావుల ఆశయాల్ని నిజంచేసే వారి సిద్ధాంతాల్ని ఆచరణలో అమలు చేసేవారన్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్ అయ్యాక అంబేద్కర్ భారతరత్న వచ్చే విధంగా కృషి చేశారన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని పార్లమెంట్లో ప్రతిష్ఠించేందుకు తెలుగుదేశం పార్టీ ఎనలేని కృషి చేసిందన్నారు. ఇళ్ల నిర్మాణంలో నూటికి 50శాతం రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీలకు అమలుచేసిన ఘనత, ఎస్సీ ఎస్టీలకు నాణ్యమైన ఉచితవిద్య అందించేందుకు రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలలతో సంక్షేమ విద్యా వ్యవస్థకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరేనన్నారు. 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి, అమరావతిలోని స్మృతివనం నిర్మాణానికి అంకురార్పణ చేశామన్నారు. టీడీపీ ప్రభుత్వం అమరావతిలో ప్రారంభించిన స్మృతివనం ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించిందన్నారు. రివర్స్ పాలనవల్ల 15ఎకరాల్లో రూ.100కోట్లతో నిర్మించ తలపెట్టిన అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టుకు జగన్ ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. సబ్‌ప్లాన్ ప్రకారం ఎస్సీలకు నిధులు కేటాయించి, ఆ సొమ్మును వారి సంక్షేమానికి వినియోగించాలి. చట్టపరంగా ఎస్సీలకు దక్కాల్సిన హక్కులు, న్యాయాన్ని కూడా లేకుండా చేశారని విమర్శించారు. ఒక్కఛాన్స్ అని అధికారంలోకి వచ్చి ఎస్సీలకు తీరని ద్రోహం చేసిన వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడన్నారు. ఎస్సీ కుటుంబాల్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందర్నీ ఉన్నత విద్యావంతుల్ని చేసింది టీడీపీ అన్నారు. ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలుంటే జగన్ అమ్మఒడి ఒక్కరికే ఇస్తూ, మరొకరి చదువుకు అడ్డు పడుతున్నాడన్నారు. టీడీపీ హయాంలో ఎస్సీల కోసం 27 ప్రత్యేక పథకాలు అమలు చేసామన్నారు. జగన్ ముఖ్యమంత్రి కాగానే వాటన్నింటిని రద్దు చేశారన్నారు. అధికారంలోకి రాగానే వెనుకబడిన వారిని కులాలకు అతీతంగా ఆదుకుంటేనే ఆర్థిక అసమానతలు తగ్గుతాయన్నారు. రూ.33వేలకోట్ల సబ్‌ప్లాన్ నిధుల్ని జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కులాంతర వివాహం చేసుకునే వారికి ఇచ్చే ఆర్థిక ప్రోత్సాహం వంటివాటిని రద్దుచేశారన్నారు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీలకు 150యూనిట్ల ఉచిత విద్యుత్ అందించానన్నారు. దాన్ని కూడా జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. 4ఏళ్లలో విద్యుత్ ఛార్జీలు దారుణంగా పెంచారన్నారు. విద్యుత్ ఎక్కువ వాడుతున్నారని పింఛన్లు, రేషన్‌కార్డులు తీసేస్తున్నారన్నారు. చరిత్రలో ఎప్పుడూలేని విధంగా జగన్ ప్రభుత్వంలోనే దళితులపై దాడులు ఎక్కువయ్యాయన్నారు.తెలుగుదేశంపార్టీ తెలుగువేశంకోసం, తెలుగుజాతి కోసం, పేదలకోసమే పనిచేసు ఒదని, పేదరికమే లేని సమాజమే తెలుగుదేశం లక్ష్యమన్నారు. అంబేద్కర్ మహాశయుడి స్ఫూర్తితో, ఎన్టీఆర్ బాటలో తెలుగుదేశం పార్టీ పేదల సేవలోనే తరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల రాము, మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, పిన్నమనేని వెంకటేశ్వరరావు, పోలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు నల్లగట్ల స్వామిదాసు, బూరగడ్డ వేదవ్యాస్, బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవిబి.రాజేంద్రప్రసాద్, నాయకులు పట్టాభి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అడుగుజాడ అంబేద్కర్‌ది

≫సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు.మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.అంబేద్కర్ స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం(ఎస్సీ,ఎస్టీ వర్గాల హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులపై అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేసారు.దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికి ఉపేక్షించేది లేదని తెల్పిచెప్పారు.ఎస్సీ,ఎస్టీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు.తప్పుచేసిన వారు తమ వారైనా సరే.సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు.అణగారిన వర్గాలు పోలీసుల దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచారం,హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు.గడచిన ఆరేళ్లలో పోలీస్ రాష్ట్రంలో 2020లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో భారీగా కేసులు తగ్గాయన్నారు.తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు.ఎస్సీలపై దాడులకు ఎవ్వరైనా పాల్పడితే ఎస్సీలపై పాల్పడ్డ వారు ఎవరైనా మీరి ప్రవర్తించడమే కాకుండా.నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సై,సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు .వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ ,ఎస్టీల ఆత్మగౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు,వారి కనీస హక్కులను భంగం కలుగుతున్నా,నిమ్మకు నీరె త్తిన రీతిలో వ్యవహరించాయన్నారు.ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుపై క్రమం తప్పకుండా సమీక్ష జరుగాల్సివుండగా 2013 తరువాత ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీల అభ్యున్నతి,వారి హక్కులను సంబంధించి ఎస్సీ,ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రా ష్ట్ర స్థాయి హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశం జరుగలేదన్నారు.చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు.అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు.ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైనే దృష్టి పెట్టలేదన్నారు.అయితే తమ ప్రభుత్వం ఇకపై ఈ కోవలోని పరిస్థితులుండవన్నారు.జరిగిందేదో జరిగిపోయిందన్నారు. ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. వారానికి ఒకసారి జిల్లా కలెక్టరు,జిల్లా ఎస్పీలు కలిసి ఎస్సీ,ఎస్టీ కాలనీల్లోకి వెళ్ళాలన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు,హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు,రూ.10లక్షల వరకు నష్టపరిహారం అందిస్తామన్నారు.జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్.మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశ: కావాల న్నారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు.ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమిటీలో ఉన్న సభ్యులు తమ సలహాలు,సూచనలపై తీసుకో వాల్సిన చర్యలపై అధికారులు మేధోమథనం చేయాలన్నారు.తదుపరి దీనిపై కార్యచరణకు దిగాలన్నారు.అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై,వీటిపై మరోసారి చర్చించాలన్నారు. ప్రత్యేక కోర్టులపైనా ,ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకంపైనా,బాధితులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు. అణగారిన వర్గాలకు మంచి జరగాలన్నారు.ఆ ఉద్దేశంతో హోంమంత్రి ,విద్యాశాఖ మంత్రి పదవులను ఎస్సీలకు.డీజీపీ ఎస్టీ వర్గానికి చెందిన వారన్నారు.అణగారిన వర్గాలకు అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతోనే,వారికి కంఫర్ట్ అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.విజయవాడ నగరంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని,స్మృతి వనాన్ని,అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా ఈ ప్రదేశాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, పినిపే విశ్వరూప్, బాపట్లఎంపీ నందిగం సురేష్,పామర్రు ఎమ్మెల్యే కైలే అనీల్‌కుమార్,సామాజిక న్యాయంశాఖకు సంబంధించి ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

# ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు సిబిఐ నోటీసులు

≫ఇంతవరకు స్పందించలేదు. ఆయన సిబిఐ విచారణకు వెళతారా...? ఏదైనా కారణాలు చూపి గైర్హాజర్ అవుతారా...? అనేది ఇంకా తెలియరాలేదు. ఇదే విషయమై ఆప్ నేతలు కూడా ఇంకా స్పందించలేదు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆప్ ముఖ్య నేతల్లో ఒకరిగా వున్న మనీష్ సిసోడియాను సిబిఐ, ఈడీ వర్గాలు పలుమార్లు విచారించిన మీదట విచారణ ఫిబ్రవరి 28వ తేదీన ఈడీ అరెస్టు చేయడం తెలిసిందే. ఆ తరువాత ముందు ఆప్ నేతలతో సంబంధాలు కలిగివున్న సత్యేంద్ర జైన్, విజయ్ నాయర్ సహా పలువురిని సిబిఐ అరెస్టు చేయడం విదితమే. సిసోడియా సహా వీరంతా ఇంకా తీహార్ జైల్లోనే వుండడం గమనార్హం. కాగా ఇదే కేసులో బిఆర్ఎస్ ఎంఎల్సి, తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ కవితను ఈడీ అధికారులు మూడుసార్లు విచారించడం తెలిసిందే. ఒక దశలో కవితను అరెస్టు చేస్తారని వార్తలు వచ్చినా విచారణకే ఈడీ అధికారులు పరిమితం చేశారు. ఇదే కేసులో మిస్టర్ 420గా వున్న జంట మోసగాడు సుఖేష్ చంద్రశేఖర్ తాను ఆప్ నేతలతో పాటు బిఆర్ఎస్ నేతలకు కూడా కోట్లాది రూపాయలు నిధులు ఇచ్చినట్లు ఆరోపించడం రాజకీయంగా సంచలనం రేపింది. దీంతో పాటు తాను కవిత సహా పలువురితో వాట్సాప్ చేసినట్లు అతను తీహార్ జైలు నుంచి లేఖలు విడుదల చేయడం మరింత దుమారం రేపింది. సుఖేష్ ఆరోపణలను కవిత సహా ఆప్ నేతలు ఖండించారు.

**పోస్టర్ల వ్యవహారంపై కేజ్రీవాల్‌కు గోవా పోలీసుల తాఖీదులు:** ఇదిలావుండగా మద్యం కుంభకోణం కేసులో సిబిఐ నుంచి తాఖీదులు అందుకున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు గోవా పోలీసులు పోస్టర్ల వ్యవహారంలో నోటీసులు జారీ చేయడం కలకలం రేపింది. గత ఏడాది జరిగిన గోవాలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో పబ్లిక్ ప్రాపర్టీస్‌పై అక్రమంగా ఆప్ పార్టీకి చెందిన పోస్టర్లను అంటించారని, ఇది గోవా చట్టాల ప్రకారం నేరమని, ఈ కేసులో ఏప్రిల్ 27వ తేదీ లోగా విచారణకు రావాలని గోవా పోలీసులు కేజ్రీవాల్‌ను ఆదేశించారు. దీనిపై స్పందించిన కేజ్రీవాల్ తాను గోవాకు తప్పకుండా వెళతానని, అక్కడి పోలీసుల విచారణకు హాజరవుతానని, ఆప్ పార్టీపై మోపిన అభియోగాలకు సమాధానం ఇస్తానని తెలిపారు.

సిబిఐ నోటీసులు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

# ఉదయ్‌కుమార్ రెడ్డి అరెస్టు

≫రెడ్డి అరెస్టు వ్యవహారం కలవరం రేపుతోంది. వివేకా హత్యకేసులో నిజానిజాలు ఒక కొలిక్కి వచ్చినట్లు, త్వరలో విచారణను బయటపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ విచారణాధికారులను మార్చిన తరువాత మొట్టమొదటిసారిగా సీబీఐ పులివెందులకు వచ్చి ఉదయ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేయడం చూస్తూ ఉంటే సుప్రీం కోర్టు ఇచ్చిన గడువులోపు ఈ కేసును పూర్తి చేస్తా రని తెలుస్తోంది. అలాగే త్వరలో 15మందికి పైగా

## జనసేన ప్రధాన కార్యదర్శిగా నాగబాబు

≫జాతీయ మీడియాకు పార్టీ తరపున అధికార ప్రతినిధిగా నియమించారు. రాజకీయ శిక్షణా తరగతులు,బూత్‌స్థాయి పర్యవేక్షణ,పార్టీ అంతర్గత క్రమశిక్షణ బాధ్యతలన్ని కూడా అప్పగించారు. వీరిద్దరూ పార్టీకి మెరైన సేవలు అందిస్తారని పవన్ కల్యాణ్ విశ్వాసం వ్యక్తం చేసారు. నాగబాబు,అజయ్‌కు ఆయన అభినందనలు తెలిపారు.



## గుంటూరురేంజ్ డిఐజి గా పాల్‌రాజు బాధ్యతల స్వీకారం

**గుంటూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** గుంటూరు రేంజ్ డిఐజీగా పాల్‌రాజు బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం ఉదయం స్థానిక డిఐజీ కార్యాలయంలో డిఐజిగా పాల్‌రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డిఐజిని పలువురు పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## హిందూరాజ్యం కోసం ప్రధాని మోడీ కుట్రలు

≫ఎక్కువగా చేస్తాయన్నారు. వాటిని మోదీ ప్రభుత్వం వాటిని ప్రోత్సహించడం లేదని విమర్శించారు. వ్యవసాయ సంక్షోభానికి మోడీ ప్రభుత్వమే కారణమన్నారు. మూడు నల్లచట్టాలు చేసారన్నారు. రైతులు ఏడాది పోరాటం చేసి తిప్పికొట్టారన్నారు. ఏపీలో బీజేపీభాగస్వామ్యం లేని ప్రభుత్వం ఉందన్నారు, తెలంగాణ, కేరళ,తమిళనాడు కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాయన్నారు,అక్కడ బిజెపి యేతర ప్రభుత్వాలు ఉన్నాయన్నారు,ఏపీలో ఉన్న జగన్ ప్రభుత్వం బిజెపికి అనుకూలరీతిలో వ్యవహరిస్తోందన్నారు.సీపీఐ జాతీయ కార్యదర్శి బినయ్ విశ్వం మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ,సీపీఎంలు కలిసి పోటీ చేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పూర్తిగా కేంద్రం మార్గదర్శనంలో జరుగుతున్నాయన్నారు.

## ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేసిన రాహుల్

≫రాహుల్‌పై దాఖలైన ఓ పరువు నష్టం కేసులో ఇటీవల సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పు వల్ల ఆయన ఎంపి పదవిని కోల్పోయారు. ఆ కేసులో ఆయనకు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు రావడంతో లోక్‌సభ సెక్రటేరియట్ ఆయన ఎంపి పదవిని రద్దు చేసిన విషయం తెలిసిందే. తనకు విధించిన రెండేళ్ల జైలు శిక్షను నిలిపివేయాలంటూ సూరత్ సెషన్స్ కోర్టులో రాహుల్ వేసిన పిటిషన్ ఈ నెల 20న విచారణకు రానున్నది.ఒవేళ శిక్షను నిలిపివేస్తూ తీర్పు వస్తే రాహుల్ ఎంపిపదవిని పునరుద్ధరించే వీలుంటుంది.

## ఒక్కరోజులోనే 11,109 కేసులు

≫ 22.87 కోట్లు ప్రికాషన్‌డోసులు వేసామని వివరించింది. దేశంలో ఇప్పటివరకూ 92.32 కోట్ల మందికిపరీక్షలునిర్వహించామని, గత 24 గంటల్లో 2,21,725 మందికి పరీక్షలునిర్వహిస్తే 11,109 కేసులకు పాజిటివ్ వచ్చిందని కేంద్రం తన బులిటెన్‌లోప్రకటించింది.

### వారం - వర్జ్యం

15-4-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కారి అశ్వని
దశమి రా.07-24; శ్రవణం ఉ.06-26
తదుపరి ధనిష్ఠ తె.04-47
వర్జ్యం ఉ.10-09 ల 1-38
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** ఉద్యోగులకు స్థాన చలనం. కుటుంబంలో కలతలకు అవకాశం.

**సింహం:** మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** సామాన్య ధన లాభం. అకారణంగా మానసికంగా ఆందోళన చెందుతారు.

**తుల:** ఆర్థికంగా బాగుంటుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృశ్చికం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** బంధు, మిత్రులతో స్వల్ప మనస్పర్థలకు అవకాశాలున్నాయి.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కుంభం:** రుణాలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మీనం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

శుక్రవారం హైదరాబాద్‌లో అంబేద్కర్ మహావిగ్రహావిష్కరణ దృశ్యం



# మనం ఇచ్చే ఘన నివాళి

≫ఈ వేడుకల్లో తెలంగాణ సిఎం కెసిఆర్, మంత్రులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బిఆర్ అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటు చేసినందుకు సిఎం కెసిఆర్ ముందుగా శుభాకాంక్షలు తెలుపుతున్నానని ప్రకాశ్ అంబేద్కర్ పేర్కొన్నారు. సమాజంలో మార్పు కోసం ఆయన భావజాలం ఎంతో అవసరమని తన ఆదర్శాలను పాటించడమే మనం అందరం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. స్వాతంత్ర్యం రాక ముందు ఆంగ్లేయులు భారతావనిని ఏ విధంగా దోచుకున్నారో గ్రహించి... 1923లోనే రూపాయి సమస్యపై ఒక పరిశోధన పత్రాన్ని రాశారని కొనియాడారు. అంటరాని తనాన్ని పారద్రోలడానికి బిఆర్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని అంబేద్కర్ వివరించారు. నవ భారతంలో కొన్ని అతిచిన్న కులాలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు. ఆర్థిక దుర్భలత్వంపై పోరాడేందుకు ఇక్కడి సిఎం కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే రాజ్యాంగ నిర్మాత ఆశయాలను కూడా కెసిఆర్ ముందుకు తీసుకెళుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

**హైదరాబాద్ గురించి ఆనాడే చెప్పిన రాజ్యాంగ రూపశిల్పి:** చిన్న రాష్ట్రాల ప్రతిపాదనకు ముందుగా అంబేద్కర్ మద్దతి ఇచ్చారని ఆయన మనువడు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని, ఆయన ప్రాణ త్యాగం చేసేవరకు సమస్య పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం కూడా ఎంతో పోరాటం జరిగిందని పేర్కొన్నారు. రూపాయి బలోపేతం... దాని ఆవశ్యకతను ఆనాడే అంబేద్కర్ నొక్కి చెప్పారని తెలియజేశారు. దేశానికి రక్షణ సమస్య వస్తే మరో రాజధాని అవసరమని అందుకు హైదరాబాద్‌నే సరైందని చెప్పారని పేర్కొన్నారు. ఎందుకటే పాక్, చైనా నుంచి భాగ్యనగరం ఎంతో దూరంలో ఉందని భావించి... ఆనాడే ఎంతో దూరదృష్టితో ఆలోచించారని తెలిపారు.

**తెలంగాణ దేశానికి కొత్త దారి చూపింది:** ప్రస్తుతం దేశంలో జాతీయ నాయకులు కరువయ్యారని, వాజ్‌పేయి వంటి జాతీయ నాయకులు కనిపించట్లేదని ఆవేదన చెందారు. అభివృద్ధిలో తెలంగాణ దేశానికి కొత్తదారి చూపించిందన్నారు. జాతి,ధర్మాలకు అతీతంగా రాజకీయాలు ఉండాలని బిఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ కోరారు. దళితబంధును ప్రారంభించినందుకు సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు, ఆర్థిక దుర్భలత్వంపై ఎలా పోరాడాలో దేశానికి ఒక మార్గం చూపారని తెలిపారు. పేదరిక నిర్మూలన కోసం ఉద్దేశించిన ఈ కార్యక్రమం కొత్త దిశ చూపిందన్నారు. అంబేద్కర్ జయంతి రోజు ఆయన ఆర్థిక అశయాలను ముందుకు తీసుకెళ్తున్నందుకు కెసిఆర్‌కు మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

# విద్యుదాఘాతానికి నలుగురు మృతి
## పలువురికి తీవ్రగాయాలు

**పెద్దతిప్ప సముద్రం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** బంధుమిత్రుతో సుఖ సంతోషాలతో ఓ శుభకార్యం జరుగుతున్న తరుణంలో శుభకార్యానికి వచ్చిన వారు ఒక్కసారిగా దు:ఖసాగరంలో మునిగిపోయారు. విద్యుత్ ఘాతకానికి నలుగురు చనిపోగా పలువురు తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రులలకు తరలించారు. ఈ విషాద సంఘటన అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పెద్ద తిప్ప సముద్రం మండలంలోని సంపతి కోట గ్రామ పంచాయతీకి చెందిన కానుకమాకులపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం పీటియం మండలంలోని కానుక మాకులపల్లె గ్రామంలో గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన బంధువులు కార్యక్రమం అనంతరం అక్కడికి చేరిన బంధువులంతా సంతోషంతో కలసి భోజనం తినడానికి సిద్దంగా ఉన్న సమయంలో ఒక్కసారిగా గాలి జోరుగా విచడంతో ఇంటి ముందు ఏర్పాటటు చేసిన షేమియా షెడ్ పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడడంతో ఆ ప్రాంతమంతా విద్యుత్ ప్రవహించడంతో ప్రమాదం ప్రవహించి పలువురు మృతి చెందగా మరికొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి.

మృతి చెందిన వారిలలో బి. కొత్తకోట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెం దిన లక్ష్మమ్మ (70), విజయ ప్రశాంత్ (25) ఇద్దరూ అక్కడిక్కడే మృతి చెందారు. వడిగల వారి పల్లెకు చెందిన లక్ష్మణ (53), బి. కొత్తకోటలో ప్రియా మ్యూజికల్స్ షాప్ యజమానిని బి. కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మద్యలో మృతి చెందాడు, శాంతి కుమారి (38) పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నాటక బట్లపల్లి ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సంఘటనా స్థలానికి డిఎస్పీ కేశప్ప చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీసి స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. మధు రామ చంద్రుడు తెలిపారు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:14/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 329756
2nd Prize Rs.7000/- 91871
3rd Prize Rs.3500/-
00897 12814 17249 26907 35097
41252 68016 71548 87670 91064
4th Prize Rs.200/-
1398 2390 3507 6097 6979 7507 7705
8462 8707 9988
5th Prize Rs.100/-
0236 1282 2267 2646 2725 7885 8357
8386 8495 8876
6th Prize Rs.50/-
0218 1448 2627 4644 6078 7504 8570
0420 1492 2804 5014 6112 7558 8612
0527 1599 3014 5050 6242 7566 8845
0616 1651 3235 5060 6444 7666 9116
0782 1654 3434 5205 6531 7669 9313
0822 1680 3658 5397 6561 7721 9409
0892 1873 3808 5467 6857 7859 9413
1024 2000 3910 5510 6940 7879 9455
1075 2163 3981 5544 7005 7900 9680
1076 2170 4158 5564 7093 7930 9782
1084 2210 4278 5595 7141 7948
1221 2249 4444 5668 7162 7978
1268 2302 4459 5796 7203 8003
1326 2358 4540 5919 7417 8352
1333 2425 4623 6051 7435 8397

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 619824
2nd Prize Rs.7000/- 41850
3rd Prize Rs.3500/-
01419 11657 34496 42830 46270
49835 51793 54286 76883 83227
4th Prize Rs.200/-
0085 0696 1391 3960 5522 5990 6438
6688 6784 7207
5th Prize Rs.100/-
1123 1749 1974 2181 5092 5891 6055
7308 9762 9860
6th Prize Rs.50/-
0157 2026 3592 5182 6860 7793 9089
0362 2046 3622 5197 6973 7959 9401
0471 2056 3723 5208 7108 8132 9419
0807 2203 3758 5320 7167 8208 9490
0998 2253 3844 5421 7170 8221 9557
1010 2690 3891 5587 7241 8338 9629
1042 2719 4000 5679 7290 8364 9689
1413 2766 4118 5827 7310 8381 9755
1479 2883 4229 5874 7373 8498 9756
1541 3045 4454 6081 7459 8694 9871
1786 3340 4648 6579 7512 8724
1820 3391 4686 6607 7637 8735
1873 3420 4908 6744 7701 8859
1929 3496 4933 6817 7708 8876
1934 3530 4957 6855 7782 9019

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:14/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 945183
2nd Prize Rs.7000/- 76745
3rd Prize Rs.3500/-
06654 13824 20314 27726 28599
32354 58868 62583 70034 70303
4th Prize Rs.200/-
0361 0443 0581 1221 2536 5807 6727
7319 7608 8228
5th Prize Rs.100/-
0731 0818 1058 3299 4053 5868 7144
7396 8912 9069
6th Prize Rs.50/-
0044 1496 2932 5044 6672 8162 9456
0252 1734 2991 5278 6747 8214 9571
0367 1842 3069 5317 6811 8297 9656
0400 1903 3224 5434 6848 8313 9702
0497 1905 3259 5623 6900 8392 9758
0536 2089 3606 5660 7254 8405 9784
0597 2141 3684 5791 7390 8517 9797
0845 2283 3886 5848 7641 8707 9819
0883 2299 3952 6141 7701 8732 9980
0980 2475 4029 6271 7824 8794 9993
1178 2488 4261 6348 7851 8843
1301 2593 4377 6482 7938 8856
1347 2658 4444 6508 7943 9221
1348 2802 4463 6583 7950 9307
1407 2898 4738 6624 8076 9432

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 752965
2nd Prize Rs.7000/- 55397
3rd Prize Rs.3500/-
08196 11183 29543 30436 37228
49594 59569 65054 73367 93213
4th Prize Rs.200/-
0970 1593 2734 3580 3982 4482 5270
6229 6355 9218
5th Prize Rs.100/-
0094 0676 1896 4247 4593 4693 5775
6797 6933 8526
6th Prize Rs.50/-
0041 1422 3194 4470 5769 7431 9541
0099 1618 3373 4601 5908 7784 9544
0122 1790 3454 4704 6007 8005 9597
0349 1918 3590 4705 6011 8061 9627
0379 1945 3610 4913 6493 8274 9638
0384 2040 3854 5011 6527 8306 9666
0722 2048 3867 5032 6568 8503 9750
0757 2259 3902 5041 6684 8689 9786
0865 2281 3906 5076 6825 8711 9846
1054 2493 3938 5214 6877 8988 9954
1078 2532 4000 5440 6920 9037
1111 2654 4051 5510 6931 9106
1134 2678 4244 5518 6997 9236
1311 2752 4416 5599 7208 9264
1330 2960 4417 5756 7326 9421

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:14/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 327749
2nd Prize Rs.7000/- 37688
3rd Prize Rs.3500/-
03339 17262 19981 23549 28917
48905 49643 51267 51587 76736
4th Prize Rs.200/-
0848 1698 3442 3735 4058 6099 6292
7218 7443 8324
5th Prize Rs.100/-
2231 3453 3595 3940 5175 5880 6608
7032 7071 7710
6th Prize Rs.50/-
0016 0867 2942 4593 5533 7280 9054
0026 0901 2993 4599 5774 7417 9058
0078 1359 3169 4601 5803 7459 9081
0103 1559 3247 4701 5923 7634 9159
0224 1773 3430 4742 6314 7689 9440
0343 1794 3650 4753 6385 7719 9577
0483 2002 3753 4801 6473 7736 9595
0526 2119 3969 4815 6511 7876 9748
0591 2281 4070 4820 6519 7939 9807
0607 2517 4150 5005 6601 7943 9980
0625 2559 4314 5013 6654 7980
0681 2679 4322 5073 6763 8307
0733 2695 4441 5356 7026 8395
0750 2758 4543 5461 7131 8587
0832 2830 4584 5511 7134 8656

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 158967
2nd Prize Rs.7000/- 68125
3rd Prize Rs.3500/-
03819 15781 22847 35160 36319
54954 60303 63031 68211 96236
4th Prize Rs.200/-
1540 1694 1965 2695 5420 5975 6095
8457 9204 9285
5th Prize Rs.100/-
0405 1025 1316 1833 1902 5754 6466
6974 7426 9373
6th Prize Rs.50/-
0055 0887 2668 4106 5897 7582 8596
0078 1034 2767 4146 5931 7604 8724
0204 1151 3065 4254 6066 7701 8726
0208 1175 3089 4262 6136 7923 8858
0227 1410 3198 4349 6158 7962 9107
0235 1425 3228 4741 6349 8012 9126
0354 1482 3236 4828 6385 8080 9304
0425 1524 3273 4862 6585 8157 9414
0458 1602 3289 4931 6691 8260 9916
0514 1670 3359 5329 6781 8265 9972
0521 1847 3392 5375 6834 8292
0651 2043 3732 5538 7052 8338
0721 2275 3886 5695 7204 8374
0736 2349 3950 5802 7249 8437
0833 2665 4058 5828 7543 8533

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:14/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 742930
2nd Prize Rs.7000/- 27589
3rd Prize Rs.3500/-
29666 30265 46213 54398 60798
61604 71139 81212 86651 91284
4th Prize Rs.200/-
1853 1923 2103 2388 3149 3956 5326
5586 7443 8501
5th Prize Rs.100/-
1140 1997 3017 3148 4304 4370 4985
7168 8318 8605
6th Prize Rs.50/-
0104 1421 2764 3932 5577 7356 8985
0314 1422 2765 4070 5590 7379 9249
0365 1497 2843 4122 5776 7432 9265
0428 1889 2931 4212 5815 7513 9531
0512 2175 2980 4449 6136 7689 9546
0711 2178 3063 4483 6222 7767 9556
0722 2235 3152 4606 6500 7830 9765
0744 2249 3220 4634 6581 7945 9860
0754 2256 3342 4647 6600 7984 9907
0845 2366 3371 5106 6709 8042 9933
0857 2530 3411 5244 6744 8085
1039 2599 3441 5276 6789 8225
1124 2601 3610 5308 6931 8310
1339 2639 3747 5331 7269 8628
1350 2756 3793 5442 7322 8869

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 583312
2nd Prize Rs.7000/- 00603
3rd Prize Rs.3500/-
11516 21513 23919 36098 47452
49679 62123 86702 89334 91639
4th Prize Rs.200/-
2012 2691 3768 4827 5848 7581 7763
7947 8620 9307
5th Prize Rs.100/-
0662 2710 4011 4563 4985 5081 6114
6474 7022 7288
6th Prize Rs.50/-
0080 1321 3077 4728 6265 7875 9252
0091 1332 3097 4865 6359 7938 9261
0106 1349 3265 4901 6525 7941 9464
0323 1356 3428 4934 6661 7962 9553
0507 1541 3511 5120 6744 8076 9659
0674 1593 3667 5138 6813 8077 9764
0724 1607 3726 5197 6947 8181 9837
0748 1678 3999 5228 6980 8224 9870
0798 1890 4150 5267 7060 8349 9969
0900 1900 4214 5316 7351 8491 9975
0997 1912 4316 5347 7509 8537
1025 2103 4344 5473 7553 8574
1117 2234 4555 5881 7592 8768
1127 2609 4686 6107 7687 8783
1186 2997 4696 6253 7696 8784

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:14/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 959813
2nd Prize Rs.7000/- 57276
3rd Prize Rs.3500/-
00559 05548 09370 15585 42763
43124 55276 56409 66948 79124
4th Prize Rs.200/-
0816 1658 1739 3232 4152 4698 4753
7277 9681 9893
5th Prize Rs.100/-
0716 3683 4077 4798 5377 6606 7445
7626 8997 9903
6th Prize Rs.50/-
0237 1787 3108 4662 6368 7591 9224
0282 1975 3202 4703 6523 7660 9231
0336 2009 3233 4724 6529 7760 9251
0343 2125 3236 4772 6615 7818 9400
0369 2163 3476 5071 6654 7859 9560
0445 2172 3967 5116 6716 7880 9617
0782 2317 3975 5255 6839 7932 9806
0866 2408 3983 5286 6878 7999 9855
0867 2582 4376 5539 6897 8066 9963
1062 2603 4400 5596 7059 8489 9996
1297 2637 4405 5889 7117 8642
1346 2664 4546 5898 7139 8648
1525 2754 4553 5922 7384 8927
1724 2759 4592 6005 7406 8971
1735 2810 4594 6142 7578 9061

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 736694
2nd Prize Rs.7000/- 48400
3rd Prize Rs.3500/-
10416 24556 37980 38676 42803
50237 57140 59011 80143 92975
4th Prize Rs.200/-
1054 1635 1785 4872 6388 6455 6840
8173 8489 9076
5th Prize Rs.100/-
0485 0648 1300 2548 2820 3775 4668
5109 5364 7382
6th Prize Rs.50/-
0042 1238 2109 3678 4996 7204 8827
0108 1240 2222 3688 5210 7316 8901
0231 1314 2437 3699 5214 7409 8953
0339 1315 2509 3720 5653 7619 9342
0418 1418 2544 3812 5852 8041 9689
0419 1458 2565 3863 5930 8068 9719
0430 1484 2569 4266 5979 8071 9858
0583 1524 2594 4352 6026 8320 9926
0625 1696 2617 4447 6178 8408 9976
0724 1752 2826 4452 6198 8461 9998
0938 1866 3058 4501 6216 8520
0989 2050 3071 4662 6270 8625
1103 2058 3355 4748 6333 8732
1105 2081 3422 4793 6846 8771
1152 2106 3524 4910 7162 8789

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:14/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 532341
2nd Prize Rs.7000/- 98907
3rd Prize Rs.3500/-
17371 21651 32844 43234 54718
65313 65902 76433 87509 98104
4th Prize Rs.200/-
1333 1398 1496 2299 3377 3551 4059
4135 4698 5287
5th Prize Rs.100/-
0440 2082 2318 3403 4372 5795 7163
7416 7712 8926
6th Prize Rs.50/-
0013 1786 3503 4604 5836 6972 8784
0023 1976 3504 4714 5879 7015 8785
0037 2168 3516 4894 5981 7067 8807
0049 2230 3536 4940 6073 7106 8870
0050 2287 3645 5063 6144 7492 8960
0490 2582 3665 5142 6274 7558 9294
0500 2605 3737 5265 6326 7647 9527
0783 2996 3803 5273 6386 7757 9563
0793 3082 3864 5423 6452 7809 9575
0981 3199 3908 5455 6466 7865 9581
1238 3208 4091 5563 6516 8066
1264 3259 4149 5602 6546 8218
1559 3282 4255 5635 6719 8248
1750 3301 4264 5778 6746 8385
1759 3406 4601 5787 6861 8447

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 742825
2nd Prize Rs.7000/- 75944
3rd Prize Rs.3500/-
18758 29166 29984 31634 42433
53370 64390 64882 86633 97779
4th Prize Rs.200/-
1573 1913 2807 3013 3984 4769 6294
6691 6734 9127
5th Prize Rs.100/-
0325 2323 2501 3653 3675 3676 5721
9410 9836 9852
6th Prize Rs.50/-
0008 1618 2790 4183 5134 7049 8320
0038 1657 2817 4344 5388 7089 8361
0299 1685 2859 4360 5416 7191 8673
0582 1705 2989 4418 5537 7253 8926
0971 1853 3135 4522 5632 7354 9198
1003 1867 3181 4638 5726 7394 9214
1096 1897 3222 4685 5819 7591 9372
1177 1959 3254 4702 5892 7665 9620
1181 2052 3524 4790 5963 7679 9785
1321 2096 3583 4872 6102 7821 9833
1365 2244 3709 4934 6181 7870
1418 2367 3931 4983 6182 7946
1441 2677 4078 5039 6210 8121
1469 2762 4113 5071 6331 8246
1547 2765 4157 5124 6402 8275

# అంబేద్కర్ అత్యుత్తమ ప్రజాస్వామ్య వ్యవస్థ రూపశిల్పి

## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



శుక్రవారం అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగరచనను చేయడంతో పాటుగా, అత్యుత్తమ ప్రజాస్వామ్యవ్యవస్థకు రూపశిల్పిగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆధునిక ప్రపంచ చరిత్ర లో చిరస్థాయిగా నిలిచివుంటారని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శ్లాఘించారు. అంబేద్కర్ దళిత, బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడమే కాకుండా, వారిని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలపడటానికి చక్కటి ప్రణాళికతో రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. విజయవాడలో శుక్రవారం రాజభవన్‌లోని దర్బార్ హాలులో అంబేద్కర్ 132వజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన సతీమణి సమీరా నజీర్‌లు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ సామాజిక వ్యవస్థలో ఉన్న అసమానతలకు వ్యతిరేకంగా తన వాణిని విన్పించడమే కాకుండా, బలమైన ఉద్యమ నిర్మాణాన్ని అంబేద్కర్ చేసారన్నారు. ఆయన మంచి విద్యావేత్తగా, రాజకీయవేత్తగా, న్యాయవాదిగా, సామాజిక సంస్కర్తగా ఆయన అనితర సాధ్యమైన ప్రతిభను కన్పరిచారన్నారు.

భావ ప్రకటనా స్వేచ్ఛను ఆయన రాజ్యాంగపరంగాఅన్నిసామాజికవర్గాలకు కల్పించారన్నారు. పౌరులందరికి సమాన చట్ట రక్షణను కల్పించారన్నారు. అణగారిన సామాజిక వర్గాలు ఎదుర్కొంటున్నఅన్యాయం. వివక్ష, అసమానతలలకు వ్యతిరేకంగా అంబేద్కర్ తన గళం విన్పించారన్నారు. ఆయన రాజ్యాంగపరంగా ప్రజలందరికి వ్యవస్థలో సమానహక్కులు కల్పించారన్నారు. ప్రశ్నించే అవకాశాన్ని కల్పించారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో అసమానతలకు తావులేని మంచి వ్యవస్థను నిర్మించే దిశలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు.

# కులరహిత సమాజమే అంబేద్కర్ ఆశయం

## మంత్రులు మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రులు నాగార్జున,సురేష్ తదితరులు

**విజయవాడ, ఏప్రిల్14, ప్రభాతవార్త ప్రతినిధి:** కుల రహిత సమాజం కోసమే బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని ఏపీ సీఎం సాంఘిక సంక్షేమశాఖమంత్రి మెరుగ నాగార్జున, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారన్నారు. రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు. అందరికి సమాన అవకాశాలు, హక్కులు కల్పించేందుకు బాబా సాహెబ్‌ను స్ఫూర్తి దాయకంగా సంక్షేమాన్ని సీఎం జగన్ అమలు చేస్తున్నారు.. ఆయన ఆశించిన పేదరిక నిర్మూలన అంతిమ లక్ష్యంగా సీఎం జగన్ నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దేశంలోని ఎక్కడాలేని రీతిలో సంక్షేమ పథకాలు ఏపీ సీఎం జగన్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. భారతరత్న బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శ్రీతుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం సమీపంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రులు నాగార్జున,ఆదిమూలపు సురేష్,వైకాం గ్రెస్ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు,ఎంఎల్‌సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణువర్ధన్, ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకరరావు, మాదిగ సంక్షేమ సంస్థ అధ్యక్షుడు కొమ్మూరి కనకారావు, కవి రచయిత కత్తి పద్మారావు, విజయవాడ నగర మేయర్ తది తరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాక్షేత్రంలో జరిగిన అంబేద్కర్ జయంతి సభలో మంత్రులు నాగార్జున,సురేష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నిలిచిందన్నారు. ఆ రాజ్యాంగం ఇచ్చిన శక్తితో సీఎం జగన్ ఆధ్వర్యంలోని తమ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందన్నారు. విద్యా,వైద్యం,ఆర్థిక చేయూతను అందిస్తోందన్నారు. మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి పద్మారావు రచనలకు ప్రోత్సహంగా రూ.లక్షను మంత్రులు నాగార్జున,ఆదిమూలపు సురేష్ అందించారు. పలు కార్పొరేషన్ల చైర్మన్లు వడ్డాది మధుసూధనరావు, పి.గౌతమ్‌రెడ్డి, తోలేటి శ్రీకాంత్,కూరపాటి గీతాంజలిదేవి, బండి శివశక్తి పుణ్యశీల,అడపా శేషగిరి,టి.జమల పూర్ణమ్మ, సంపత్ విజాత,విజయవాడ నగర డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతూ శైలజారెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, డైరెక్టర్ హర్షవర్ధన్, ఎన్టీఆర జిల్లా కలెక్టరు ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశ గమనాన్నే మార్చిన గొప్ప వ్యక్తి అంబేద్కర్

## సంస్థకు మంచిపేరు తెచ్చేలా అంబేద్కర్ బాటలో పయనిద్దాం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** విదేశాలకు వెళ్ళి సంపాదించిన జ్ఞానంతో దేశ గమనాన్నే మార్చిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చెప్పారు. అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త, రాజకీయనాయకుడు, పోరాట యోధుడని కొనియాడారు. టిటిడి ఉద్యోగులు అంబేద్కర్ చూపిన మార్గంలో మరింత కష్టపడి పనిచేసి సంస్థకు మంచిపేరు తేవాలని ఇఒ పిలుపునిచ్చారు. డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతిని మహతి కళాక్షేత్రంలో టిటిడి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రతికూలపరిస్థితులకు భయపడి వెనుకడుగు వేయకుండా వాటిని తనకు అనుకూలంగా మార్చుకుని అనుకున్నది సాధించిన డాక్టర్ అంబేద్కర్ పట్టుదల అందరికీ ఆచరణీయమని ఆయన కొనియాడారు. ఆర్థిక సమస్యలు, అడుగడుగునా అంటరానితనం,కుల వివక్ష ఎదుర్కొన్న అంబేద్కర్ వీటికి భయపడి లక్ష్యసాధన నుండి పారిపోలేదని చెప్పారు. అంబేద్కర్ పట్టుదల ప్రతి ఒక్కరూ ఆచరణీయమన్నారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం మాట్లాడుతూ దేశంలో నేడు అన్ని వ్యవస్థలు క్రమపద్ధతిలో నడుసున్నాయంటే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమన్నారు. గత నాలుగేళ్ళుగా టిటిడిలో గతంలో ఎన్నడూలేని విధంగా ఛైర్మన్, ఇఒ ఉద్యోగుల సమస్యలను మానవతాహృదయంతో పరిష్కరిస్తున్నారని అన్నారు. భారత్ ఆధార్ ప్రాజెక్టు మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ పిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ భారత ప్రజలను ఛాందసవాదులుగా ,మూర్ఖులుగా ,బానిసలుగా బతకవద్దని అంబేద్కర్ సూచించారని తెలిపారు. చదువు ద్వారానే జ్ఞానం లభిస్తుందని, తద్వారా హక్కులు సాధించుకోవచ్చని ఆయన బలంగా నమ్మారన్నారు. ఈ కారణంగానే పలు అంశాల్లో ఆయన పిహెచ్‌డిలు చేశారని చెప్పారు. వీరు మూడేళ్ళ వ్యవధిలో అర్థశాస్త్రం, న్యాయశాస్త్రంలో పిహెచ్‌డిలు పొందడం గొప్ప విషయమన్నారు. కొలంబియా వర్సిటీలో ఉన్న సమయంలో ప్రాచీన భారత వాణిజ్యం లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఉన్న సమయంలో ద ప్రాబ్లం ఆఫ్ రూపీ ఇట్ ఆరిజన్ సొల్యూషన్ అనే గ్రంధాలు రచించారని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఎస్వీయూనివర్సిటీ విశ్రాంత ఉపకులపతి ,పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, యోగి వేమన యూనివర్సిటీ అధ్యాపకురాలు ఆచార్య వినోదిని, విజయవాడకుచెందిన సుప్రసిద్ధ విమర్శకులు జి.లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ సాంఘిక ప్రజాస్వామ్యంతోనే రాజకీయ ప్రజాస్వామ్యం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా గుంటూరుకు చెందిన ప్రజాకవి డాక్టర్ జైబీమ్ బాలకృష్, ఉదయ్ బృందం అంబేద్కర్ పై ఆలపించిన గీతం సభను ఉర్రూతలూగించింది. టిటిడిలో విధులు నిర్వహిస్తున్న 45మంది ఉద్యోగులకు కమ్యూనల్ అవార్డులు అందజేశారు. వీరికి ఐదుగ్రాముల వెండి డాలర్, అంబేద్కర్ చిత్రపటం అందజేశారు. డిప్యూటీ ఇఒలు వెంకటయ్య, దేవేంద్రబాబు, సుబ్రమణ్యం, ఎఇఒలు ఎస్. మణి, నిర్మల, సత్రేనాయక్, ముని రత్నం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఇఒ భాస్కర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలు గోవిందరాజన్, ఆనం దరాజు, స్నేహలత, నాగరత్న, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు మార్గదర్శకమైన రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేద్కర్

## ఆర్టీసీ హౌస్‌లో ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి

## ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆర్టీసీ హౌస్‌లో అంబేద్కర్ చిత్రపటానికి ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు మరియు సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండి తిరుమలరావు మాట్లాడుతూ భావి తరాలకు మార్గదర్శకమైన రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరికి ఓటు అనే గొప్ప ఆయుధాన్ని అందించారని, స్వేచ్ఛ, సమానత్వం కోసం పరితపించిన మహోన్నతుడు అంబేద్కర్ అని కీర్తించారు. ప్రపంచ దేశాల్లో మన రాజ్యాంగానికి చాలా ప్రాముఖ్యత ఉన్నదన్నారు. దేశానికి దిశానిర్దేశం చేసిన ఘనత అంబేద్కర్‌దే అన్నారు. విద్య యొక్క గొప్పతనం తెలుసుకుని అక్షరాన్ని ఆయుధంగా మార్చుకుని, రెండు సంవత్సరాల పాటు ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని రచించడం, అది ప్రపంచ దేశాలకు సైతం స్ఫూర్తిగా నిలవడం, అటువంటి మహానుభావుడైన అంబేద్కర్ మన దేశంలో జన్మించడం నిజంగా మనందరికీ గర్వకారణమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతమవ్వాలని, అందరికీ ప్రాథమిక హక్కులు కల్పించాలని, వివక్ష లేకుండా సమన్యాయం జరగాలనే ముఖ్య ఉద్దేశంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. భవిష్యత్ తరాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ గొప్పతనానికి నిదర్శనంగా రాష్ట్ర ప్రభుత్వం కోనసీమ జిల్లాకు ఆయన పేరు పెట్టడం జరిగిందన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్ళడం, ఆ విధంగా నడుచుకోవడమే మహనీయులకు మనం ఇచ్చే నిజమైన నివాళని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు అన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఏ) ఏ.కోటేశ్వరరావు, హెడ్డాఫీస్. పి.ఓ (హెచ్.ఆర్.డి) శ్రీమతి మాణిక్యం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇ) పి.కృష్ణమోహన్, ఎ.డి.(విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ) శ్రీమతి శోభామంజరి, సిటిఎం నాగేంద్ర ప్రసాదు, సి.ఇ.ఐటి వి.సుధాకర్, వివిధ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# మార్కెటింగ్ కొనుగోళ్లకు ప్రాధాన్యత!

## అన్నమయ్యకాలిబాట మార్గం అభివృద్ధికి అడుగులు

## నేడు టిటిడి బోర్డు సమావేశం

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సమావేశం శనివారం ఉదయం తిరుమలలోని అన్నమయ్యభవనంలో జరగనుంది. ఈ సమావేశంలో కీలకంగా పలు అంశాలతో బాటు మార్కెటింగ్ కొనుగోళ్ళు, అన్నమయ్యకాలిబాట మార్గం అభివృద్ధికి అడుగులు, ఉద్యోగుల నగదు రహిత వైద్యసాయం పెంపు, ఉద్యోగుల ఇళ్ళస్థలాలు సమస్యపై చర్చించి నిర్ణయాలు తీసుకునే దిశగా చూడనున్నారు. పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పనులు, మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు, అలాగే నబీముంబైలోని ఉల్వేలో వెంకన్న ఆలయ నిర్మాణానికి భూమిపూజ, వకుళమాత ఆలయం వరకు రోడ్డునిర్మాణం తదితర అంశాలు చర్చకు రానున్నాయి.

# తెలుగురాష్ట్రాల్లోని 59 ఆలయాల్లో

## ప్రతి పౌర్ణమికి సత్యనారాయణస్వామి వ్రతం

## ఆదర్శగురుకుల విద్యపునఃప్రారంభం

## ఉత్తరభారతదేశంలోనూ వేదవిశ్వవిద్యాలయం సేవలు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా నేటి యువతకు, ప్రజలకు భగవంతుని ఖ్యాతి మరింత ఇనుమడింపజేసేలా, తెలుగురాష్ట్రాల్లోని 59 ముఖ్యమైన ఆలయాల్లో ప్రతినెలా పౌర్ణమిరోజు సత్యనారాయణస్వామివ్రతం చేయాలని నిర్ణయించారు. వేదవిశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, హిందూ ధర్మప్రచారపరిషత్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం శుక్రవారం సాయంత్రం పద్మావతి విశ్రాంతి భవనంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యుజిసి గుర్తింపు ఉన్న ఏకైక వేదవిశ్వవిద్యాలయం శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయమన్నారు. ఈ వేద విశ్వవిద్యాలయం సేవలు ఉత్తరభారత దేశంలోనూ విస్తరించాలని నిర్ణయించినట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈనెల 28న వేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవం నిర్వహించనున్నారు. రుషికేశ్‌లో వేదవిద్యాలయం సేవలుప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటికే ఉన్న వేదపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించామన్నారు. వేదవర్సిటీలో పురాణప్రవచనం, యోగ,ధ్యానం అంశాల్లో ప్రత్యేకంగా సర్టిఫికెట్ కోర్సులుప్రారంభించాలని నిర్ణయించామని సుబ్బారెడ్డి వివరించారు. కరోనా కారణంగా వర్సిటీలో నిలచిపోయిన ఆదర్శ గురుకుల విద్యను పునఃప్రారంభించనున్నామన్నారు. టిటిడి ఉద్యోగులలాగా వేదిక్‌వర్సిటీ శాశ్వత ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ అమలుచేయనున్నట్లు చెప్పారు. ఈ విద్యాసంవత్సరంలో 40మంది విద్యార్థులకు పిహెచ్‌డి ప్రవేశాలు కల్పించడానికి అనుమతించామన్నారు. ఈ సమావేశంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, టిటిడి బోర్డు సభ్యులు రాములు, మల్లేశ్వరి, వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామింగ్ అధికారి రాజగోపాల్, డిఇఒ భాస్కర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి ,డిపిపి కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.



# జగన్‌పై దాడి నా సొంత ఆలోచనే: నిందితుడు శ్రీనివాసరావు

## కోడికత్తి కేసులో సంచలన విషయాలు వెల్లడించిన ఎన్ఐఏ, జరిగిన దానికి సిఎం జగన్, నా తల్లిదండ్రులకు క్షమాపణ చెబుతున్నా



సీఎం జగన్‌పై విశాఖలో దాడిచేసిన నిందితుడు శ్రీను, పక్కన దాడి ఘటనలో గాయపడిన సీఎం జగన్(ఫైల్)

**విజయవాడ,ఏప్రిల్14, ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ విపక్షనేతగా ఉన్న సందర్భంలో ఆయ నపై కోడికత్తితో హత్యాయత్నం కేసులో సంచలన విషయాలు ఎన్ఐఏ వెల్లడించింది. ఈ కేసులో తప్పుగా ఆలోచించి, జగన్‌పై కోడికత్తితో దాడి చేసానని, ఇందుకు ఆయనకు, తన తల్లి దండ్రులకు క్షమాపణ చెబుతున్నానని నిందితుడు జనిపల్లి శ్రీనివాసరావు ఇచ్చిన వాంగ్మూలాన్ని ఎన్ఐఏ కోర్టుకు దాఖలు చేసిన కౌంటర్ ఫైలుకు జతపర్చింది. జగన్‌పై కోడికత్తితో హత్యాయత్నం కేసులో కుట్ర కోణం లేదని నిన్నవిచారణ సంస్థ ఎన్ఐఏ స్పష్టం చేసింది. ఈ కేసులో కుట్రను వెలికి తీసేలా దర్యాప్తు చేయాలంటూ ముఖ్య మంత్రి జగన్ విజయవాడ ఎన్ఐఏ కోర్టులో పిటిషన్లు దాఖలు చేసారు. వీటిపై ఎన్ఐఏ కౌంటర్ వేస్తూ సీఎం జగన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోర్టును కోరింది. విచారణ సమయంలో నిందితుడు శ్రీని వాసరావు చెప్పిన వివరాలను కూడా కోర్టుకు అందజేసింది. విచారణలో శ్రీనివాసరావు జగన్ అంటే తనకు చాలా ఇష్టమని స్పష్టం చేసాడు. జగన్ అధికారంలోకి రావాలని కోరుకున్నానన్నాడు. మీడియా ద్వారా జగన్‌కు సానుభూతి వచ్చేందుకే కోడికత్తితో దాడి చేసానని పేర్కొన్నాడు. జగన్‌ను పొడిచిన కోడికత్తిని రెండు సార్లు స్టెరిలైజ్ చేసానని తెలిపాడు. ఎయిర్‌పోర్టులో జగన్‌కు టీ ఇచ్చేందుకు వెళ్ళానన్నాడు. మీరు 160 సీట్లుతో గెలుస్తారని ఆయనకు చెప్పానన్నాడు. దానికి ఆయన చిరునవ్వు నవ్వారన్నారు. జగన్‌ను పొడిచిన వెంటనే వైకాంగ్రెస్‌పార్టీ వాళ్ళు నన్ను బాగా కొట్టారన్నారు. పోలీసులు వారి బారి నుంచి నన్నుకాపాడి ఒక గదిలో బంధించారన్నాడు. ఆ తరువాత నన్ను పోలీసులు స్టేషన్‌కు తీసుకుని వెళ్ళారన్నాడు. విచారణ సందర్భంలో ఏపీ పోలీసులు నన్ను బాగా కొట్టారన్నాడు. నా సొంత ఆలోచన మేరకే జగన్‌పై దాడి చేసానని తాను తెలిపినట్లు నిందితుడు శ్రీనివాసరావు తన వాంగ్మూలంలో పేర్కొన్నాడు, ఒక పార్టీకి అనుకూలరీతిలోను, వ్యతిరేక రీతిలో చెప్పాలని పోలీసులు నాపై ఒత్తిడి తీసుకురాలేదన్నాడు. అందు వలనే జడ్జి వద్ద పోలీసులపై తాను ఒక్క ఆరోపణ కుడా చేయలేదని స్పష్టం చేసాడు, జగన్ అధికారంలోకి వస్తే ప్రజలు సమస్యలు తీరుతాయని భావించినట్లు తెలిపాడు, జగన్‌కు, నా తల్లిదండ్రులకు క్షమాణలు చెపుతున్నాడన్నాడు. ఇదే అంశంపై జైలులో ఉండగా 24 పుస్తకం రాసానన్నారు. అయితే పోలీసులు పుస్తకాన్ని జైలుల్లోనే లాగేసుకున్నారన్నాడు. శ్రీనివాసరావు వాంగ్మూలాన్ని రాత పూర్వకంగాను, రికార్డు చేసిన ఆధారాన్ని ఎన్ఐఏ కోర్టుకు అప్పగించింది.

# అంతరిక్ష కేంద్రంలో అంబేద్కర్‌కి నివాళి

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక బ్రహ్మప్రకాష్ హాలులో జరిగిన కార్యక్రమంలో పలువురు షార్ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జాతికి చేసిన సేవలను కొనియాడారు. అధికారికంగా శ్రీహరికోటలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఎంసి మెంబర్లు, అసోసియేట్ డైరెక్టర్ ఆర్.వెంకట్రామన్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు ఆర్.సెంథిల్ కుమార్, జి.రమేష్‌బాబు, సయ్యద్ హమీద్, ఎస్.ముత్తుచెలియన్, ఎస్. సునీల్, సిజిఎం ఎస్.శంకరన్, హెడ్ పిజిఎ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. షార్‌లోనిపలుచోట్ల అంబేద్కర్‌జయంతిని ఘనంగా నిర్వహించారు. పలువురు ఉద్యోగసంఘాల నాయకులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న గోపీకృష్ణ

# ఊరి బాగుకోసమే సచివాలయ వ్యవస్థ

## సంక్షేమంలో తండ్రిని మించిన తనయుడు జగన్

## రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ

## పల్లెగండ్రేడు సచివాలయ భవనం ప్రారంభం


**విజయనగరం (గుర్ల), ఏప్రిల్14 ప్రభాతవార్త :** ఊరి బాగు కోసం, ప్రజలందరికీ మేలు చేయడం కోసం ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహనరెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యానారాయణ అన్నారు. సంక్షేమంలో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి తండ్రిని మించిన తనయుడని కొనియాడారు. గుర్ల మండలం పల్లె గండ్రేడు గ్రామం వద్ద సుమారు రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో ప్రజలకు సేవలు అందించేందుకు ఒకరో ఇద్దరో ప్రభుత్వ సిబ్బంది ఉండేవారని, కాని ఇప్పుడు సచివాలయ వ్యవస్థ ద్వారా అత్యున్నత విద్యార్హతలతో కూడిన పదిమంది సచివాలయ కార్యదర్శులు అందుబాటులోకి వచ్చారన్నారు. అభివృద్ధి, ఆరోగ్యం, సంక్షేమాన్ని ప్రజలకు అందించడం, ప్రభుత్వ సేవలను ప్రజలముంగిటకే చేర్చడం వీరి విధులని పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని అమలు చేయడం, సంక్షేమ కార్యక్రమాల ద్వారా, ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి కొత్త చరిత్ర సృష్టించారని, ఆయన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని మించిన తనయుడని అనిపించుకున్నారని పేర్కొన్నారు. తండ్రి కంటే కొడుకు పాలన ప్రజలకు రెట్టింపు ధైర్యాన్ని ఇచ్చిందని కొనియాడారు. అవినీతి, లంచగొండితనం లేని ఆదర్శ పాలనను అందిస్తూ, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తున్నారన్నారు. పేదల ఆకలితో రాజకీయాలు చేయబోమని, అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా పథకాలను అందిస్తున్నామన్నారు. గ్రామంలో సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తామని, రాజులపేట వరకు రోడ్డు, ఎస్‌సి కాలనీలో సిసి రోడ్లను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. ఒక్క పల్లె గండ్రేడు గ్రామంలోనే గత నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సుమారు రూ.8.5 కోట్లను అందజేశామని చెప్పారు. గ్రామానికి సాగునీరు అందించామని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. గతానికీ, ఇప్పటి ప్రభుత్వానికి తేడా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహనరెడ్డి రాష్ట్రానికి ఆశాదీపమని, ఆయనకు ప్రజలంతా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతోందన్నారు. అర్హులందరికీ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. చేయూత, ఆశరా, అమ్మఒడి, విద్యాకానుక, విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలను వివరించారు. విజయనగరంలో ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మిస్తున్నారని, దీనివల్ల ఆధునిక వైద్య సేవలు జిల్లాలోనే అందుబాటులోకి వస్తాయని చెప్పారు. త్వరలో భోగాపురం విమానాశ్రయానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. ఒకవైపు సంక్షేమంతోపాటు, మరోవైపు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. గ్రామంలో నాలుగు విద్యుత్ స్థంభాలు, త్రాగునీటి బోరు నిర్మాణానికి ఎంపీ నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి శీర అప్పలనాయుడు, ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్‌పి సిఇఓ ఎం. అశోక్‌కుమార్, డిఎల్‌డిఓ లక్ష్మణరావు, ఆర్‌డిఓ ఎం.వి. సూర్యకళ, కె.వి.సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



శుక్రవారం గండ్రేడు గ్రామం వద్ద సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ తదితరులు

# స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచన లేదు

## మాజీ మంత్రి డి.ఎల్. రవీంద్రారెడ్డి



**ఖాజీపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బల హీన వర్గా ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అం బేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఖా జీపేట మండల కేంద్రమైన స్థానిక అంబేద్కర సర్కిల్ నందుగల అంబేద్కర్ విగ్రహానికి డి.ఎల్.రవీంద్రారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం ఆయన తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారత రాజ్యాంగం నడవలేదని భారతి రాజ్యాంగం నడుస్తున్నదని గతంలో ప్రశాంత్ కిషోర్ సలహాతో కోడి కత్తి కేసు, వివేకానందరెడ్డి మర్డర్ కేసులతో ప్రజల్లో సానుభూమి సంపాదించుకొని జగన్ ముఖ్యమంత్రి పదవి పొందారని ఇప్పుడు మరలా ప్రశాంత్ కిషోర్ సలహా మేరకు వై.ఎస్. కుటుంబంలోని తన తల్లిని చెల్లిలని కూడా అధికారం కోసం చంపడానికి వెనుకాడడని డి.ఎల్ అన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మైదుకూరులో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచన లేదన్నారు. తెలుగుదేశం కాని ఇటు జనసేనగాని గెలిచే వారికే టికెట్లు ఇవ్వాలని డి.ఎల్. అన్నారు. కార్యక్రమంలో డిటి మురళీ మోహన్ రెడ్డి, న్యాయవాది పి.వి.నారాయణ రెడ్డి, డి.ఎల్.అనుచరులు పాల్గొన్నారు.

వార్త


ప్రతీకార చర్యతో ప్రజ్వరిల్లే వారి గాయాలు ఎప్పుడూ మండుతూనే ఉంటాయి.

-ఫ్రాన్సిస్ బేకన్

# విద్యార్థుల జీవితాలతో వ్యాపారాలొద్దు!

గంటె బరువైతే వంట బాగావస్తుందా? మోత బరువుతప్ప. అందరికి నాణ్యమైన విద్యాబోధన సౌకర్యం కల్పించేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాదికోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. వివిధ పథకాల పేరుతో దేశవ్యాప్తంగా లక్షలాది కోట్లు గుమ్మరించారు. కానీ ప్రకటనలు ఇచ్చే విషయంలో పథకాలు ప్రవేశపెట్టే దాంట్లో ఉన్న ఉత్సాహం ఆచరణలో కన్పించడంలేదు. ప్రధానంగా మితిమీరిన నిర్లక్ష్యం, అంతకుమించిన అవినీతి వల్లనే ఆశించిన ఫలితాలు రావడం లేదు. అసలు విద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందిన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. దీనికితోడు ఇతర రంగాల్లాగానే కొందరు రాజకీయ నాయకులు ఈ విద్యావ్యాపారంలో ప్రవేశించడంతో పరిస్థితి అదుపుతప్పింది. తెలుగు రాష్ట్రాల్లోనేకాదు దేశవ్యాప్తంగా పరిస్థితి ఇలాగానే ఉంది. ఎంతో మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతటి మానసిక ఒత్తిడికి గురవుతున్నారో వర్ణించలేం. ముఖ్యంగా ఇంటర్మీడియేట్ కోర్సు ఎంతో కీలకమైంది. ఉన్నత విద్యకు పునాది వంటిది. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలుపడే కీలక దశ అదే. అందుకే ఆ స్థాయిలో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువు చెప్పించేందుకు తలతాకట్టు పెట్టి లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లుఒళ్లు పట్టించుకోకుండా తపస్సు మాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడి చదువుతున్నారు. శక్తికి మించిన శ్రమ చేస్తున్నారు. ఈచదువుల కోసమే ఆరోగ్యాన్ని కూడా పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరో ఉన్నారు. ఈ పోటీలో కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా, ఇంటర్ విద్య బోధనను పరీక్షల నిర్వహణను పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారుల నిర్వాకంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వరంగంలో నడుస్తున్న జూనియర్ కళాశాలల్లో విద్యాప్రమాణాలు రోజురోజుకు పడిపోతున్నాయి. ప్రభుత్వరంగంలో ప్రమాణాలు ఏస్థాయిలో పడిపోతున్నాయో అంతకురెట్టింపు స్థాయిలో ప్రైవేట్ రంగం నాణ్యత పెంచినట్లు రకరకాల విన్యాసాలతో నమ్మించి, కోట్లాది రూపాయలు సొమ్ముచేసుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో వేలాది అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలు మరికొన్ని ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమో మరే కారణమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒక వ్యూహం ప్రకారం దెబ్బతీస్తున్నారనే భావన కలిగేలా పరిస్థితి దర్శనమిస్తున్నది. పాలకుల చేతకానితనాన్ని చాటుతూ ఇంటర్మీడియేట్ స్థాయిలోనే విద్యావ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిలుతున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిశీలించినా దాదాపు ఇరవైవేల కోట్లకుపైగా చేరుకున్నట్లు అంచనా. ఈనాడు అన్ని వ్యాపారాల్లో కల్లా విద్యావ్యాపారం అనూహ్యమైన లాభాలు తెచ్చిపెడుతున్నది. కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు అయితే ప్రభుత్వాన్ని శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. ప్రభుత్వ ఆదేశాలు తమని ఏమీచేయలేవనే ధీమా కొందరు ప్రైవేట్ యాజమాన్యాలకు పెరిగిపోయింది. నిర్దిష్టమైన ఫీజులు వసూలు చేయాలనే ప్రభుత్వ ఉత్తర్వులను అధికశాతం యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. కళాశాలల్లో ఉండాల్సిన క్రీడామైదానాలు, సైన్సు ల్యాబ్‌లు, లైబ్రరీలు మరుగుదొడ్లు, సరిపడ వెలుతురు, గాలివుండేలా నిబంధనలను రూపొందించి, వీటిని పాటించేవారికే అనుతులు ఇవ్వాలని చట్టం స్పష్టంగా చెబుతున్నా పట్టించుకోవడం లేదు. ఆటస్థలాలు సంగతి దేవుడెరుగు. కాలుమోపడానికి ఖాళీస్థలం కూడా లేని కళాశాలలు ఎన్నోఉన్నాయి. అసలు అనుమతిలేకుండా నడుస్తున్న కాలేజీలు కూడా ఉన్నాయంటే అధికారయంత్రాంగం ఏమేరకు సమర్థవంతంగా పర్యవేక్షణ చేస్తున్నదో అర్థమవుతున్నది. చివరి నిమిషంలో ఆ విద్యార్థులను మరో గుర్తింపు కలిగిన కాలేజీ పేరుపై పరీక్షలు రాసేందుకు అనుమతిస్తున్నారు. వీటిని నిరోధించడానికి నెలనెలా వేలాది రూపాయలు ప్రజాధనాన్ని జీతభత్యాల రూపేణ తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఎందుకు చేతులుకట్టుకొని కూర్చుంటున్నారో అర్థం కాకపోవడానికి అదేమి బ్రహ్మరహస్యంకాదు. ఇక పరీక్షల నిర్వహణలో లోపాల గూర్చి ఎంత తక్కువగా చర్చించితే అంత మంచిదేమో. ఎంసెట్ పరీక్షాపత్రాలు ఇన్నేళ్లుగా ఒక్కసారి కూడా తప్పులు లేకుండా ఇవ్వలేకపోయారంటే అర్థం చేసుకోవచ్చు. చాలావిషయాలు బయటకు పొక్కనివ్వడం లేదు. ఒకవేళ తెలుసుకున్నా ఆధారాలు దొరకకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తమ చేతికి మట్టి అంటకుండా పక్కమనిషికి కూడా అనుమానం రాకుండా రహస్యంగా పనిచేసి పెట్టడంలో కొందరు అధికారులు ఆరితేరిపోయారు. కాలేజీలను విద్యార్థులతోసహా అమ్మకాలకు పెడుతున్నారంటే పరిస్థితి ఏస్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. అందరూ ఇలా చేస్తున్నారని చెప్పడం లేదు. వారిలో కూడా కొందరు ఇప్పటికీ విద్యాబోధనే పరమావధిగా భావించేవారు ఉన్నారు. ఇలాంటి వారు తగ్గిపోతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చే వారిని విమర్శించేకంటే నెలనెలా వేలాది రూపాయలు ప్రజాసొమ్మును జీతాల రూపేణ తీసుకుంటున్న అధికారగణాన్ని తప్పుపట్టాలి.

ఒర నుంచి తీసిన కత్తివంటి శత్రువు కంటే, మంచిగా ఉంటూ హానిచేసే బంధువు ప్రమాదకారి.



తిరుక్కురళ్

ప్రార్థన ఏమాత్రం వ్యర్థం కాదు. కాని అది ఎప్పుడెలాంటి ఫలితాన్నిస్తుందో మనకు అర్థంకాదు.



గాంధీజీ

## ప్రజావాక్కు

### చలువ పందిర్లు ఏర్పాటు చేయాలి

తెలంగాణలో ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు వరకు వేడి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, హైదరాబాద్ మహానగరంలో చాలా చోట్ల బస్టాండ్‌ల వద్ద నిలువ నీడలేక ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చంటిపిల్లల తల్లులు, వృద్ధులు ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూసే సమయాల్లో ఇదికన్పిస్తుంది. జిహెచ్‌ఎంసిలో గతంలో ఉన్న బస్షెల్టర్లను తొలగించారు. వాటి స్థానంలో కొత్తవి నిర్మించలేదు. వేసవి తీవ్రత నుంచి ప్రజలకు ఉపశమనంకలిగేలా చలువపందిర్లు ఏర్పాటుచేయాలి. అదేవిధంగా చలివేంద్రాలుఅందుబాటులో ఉండేలా ఆర్టీసీచర్యలు చేపట్టాలి. తద్వారా జనం, ప్రయాణికులకు వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించవచ్చు. చలివేంద్రాలతో దాహార్తి తీర్చవచ్చు. ప్రయాణికుల సంక్షేమానికి ఆర్టీసీ ఇలా చేస్తే బాగుంటుంది.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### అసత్య ప్రచారం అనర్థదాయకం!

ముఖ్యమంత్రి ఇటీవల కాలంలో తనకు ఇల్లు, వాకిలి లేదని, ఆస్తిపాస్తులు లేవని, మీడియా సంస్థలు కూడా లేవని అధికార వేదికలపై నుంచి ప్రకటనలు చేస్తున్నారు. అయితే ఈ రోజు దినపత్రికల్లో ఆయన దేశంలోనే అత్యంత ధనిక సిఎం అని ఎన్నికలసంఘంవారి వద్దనుంచి సేకరించిన వివరాలు ప్రచురించాయి. ముఖ్యమంత్రిస్థాయిలోఉన్నవారు ఇలా నిస్సిగ్గుగా ప్రజలకు అబద్ధాలుచెప్పడం ప్రజలను నమ్మించవచ్చునన్న ధీమాగా భావించాలి. ఇప్పుడు వాస్తవాలు తెలిసాయి. కనుక ప్రజలు నిజాయితీ లేని వారికి తగు సమయంలో గుణపాఠం చెప్పాలి.

-జి.భారతీదేవి, ఏలూరు జిల్లా

### ప్రమాదంలో ప్రజాస్వామ్యం

ప్రతిపక్ష పార్టీఎన్నికల్లో గెలుపొందితే ఓర్వలేరు. మంచి పేరుతెచ్చుకుంటూ రాజకీయంగా ఎదుగుతున్నవారిపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతారు. వారిని నానా రకాలుగా వేధించి అరెస్టు చేయిస్తారు. తమ నేతను చిన్నమాట అన్నాఇలానే చేస్తారు. ఆయనపై వ్యతిరేక వార్తలను ప్రసారం చేసే ఛానల్స్‌ని వార్తా సంస్థలని మూయించేస్తారు. ఇలాచేయడం సమంజసమేనా? ప్రజాస్వామ్యవాదులు ఇలా చేస్తారా? రాజకీయాలలో విమర్శలు, ప్రతివిమర్శలు, గెలుపోటములు, సహజమని బిజెపి పాలకులకు తెలియదా? ఎమర్జెన్సీ అమలు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసారని విరుచుకుపడే నేటి నాయకులు ఇప్పుడు చేస్తున్నదేమిటి?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### డిప్యూటీ ముఖ్యమంత్రా లేక డిప్యూటీ మంత్రా?

కళత్తూరు నారాయణస్వామి మన రాష్ట్రానికి ఒకడిప్యూటీ (ఉప) ముఖ్యమంత్రి. సామాజిక న్యాయంలో భాగంగాదళిత సామాజిక వర్గానికి చెందిన వారికి ఆ పదవి దక్కింది. అయితే గత ఎన్నికల సందర్భంలో ఓట్ల కోసం ఒక గ్రామానికి రోడ్డు వేయిస్తానని వాగ్దానం చేశారు. నాలుగు సంవత్సరాలు గడిచినారోడ్డు వేయించలేకపోయారు. మరల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆ గ్రామానికి వెళ్లగా, గ్రామస్తులు రోడ్డు గురించి మొరపెట్టుకుంటే ముఖ్యమంత్రి, అదే జిల్లాకు చెందిన మరో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లినా రోడ్డు వేయించలేకపోయానని నీళ్లు నమిలారు! ఈ పరిణామాలను విశ్లేషిస్తే పెత్తందార్లు ఎవరు? సామాజిక న్యాయం అర్థం ఏమిటి? వాగ్దానం అమలు కాకపోయినా ఆ గ్రామంలో ఇళ్లకు స్టిక్కర్లు వేస్తారా? ఇది ప్రజారంజక పాలనా లేక పెత్తందార్ల రాజ్యమా?

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా?

ప్రజాస్వామ్యంలో నూటికి నూరు ఎవరికీ రావు అని ప్రభుత్వ సలహాదారు సజ్జలగారు సెలవిచ్చారు. ముఖ్యమంత్రి గారు మాత్రం 175కు175 అసెంబ్లీ స్థానాలు గెలుస్తాం అని ప్రభుత్వ వేదికలమీదనుంచే సవాల్ విసురుతున్నారు. ముఖ్యమంత్రిగారి మాటలు విశ్వాసంలోకి తీసుకున్నా, వాస్తవ పరిస్థితులను పరిశీలించినామనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా అన్న సందేహం కలుగుతుంది. సలహాదారులు పాలకులకు సమస్యలు సృష్టించకూడదు. సజ్జలగారు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే ముఖ్యమంత్రి గారు మరింత ధైర్యంగా ముందుకు పోగలరు.

-జి.రామకృష్ణా, ఏలూరు, ఏలూరు జిల్లా

### ప్రపంచ శాంతి కావాలి

ఇటీవల కాలంలో ప్రపంచంలో అగ్రరాజ్యాలు కాకుండా చిన్నదేశాలుకూడా అణ్వాయుధాలు తయారు చేస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరకొరియా, పాకిస్థాన్ లాంటి దేశాల దగ్గర అణ్వాయుధాలు ఉన్నాయి. ఇందువలన ప్రపంచానికి పెనుప్రమాదం ఏర్పడుతుంది. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ మంచివ్యక్తికాదు. ఎప్పుడుఅమెరికాతో కయ్యానికిసై అంటాడు. పాకిస్థాన్ తీవ్రవాదదేశం. అణ్వాయుధాలు తీవ్రవాదుల చేతులో పడితే పెనుప్రమాదం. ముఖ్యంగా భారత్‌కు పెనుముప్పు. రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధం ఇంకా కొనసాగిస్తుంది. ఈ విషయాలు గమనిస్తే ప్రపంచ శాంతికి విఘాతం కలిగే అవకాశంఉంది. కావున అగ్రరాజ్యాలు సహనం పాటించాలి. ప్రపంచశాంతి విషయంలో భారత్ చొరవ చూపాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# క్రమశిక్షణారాహిత్యమే కాంగ్రెస్‌కు శాపం!

*దశాబ్దాలపాటు జెండామోస్తున్న కార్యకర్తలు తీవ్ర నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. ఎంతకాలం ఈ కంచిగరుడ సేవ అనేభావంతో పక్కపార్టీలవైపు చూస్తున్నారు. ఇతరపార్టీల్లో ఈ జాడ్యం ఉన్నా ఈ స్థాయిలో లేదు. ఇంతకాలం కాంగ్రెస్‌ను అట్టిపెట్టుకున్న వర్గాలు క్రమేపీ దూరమైపోతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానవర్గం ఆలోచించాలి. పనిచేసే కార్యకర్తలకు, ప్రజాభిమానం ఉన్నవారికి కీలకబాధ్యతలు అప్పగించాలి. ప్రజాదరణ, ప్రజావిశ్వాసం అనేవి చాలాసున్నితమైనవి. కానీ అదే సమయంలో అవి చాలా చెంచలమైనవికూడా. ఒకసారి విశ్వాసం, నమ్మకం సన్నగిల్లితే గట్టెక్కించడం ఎవరితరంకాదు.*

**దామెర్ల సాయిబాబ**

కష్టకాలంలో కలిసి ఉండడం, కలిసి ఉంచడం అందరివల్ల అయ్యేపనికాదు. చెరువులోకి నీరు చేరినప్పుడు కప్పలు చేరుకుంటున్నట్లే అధికారం కలిగిన నాడు వందిమాగధులు చకచక చేరు కుంటారు. నీరుపోగానే కప్పలు ఎలా వెళ్లిపోతాయో వీరు కూడా అలానే అదృశ్యం కావడం సహజం. అలాగే అధికారం పరిస్థితి అందుకు భిన్నంగా ఉండదు. ఒకసారి అధికారహోదాను అనుభ వించి ఆ తర్వాత పదవి లేకుండా సాధారణ వ్యక్తులుగా జీవనం సాగించడం అందరు అంత సులభంగా జీర్ణించుకోలేరు. అందుకే 'అధికారమంతమందు చూడవలె ఆ అయ్యా సౌభాగ్యముల్...' అన్నారు పెద్దలు. రాజకీయాల్లో పదవులు లేనివారి పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో, వారు అంతకుముందు పదవుల్లో ఉన్నప్పుడు ఎలా ఒకవెలుగు వెలిగారో బేరీజు వేసుకుంటే ఆశ్చర్యం కలగకతప్పదు. అధికారం లేనప్పుడు అందరిని ఐక్యంగా గీటుదాటకుండా ఉంచడమనేది ఎంతో కష్టతరమైన పని. అందులోనూ పార్టీ రాజకీయ పరిస్థితి ఆశాజనకంగా లేనప్పుడు కనుచూపు మేరలో మెరుగుపడే అవకాశాలు కన్పించనప్పుడు కప్పదాట్లు ఆపడం సామాన్య విషయం కాదు. సిద్ధాంతాలు, క్రమశిక్షణ, నైతిక విలువలు, జవాబుదారీతనం మృగ్యమైపోతున్న ఈ దుర దృష్టకర రోజుల్లో పార్టీలోని సభ్యులను, శ్రేణులను కట్టడి చేయ డం సాధ్యమయ్యే పనికాదని చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నదేమో ననిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో గత ఎన్నికల్లో అవమానకర ఘోరపరాజయం తర్వాత కూడా ఇప్పటికీ ఆ పార్టీ పరిస్థితి ఏమాత్రం మెరుగు పడలేదని చెప్పొచ్చు. కొమ్ములు తిరిగిన నాయకులమని చెప్పుకునే పెద్దలను ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మూలన కూర్చోబెట్టారు. ఈ పార్టీలో ఉంటే భవిష్యత్ లేదని అధికశాతం నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లిపోయారు. అయితే తెలంగాణలో పరిస్థితి వేరు. గత ఎన్నికల్లో వ్యూహాత్మకమైన పొరపాట్లు, తప్పులతో పరా జయంపాలైన తర్వాత కూడా పార్టీ నేతల్లో కనువిప్పుకలగక పోవడం దురదృష్టకరం. వాస్తవంగా ఓటమి అనేది భవిష్యత్‌లో సాధించే విజయానికి నిచ్చెనలాగా ఉపయోగపడాలి. చేసిన పొరపాట్లను, తప్పు ఒప్పులను సమీ క్షించుకొని, ఆత్మపరిశీలన చేసుకొని సరిదిద్దుకొని ముందుకు అడుగువేస్తే ఆ ఓటమి మళ్లీ ఎదిగేందుకు మెట్టులాగా ఉపయోగ పడుతుంది. కానీ కాంగ్రెస్ పార్టీలో ఆ పరిస్థితి కన్పించడం లేదు. అయితే ఒకమాట నిజం కావొచ్చు. కాలం ఎవరికీ ఒకేవిధంగా ఉండదు. కాలం కలిసివచ్చినప్పుడు పరిస్థితులు వాటంతట అవే ఎంత అనుకూలంగా తోసుకు వస్తాయో కలిసిరానప్పుడు ఒక్కొక్కటి వికటిస్తుంటాయి. కలిసి వచ్చినప్పుడు అంతా తమగొప్ప అన్నట్లుగా ఆనందోత్సవాలతో విర్రవీగడం, కలిసిరాన ప్పుడు పరనిందలతో నిర్వేదంతో మునిగితేలడం మానవ నైజం. ఈ జయాపజయాలకు మూల కారణం మానవ ప్రయత్నం అనేది కాదనలేని వాస్తవం. కాలం కలిసిరానప్పుడు అన్ని తప్పటడుగులే పడతాయని వేదాం తుల వాదన. ఏదిఏమైనా కలిసివచ్చినకాలంలో అవకాశాలు ఉపయోగించుకొని గర్వంతో విర్రవీగకుండా మంచి కార్యక్రమాలతో ప్రజలకు, పార్టీకి సేవలు అందించిన నేతలకు చిరకాలం ప్రజల హృదయాల్లో చోటు దక్కుతుంది. అదే అధికార గర్వంతో కన్నుమిన్ను కానక ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించి ప్రజల సొమ్మును ఇష్టానుసారంగా భోంచేసి లక్ష్మీపుత్రులైతే అప్పటికప్పుడు తాత్కాలికంగా సంతృప్తి చెందినా ఆతర్వాత వాటి పరిణామాలు, ప్రభావాలు ఆ నేతలు, పార్టీలపైన, పడకతప్పదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అలాంటి పరిస్థితి ఎదుర్కొంటున్నదేమోననిపిస్తున్నది. పరాజయా లకు గల కారణాలు, కారకులను లోతుగా అధ్యయనం చేసి ఆత్మ పరిశీలన చేసుకొని ఓటమికి జరిగిన పొరపాట్లను సరిదిద్దుకొని భవిష్యత్‌లో విజయానికి ఒక మెట్టుగా ఉపయోగించుకోవాల్సిన పెద్దలు ఆ వైపు అడుగులు వేయడం లేదు. సమీక్షలు, సమావేశాలకు కొరత లేదు. అయితే క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులను తెలుసుకోవడంలో హస్తినపెద్దలు విఫలమవుతున్నారేమోన నిపిస్తున్నది. ముఠాలు, గ్రూపులు, అంతర్గత విభేదాలు, ఒకటేమిటి ఎన్ని అవలక్షణాలు ఉండాలో అన్నీ పార్టీని కోలుకోలేకుండా చేస్తున్నాయి. క్రమశిక్షణారాహిత్యమే కాంగ్రెస్‌కు శాపంగా పరిణమిస్తున్నది. గత ఎన్నికల్లో కూడా ఈ అంతర్గత కుమ్ములాటల ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ ఎన్నో స్థానాల్లో ఓటమి పాలైంది. ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. ఇలాంటి ఎన్నో వ్యూహాత్మకమైన పొరపాట్లు జరిగాయి. ప్రతిచిన్న విషయానికి ఢిల్లీ ప్రదక్షిణలు తప్పలేదు. ఎంతటి తీవ్ర విషయాన్ని అయినా ఎన్ని రోజులైనా నాంచ్చి నాంచ్చి ఎదురుచూసి, ఎదురుచూసి కళ్లకాయలు కాచేలా చేయడంలో కాంగ్రెస్ అధిష్టానవర్గం పెద్దలకు మించినవారు లేరని చెప్పొచ్చు. కాలమే కొన్ని సమస్యలకు పరిష్కారం ఇస్తుందన్న మాట వాస్తవమే కావొచ్చు. తొందరపాటు పనికిరాదనేది నిజమే కావొచ్చు. కానీ ఆలస్యంతో అమృతంకూడా విషమవుతుందనే సూక్తిని కాంగ్రెస్ పెద్దలు విస్మరిస్తున్నారేమో. గతంలో ఎన్నో అనుభవాలు చవిచూసిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఈ జాడ్యాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. హైకమాండ్ నిర్ణయాన్ని బాహాటంగా వ్యతిరేకించే సాహస చేయలేకపోయినా పక్కచూపులు చూడడమేకాదు ప్రత్యర్థి పార్టీలతో లోపాయికారీగా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నవారు కూడా లేకపోలేరు. ఇక తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మంచివక్త. వ్యూహాత్మకంగా వ్యవహరించగలుగుతున్నారు. తన ఉపన్యాసాలతో ముఖ్యంగా యువతను ఆకర్షించగలుగుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే తక్కుటమార గజకర్ణ, గోకర్ణ విద్యల్లో ఆరితేరినవారు. అయితే పార్టీలోని అన్నివర్గాలను, ముఠాలను సమైక్యంగా ముందుకు నడిపించలేకపోతున్నారు. తాను నడవడం కాదు పార్టీని ముందుకు నడపాలనే విషయాన్ని అంతగా పట్టించుకున్నట్లు కన్పించడం లేదు. దీనికితోడు రాష్ట్ర పరిస్థితి పట్ల అవగాహనలేని వారు పార్టీ భవిష్యత్ గురించి పట్టించుకోని కొందరు నాయకులు హస్తిన చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అధిష్టానపెద్దల చెవుల్లో ఇల్లు కట్టుకొని లేనిపోని మాటలు చెప్తుండడం, ఇందుకు ఆ పెద్దలు కూడా సహకరిస్తుండడంతో పార్టీకి ఈ పరిస్థితి దాపురిస్తుందనేది కాంగ్రెస్ వాదుల ఆవేదన. దీనికితోడు పురుషుల్లో పుణ్యపురుషులువేరయా అన్నట్లు నాయకులు అనేక రకాలు బయలుదేరారు. మేధా సంపత్తితో తమ ప్రజ్ఞాపాటవాలతో నాయకులయ్యేవారు కొందరు అయితే, కుల, ధన బలంతో నాయకత్వం సంపాదించుకునేవారు మరికొందరు. ఈ తరగతులు కాగా గత ఒకటి, రెండు దశాబ్దాలుగా కొత్తరకం బయలుదేరింది. ప్రజల ముక్కుముఖం తెలియని వారు వెలుగులోకి రావడమేకాదు అత్యంత ప్రచారం పొందుతున్నారు. నాయకులుగా చెలామణి అవుతున్నారు. అందుకు వారిని తప్పుపట్టి ప్రయోజనం లేదు. వారి గత చరిత్ర ఏమిటో, వారి స్థాయి ఏమిటో, వారిపట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయం ఏమిటో తెలియకుండా, తెలుసుకునే ప్రయత్నం చేయకుండా ఏదో పార్టీ పదవి కట్టబెట్టి పంపే అధిష్టానం అనాలోచిత చర్యను తప్పుపట్టాలి. కాంగ్రెస్ పార్టీపట్ల విశ్వాసం, విధేయత, చిత్తశుద్ధి ఉన్న కార్యకర్తలు తగ్గిపోతున్నారు. క్రమశిక్షణ అనేది మరిచిపోయి ఎంతోకాలమైంది. కష్టం కలిగినప్పుడు వెళ్లవచ్చు. ఇష్టం ఉన్నప్పుడు రావొచ్చు అన్నట్లు తయారైంది. పార్టీని మార్చడం చొక్కాలు మార్చేంతగా సులభతరమైంది. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్‌పై గెలిచిన డజను మంది పార్టీ మార్చేశారు. ఇలాంటి మూకుమ్మడి కప్పదాట్లు ప్రజల్లో కూడా పార్టీపట్ల విశ్వాసం తగ్గిపోతున్నది. కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించినా, వారు పార్టీ మారిపోతారు కనుక మనమే ప్రత్యర్థి పార్టీకే ఓట్లు వేస్తే సరిపోతుందనే నమ్మకం ప్రజల్లో రానురాను పెరుగుతున్నది. ఇక యువతకు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తామంటే తమ కుటుంబ సభ్యులను తీసుకొచ్చి ముందుపెడుతున్నారు. దీంతో దశాబ్దాలపాటు జెండామోస్తున్న కార్యకర్తలు తీవ్ర నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. ఎంతకాలం ఈ కంచిగరుడ సేవ అనే భావంతో పక్కపార్టీల వైపు చూస్తున్నారు. ఇతర పార్టీల్లో ఈ జాడ్యం ఉన్నా ఈ స్థాయిలో లేదు. ఇంతకాలం కాంగ్రెస్‌ను అట్టిపెట్టుకున్న వర్గాలు క్రమేపీ దూరమైపోతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానవర్గం ఆలోచించాలి. పనిచేసే కార్యకర్తలకు, ప్రజాభిమానం ఉన్నవారికి కీలక బాధ్యతలు అప్పగించాలి. ప్రజాదరణ, ప్రజావిశ్వాసం అనేవి చాలా సున్నితమైనవి. కానీ అదే సమయంలో అవి చాలా చెంచలమైనవికూడా. ఒకసారి విశ్వాసం, నమ్మకం సన్నగిల్లితే గట్టెక్కించడం ఎవరితరం కాదు. ●

**ఒక్క మాట**

# ఉక్కు సంకల్పంలో 'యూటర్న్' వెనుక!

**వరిగొండ కాశీ విశ్వేశ్వరరావు**

ఎత్తుగడ ఎవరిదైనా విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ అంశంపై కేంద్రం వెనుకడుగు వేసినట్లే కనపడుతోంది. ప్రత్యేకించి ఎవరూ ఏ ప్రయత్నమూ చేయకుండానే కేంద్రం వెనుకడుగు వేసిందా? లేక తెరవెనుక నేతల మధ్య ఏదైనా ఒప్పందాల మధ్య ఈ నిర్ణయం జరిగిందా అన్న విషయం మరికొన్ని రోజులు గడిస్తేనే కానీ తెలియదు. ఒకపక్క తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ఉక్కు కర్మాగారాన్ని వేలం బిడ్‌లో పాల్గొని తెలంగాణ ప్రభుత్వమే తీసుకుంటుందని సవాల్ విసిరారు. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నోరు విప్పింది లేదు. ఇటీవల కాలంలో జగన్ ప్రధాని మోడీతో చాలాసార్లు ఆఘమేఘాల మీద రాజధానికి వెళ్లి కలిసివచ్చారు. ఈ నేపథ్యంలో వారి మధ్య సయోధ్య గురించి ఎన్నో కథనాలు వెలువడ్డాయి. బిజెపి, వైఎస్సార్సీపీ రాజకీయంగా కలిసిపోయినట్లేనని, అందుకు ప్రతిగా కర్ణాటక ఎన్నికలలో కొన్ని నియోజక వర్గాల గెలుపు బాధ్యత, ఖర్చు జగన్ మోయనున్నారని ఆ కథనాల సారాంశం. ఈ ఒప్పందంలో భాగంగానే విశాఖ ఉక్కు విషయంలో జగంది పై చేయి అయిందా, లేక కెసిఆర్ ప్రతిపాదన తర్వాత కేంద్రం తోక ముడిచిందా అన్న విషయం తెలియాల్సి ఉంది. ప్రస్తుతానికైతే కేంద్రమంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే వెల్లడించిన సమాచారం మేరకు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై ముందుకు వెళ్లడంలేదన్న విషయం అవగతమవుతుంది. బిడ్ వేస్తామని తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రకటించడం, ఆ వెంటనే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సందర్శనకు సింగరేణి ప్రతినిధుల బృందం వెళ్లడం ఆఘమేఘాల మీద జరిగిపోయింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే ఉద్దేశ్యంతోఉన్నట్లు కేంద్రం




ఏనాడో ప్రకటించింది. దానిపై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలు ఏవీ చేపట్టలేదు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగ సంఘాలు మాత్రం ఆందోళనా కార్యక్రమాలు చేపట్టారు. అయినప్పటికీ కేంద్రం తన వైఖరిని మార్చుకునేందుకు ససేమిరా అంది. ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాన్ని ఒప్పించలేమని రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. ఇంత జరుగుతున్నా, ప్రజలొంచి ఆందోళన వచ్చినప్పటికీ రాష్ట్రప్రభుత్వ అధికారులు కానీ, పెద్దలు కానీ కేంద్రప్రభుత్వ నిర్ణయంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. కేంద్రప్రభుత్వ పెద్దలకు ఆగ్రహం తెప్పించకూడదనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కిక్కురుమనకుండా ఊరుకుందని ప్రజలు నిర్ణయించుకున్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఇటీవల విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం మూలధన సేకరణకోసం కేంద్రం బిడ్‌లను ఆహ్వానించింది. కేవలం అదానీకి సకల సౌకర్యాలతో విశాఖఉక్కు ఫ్యాక్టరీని కట్టబెట్టాలని ఉద్దేశంతో ప్రధాని మోడీ ఉన్నారని ఆరోపిస్తూ కెసిఆర్ విశాఖ ఉక్కును తామే దక్కించుకుంటామని ప్రకటించారు. ఇటీవలే కెసిఆర్ తన పార్టీని భారత దేశానికి చెందిన పార్టీగా మార్చి తెరాస అన్నపేరును భారాసగా అన్నీ రాష్ట్రాలకు పార్టీని వ్యాపింపచేసే పనిలోపడ్డారు. ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో కెసిఆర్ ప్రకటనకు కంగుతిన్నందునే కేంద్రం మాట మార్చిందని ఈ యూటర్న్ చెబుతోంది. అయితే కేంద్రంనిర్ణయం వెనుక ఎవరు ఉన్నారు? కేంద్ర యూటర్న్ నిర్ణయం ఎవరి ప్రతిభా పాటవాలు ఖాతాలో వేసుకుంటారో నాలుగు రోజులు ఆగితే కానీ తెలియదు. ఇప్పటికైతే కథ సుఖాంతమే కానీ ఎన్నికలయ్యాక మరి ఎన్ని యూటర్న్‌లు ఉంటాయన్నదీ ఎవరూ చెప్పలేం. ప్రస్తుతానికైతే కెసిఆర్ రంగంలోకి దిగబట్టే ఎట్టకేలకు కేంద్రం దిగివచ్చిందన్న భావన ఆంధ్రా ప్రజల్లో నాటుకుంది. ●

(రచయిత: అనుభవ పాత్రికేయులు)

# ధరల భారాన్ని తగ్గించలేరా?

**మోటె చిరంజీవి**

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా అన్ని రకాల ధరలు పెరిగిపోతున్నాయి. ఎండలు పెరిగినట్టే ధరలు కూడా పెరిగిపోతుండడంతో సామాన్యుల బాధలు చెప్పలేని పరిస్థితి. సంపాదన అంతంత మాత్రమే ఉండడం ధరలు పెరిగిపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అనే చందంగా ఉంది. మధ్యతరగతి బతుకుల జీవితాలు. రెక్కలు ముక్కలు చేసుకొని కుటుంబానికి మూడు పూటలా భోజనం పెట్టే పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పుడు మళ్లీ కరోనా కేసులు బయటపడుతున్నాయి. కేసులు బాగా పెరిగితే మళ్లీ లాక్‌డౌన్ తప్పదు. దేశంలో ధరల మోత మోగుతుంది. పాల నుంచి వంట గ్యాస్ వరకు, పన్నుల నుంచి వైద్య ఖర్చుల వరకు అన్ని ఖర్చులు భారీగా పెరిగిపోవడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పెరిగిన ఖర్చులకు అనుకూలంగా ఆదాయాలు లేకపోవడంతో నెలనెల భారం పెరుగుతూనే ఉంది. కడుపునిండా తినడానికి కూడా భయపడే రోజులు తెచ్చింది కేంద్ర ప్రభుత్వం. వంటింటి సరుకుల ధరలు భగ్గుమనిపించేలా చేసింది. గతంలో నెలవారి సరుకులు ఒకసారి తెచ్చుకుంటే ఇప్పుడు వారినికోసారి తెచ్చుకోవడమే అతి కష్టంగా ఉంది. జేబులో వెయ్యి రూపాయలు తీసుకొని వెళ్తే అరకొర సరుకులే వస్తున్నాయి. ఖర్చు లెక్కకు మించి అవుతుంది. చుట్టాలు వచ్చిన టీ ఇవ్వలేని దుస్థితి దాపురించింది. పెరిగిన ఖర్చులకు అనుకూలంగా ఆదాయాలు లేకపోవడంతో నెలనెల భారం పెరుగుతుంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతోపాటు ఇంటిఅద్దెలు, విద్యుత్ ఛార్జీలు, సొంతిల్లు కలిగిన వారికి ఆస్తి పన్నులు, విద్యవైద్యంలో పెరిగిన ఖర్చులు, కూరగాయలు, పాలు ఇతర నిత్యావసర ధరలతో అన్ని తరగతుల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. కుటుంబ పోషణ కోసమే ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కూరగాయధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఐదుగురు కుటుంబ సభ్యులు ఉన్న ఇంటికి రోజుకు కేవలం కూరగాయలకే వందకుపైగా ఖర్చు అవుతుంది. వీటితో పాటు వంటనూనె లీటరుకు రూ.170 నుంచి రూ.190కి పెరిగింది. మేలురకం బియ్యం కిలో 50నుంచి 60వరకు పెరిగింది. ఇవి ఇలావుంటే కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు ధరలు పెరిగాయి. కీలకమైన వంట గ్యాస్ ధరను భరించలేనంతగా మోడీ ప్రభుత్వం పెంచుకుంటూపోతుంది. ప్రస్తుతం ఒక గ్యాస్ రిఫిల్ సిలిండర్ ధర రూ.1,152 ఉంది. డెలివరీ ఖర్చు కలుపుకుంటే రూ.1200వరకు తీసుకుంటున్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు కూడా రోజురోజుకు పెరుగుతూ జనానికి భారంగా మారుతున్నాయి. ఎన్నికలు ఉన్న సమయంలోనే పెట్రోల్,



డీజిల్‌ధరలు కేంద్రం కొంత తగ్గించి ఎన్నికలు అయిపోగానే ఆయా రాష్ట్రాల్లో దానికి రెట్టింపుగా పెంచుతూ ఉంది. దవాఖానాలోని మందులు కొనాలంటే కూడా ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. షుగర్ బిపిలకు సంబంధించిన మందుల ధరలు ఇటీవల కాలంలో రెట్టింపు అయ్యాయి. యాంటీబయాటిక్స్ మందుల ధరలు కూడా పెరుగుతూ ఉన్నాయి. ఇక విద్యుత్ ఛార్జీలు ఎడాపెడా పెంచుతూ, కస్టమర్, ఫిక్స్డ్, ఓవర్‌లోడ్, ట్రూ ఆప్ ఛార్జీల పేరుతో రెండు నెలలకొకసారి ఏదో ఒక రూపంలో భారీగా వసూలు చేస్తున్నారు. దీంతో ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగులే కాకుండా ప్రభుత్వంలో పనిచేసే చిరుద్యోగుల జీవన ప్రమాణాలు కూడా ఇటీవల కాలంలో దారుణంగా తయారై కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సినటువంటి పరిస్థితి ఏర్పడడంతో అప్పులు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. గత తొమ్మిదేళ్ల పాలనలో 60 శాతం నుంచి 75శాతం వరకు నిత్యావసర ధరలు పెరిగాయి. ఇంటి ఖర్చులు డబుల్ అయ్యాయి. పేద, మధ్యతరగతి మీదనే ఎక్కువ పడుతుంది. ఫలితంగా సగటు పౌరుడు రోజురోజుకు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నాడని కేంద్ర వాణిజ్య, వ్యవహారాల శాఖ, కేంద్ర ఆర్థికశాఖ, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ, తదితర శాఖలు వెల్లడిస్తున్న గణాంకాలే తెలుపుతున్నాయి. దేశ జనాభాలో మధ్యతరగతి జనాభా 29శాతం, జాతీయ ఆదాయంలో వారిది 79 శాతం వాటా, దేశీయ వస్తు ఉత్పత్తుల వినియోగదారుల్లో 70 శాతం వారే ఉన్నారు. అంటే దేశ ప్రగతిలో వారి పాత్ర ఎంత కీలకమో అర్థం చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల ఫలితంగా ఇప్పుడు దేశంలోని మధ్యతరగతి కొనుగోలు శక్తి నానాటికీ దిగజారిపోతుంది. నలుగురి కుటుంబ సభ్యుల సగటు ఖర్చు ఈ తొమ్మిదేళ్లలో రెండింతలు అయింది. నిత్యవసర సరుకులు రవాణా ఖర్చులు, విద్య, వైద్యం అద్దె ఇలా అన్నీ కూడా విపరీతంగా పెరిగిపోయాయి. సంవత్సరంలో ధరలను రెండు నుండి మూడుసార్లు పెంచుతూ వస్తుంది. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్ కంపెనీలు ఇప్పటికే ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలను మూడు నుంచి ఐదు శాతం పెంచాయి. అసలే వేసవికాలం. వేసవికాలంలో ఎండలు ఎలా మండుతాయో ఫ్రిడ్జ్ వాషింగ్ మిషన్, ఎయిర్ కండిషన్ ధరలు కూడా అలాగే పెరుగుతున్నాయి. వీటి ధర ఇంతకు ముందు ధర కంటే పదిశాతం పెరగవచ్చని తెలుస్తుంది. ద్రవ్యోల్బణ ప్రభావం కూడా ఆటోరంగంపై కనిపిస్తుంది. ఆటో కంపెనీలు పలుమార్లు వాహనాల ధరలను పెంచాయి. చిన్నారుల పోషణకు అందించే ఉత్పత్తి ధరలు కూడా పెరిగిపోయాయి. గత రెండు ఏళ్లలో రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ రేటు పెంచడంతో రుణగ్రహీతలపై ఈఎంఐ భారం పెరిగింది. ఇలా అన్ని వర్గాల వారు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు, కూలి చేసుకొని బతికే కార్మిక కర్షక వర్గాల ధరల పెరుగుదలతో బతుకుబరువై, భారమైపోతుందని చెప్తున్నారు. ●

# కోనసీమ జిల్లాలో కొబ్బరి గోడౌన్ దగ్ధం

మామిడికుదురు, ఏప్రిల్14,ప్రభాతవార్త : మామిడికుదురు మండలంలోని పాశర్లపూడిలో అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం.మూడు అంతస్తుల కొబ్బరి గోడౌన్ దగ్ధం అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మంటలను అదుపు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్న అగ్నిమాపక సిబ్బంది.





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## స్టోరేజ్ చెరువులను, రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపుకోవాలి

- కలెక్టర్ హిమాన్షు శుక్లా

**అమలాపురం కలెక్టరేట్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ఈ నెల 21వ తేదీ నుండి జల వనరుల శాఖ ఇంజనీర్లు తూర్పు , మధ్య డెల్టాల వంట కాలువలకు సాగునీటిని నిలుపుదల చేయనున్న నేపథ్యంలో పురపాలక సంఘాలు, గ్రామ పంచాయితీలలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ చెరువులను, రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంట కాలువలకు సాగునీటి సరఫరాను నిలిపివేసే లోపు వేసవి

- తరువాయి 6లో..

# అంబేద్కర్ ఆశయాలు ఆచరించడమే ఘన నివాళి

▶▶ మంత్రి విశ్వరూప్

అమలాపురం,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేడ్కర్ ఆశయాలు, భావజాలాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని త్రికరణ శుద్ధిగా ఆచరించడమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అని రాష్ట్ర రవాణా శాఖమంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు.శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు పురస్కరించుకొని స్థానిక మద్దాల వారి పేట,సాయన్నపేట,గ్రంధి వారిపేట,అశోక్ నగర్, గడియారం సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలల అలంకరించి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయన్నారు.

- మిగతా 6లో..





## ఘనంగా భారత రత్న డాబిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

- అంబేద్కర్ స్ఫూర్తి తో రూ.60 లక్షలతో విగ్రహ ఏర్పాటు : ఎంపి మార్గని భరత్ రామ్

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 14, ప్రభాత వార్త బ్యూరో :** అంబేడ్కర్ తన రాజ్యాంగ రచన ద్వారా ప్రపంచంలోనే గొప్ప మేధావిగా గుర్తింపు పొందారు అంటే అందుకు కారణం ఆయన ఉన్నత విద్యా వంతుడు కావడం అని పార్లమెంట్ సభ్యులు మార్గని భరత్ రామ్ పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు. శుక్రవారం ఉదయం

- మిగతా 6 లో..



## నాణ్యమైన నీరు అందించండి

- కమిషనర్ డాక్టర్ మహేష్
- వేసవి జలాశయాలు సందర్శన

**కాకినాడ సిటీ,ఏప్రిల్ 14,(ప్రభాతవార్త) :** సమృద్ధిగా ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకుని నాణ్యమైన మంచినీటిని ప్రజలకు అందించేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్‌కుమార్ రవిరాల వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చే అరట్లకట్ట, సామర్లకోటలోని

- మిగతా 6లో..

# ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

అసమానతులను రూపుమాపిన మహనీయుడు అంబేద్కర్: ఎంపీ వంగా గీత

**కాకినాడ ఏప్రిల్ 14, ప్రభాత వార్త బ్యూరో :** అసమానతలను రూపుమాపి సమాజాన్ని సమానత దిశగా నడిపించిన మహనీయులు భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ అని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. శుక్రవారం డా. బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని ఇంద్రపాలెం వంతెన సమీపంలోని ఆయన విగ్రహానికి ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్, కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.మహేష్ కుమార్, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి

- తరువాయి 6లో..





## పోలీసుల పై మంత్రి విశ్వరూపం

- తగ్గేదేలేదన్న డిఎస్పీ మాధవరెడ్డి
- ఛలో అమలాపురం పిలుపు ఇస్తానంటూ పోలీసులకు విశ్వరూప్ హెచ్చరిక

**కోనసీమ బ్యూరో, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బైకు ర్యాలీలో సైలెన్సర్స్ తీసి తిరుగుతున్న నలుగురు యువకుల బడ్లు ను అమలాపురం పట్టణ పోలీస్ లు స్వాధీనం చేసుకోవడంతో మొదలయిన రగడ ఏకంగా మంత్రి పోలీస్ స్టేషన్ కు వచ్చేలా చేసింది. స్వాధీనం చేసుకున్న వెహికల్స్ ని వెంటనే విడిచి పెట్టాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ పరిణామాలకు

▶▶ తరువాయి 6లో..

## వైభవంగా పోతురాజు స్వామి ప్రధమ వార్షికోత్సవం

- ఘనంగా అన్న సమారాధన

**అమలాపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** అమలాపురం రూరల్ మండలం జనుపల్లె గ్రామం లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ పోతురాజు స్వామివారి ప్రథమ వార్షికోత్సవం వైభవముగా నిర్వహించారు. జనుపల్లె గ్రామ ప్రజలను, ఈ గ్రామం చేరి యున్న మిత్ర గ్రామ ప్రజలను నిత్యం కాపాడే రక్షణ దైవం గా కొలిచే , అందరి వాడుగా వేంచేసియున్న శ్రీ పోతురాజు స్వామి వారి ఆలయం ప్రధమ వార్షికోత్సవం వేడుకలు ఏప్రిల్ 14 శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కీర్తిశేషులు వట్టికూటి సోమన్న వారి జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యుల సంకల్పంతో నిర్మించిన ఈ ఆలయ పండితులు మేడిది వీరాస్వామి నాయుడు సిద్ధాంతి వారి ఆధ్వర్యంలో పోతురాజు స్వామి వారి వార్షికోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ముందుగా విఘ్నేశ్వరుని పూజతో ప్రారంభమై పంచామృత అభిషేకంలతో పూజ కార్యక్రమలు నిర్వహిం చారు. అనంతరం భారీ ఎత్తున స్వామి ప్రసాద అన్నసమారాధన నిర్వహించారు. వందలాది మంది భక్తులు పోతురాజు స్వామి వారి దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటి ఆత్మీయ స్వాగతం ఆహ్వానించడం పలువురిని ఆకట్టుకోవడం విశేషం.ఈ కార్యక్రమంలో వట్టికూటి సోమన్న వారి కుమారుడు వెంకట్రావు, మనవలు వట్టికూటి పెద్దకాపు, ఆదినారాయణ, నాగేశ్వరరావు, అబ్బు , సూర్యనారాయణ, గోవిందరావు, వెంకటేశ్వరరావు పెద్దలు గొల్లకోటి జగత్ ప్రభు, సుంకర ప్రసాద్, చింతపల్లి ప్రసాద్, గ్రామ సర్పంచ్ మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్132వ జయంతి వేడుకలు

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానాం ఏప్రిల్ 14,ప్రభాత వార్త:** రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్132వ జయంతి వేడుకలు శుక్రవారం యానాంలో ఘనంగా నిర్వహించారు.ప్రధానంగా స్థానిక పాత బస్టాండ్ లోని అంబేడ్కర్ సర్కిల్,అంబేడ్కర్ విజ్ఞానభవన్ లో గల అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పరిపాలనాధికారి మునుస్వామి,ఎస్పీ

▶▶ తరువాయి 6లో..



## వాడ వాడలా ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న పాఠంశెట్టి సూర్యచంద్ర, జన సైనికులు**



**గోకవరం ఏప్రిల్ 14ప్రభాత వార్త** : గోకవరం భారత రాజ్యాంగ సృష్టికర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు వాడవాడలా అత్యంత ఘనంగా నిర్వహించారు.. గోకవరంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ అంటరానితనాన్ని నిర్మూలిద్దాం,కులమతాలకతీతంగా పేదబడుగు బలహీనవర్గాల అభివృద్ధికి కృషిచేద్దాం, రాజ్యాంగనిర్మాత, స్ఫూర్తిప్రదాత, మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల్ని మనమందరం కలిసికట్టుగా సాధిద్దాం అని అక్కడి యువతకు దిశా నిర్దేశం చేశారు.. ఈ కార్యక్రమంలో పాటంశెట్టి వెంట గోకవరం మండల అధ్యక్షుడు ఉంగరాల మణిరత్నం, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి దోసపాటి సుబ్బారావు, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు నేతల నరేంద్ర, మాల మహానాడు నియోజకవర్గ ప్రెసిడెంట్ గోకవరం టౌన్ అధ్యక్షులు పదిలం మురళ మండలం మీడియా సెల్అధ్యక్షులు మహిపాల పాండురాజు మండల ప్రధాన కార్యదర్శి చల్లపల్లి ప్రసాద్, గోకవరం మండలం రైతు విభాగం అధ్యక్షుడు ప్రగడ ప్రభ, జన సైనికులు అంబటి శ్రీను, కరిబండిసాయి, ప్రగడ తిలక్ మరియు దళిత సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

## అంబెడ్కర్ ఆశయాలు ఆచరించడమే ఘన నివాళి

### : మంత్రి విశ్వరూప్

దేశానికి దశ దిశ చూపిన మహనీయుడు దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు. భారత్ జాతి గర్వించదగిన వ్యక్తిని, దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకునే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించి చురుకైన పాత్ర పోషించారన్నారు.విభిన్న సంస్కృతులు, ఆచారాలు గల భారతదేశం ఈనాటికి ప్రజాస్వా మ్యయుతంగా ఉండానికి అంబేద్కర్ దూర దృష్టిని ఆయన రచించిన రాజ్యాంగమే కారణమన్నారు.బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో సంపద కోసమో, అధికారం కోసమో కాకుండా స్వేచ్ఛ, సమానత్వం కోసం పారాడారన్నా రు. ఈ దేశ భవిష్యత్తుకు ఆయన ఆలోచనలు, అభిప్రాయాలు, నేటికి మూలాధారంగా నిలిచాయన్నారు. భారత రాజ్యాంగం యొక్క ముఖ్య వాస్తుశిల్పిగా పరిగణించ బడ్డారన్నారు. రాజ్యాంగంలోని అనేక చట్టాలలో అందరికి సమాన హక్కులు అనే ధృక్పధాన్ని పొందు పరిచారన్నారు. స్వయంకృషితో అత్యున్న త స్థానాన్ని అలంకరించిన మహ నీయుడన్నారు.శాసనమండలి సభ్యులు కుడిపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ ప్రపంచ రాజ్యాంగ చరిత్రను అవలోకించి అత్యుత్తమంగా రాజ్యాంగ చరిత్రను రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. దళితుల భవిష్యత్తుకు బాటలు వేసిన క్రాంతికిరణమన్నారు. అణగారిన దళితుల జీవితాలలో వెలుగులు నింపిన ప్రపంచ మేధావి, భారత రత్న,భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ పేరుగడించారన్నారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ అధ్యక్షుడు రెడ్డి సత్య నాగేంద్ర మణి చెల్లుబోయిన శ్రీనివాస్, పట్టణ జేసిఎస్ కన్వీనర్ ఈతకోట శ్రావణ్ ,డాక్టర్ పినిపే శ్రీకాంత్,నాయకులు రుద్రరాజు నానిరాజు, సంసాని బులినాని,చెల్లుబోయిన శ్రీనివాస్,వంటెద్దు వెంకన్నాయుడు, ఉండ్రు వెంకటేష్,నాగారపు వెంకటేశ్వరరావు, అబ్దుల్ ఖాధర్,జంగా బాబూరావు, డిబిలోక్ ,కొల్లాటి దుర్గాభాయి తదిరులు పాల్గొన్నారు.

## స్టోరేజ్ చెరువులను, రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపుకోవాలి

మంచినీటి నిల్వల చెరువులను పూర్తిస్థాయిలో నిలుపుకోవాలని లేనిపక్షంలో నడి వేసవిలో త్రాగునీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నమవుతాయని కావున అధికారులు తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ శుక్లా సూచించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికే మార్గదర్శకులు

### -మాజీ ఎంఎల్యే కొండబాబు

**కాకినాడ సిటీ,ఏప్రిల్ 14,(ప్రభాతవార్త)** : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత దేశానికి మార్గదర్శకులని మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు అన్నారు. అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా కొండబాబు బ్యాంకు పేట, నరసింహా రోడ్డు, రాగం పేట, శాంతినగర్ నందు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శాంతినగర్ లో నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు సికోటి అప్పలకొండ ఆధ్వర్యంలో వృద్ధులకు వస్త్రాలు, విద్యార్థులకు పుస్తకాలను కొండబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.జగన్నాధపురం నరసింహారెడ్డి నందు జై భీమ్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు పిల్లి శివకుమార్ ఆధ్వర్యంలో గల నిర్వహించిన కార్యక్రమంలో వనమాడి కొండబాబు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసే నివాళులర్పించి అనంతరం చిన్నారులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ దేశంలో వివక్షతకు గురి అవుతున్న మానవాళిని రక్షించటానికి మానవ రూపంలో జన్మించిన దైవాంశ సంభూతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన పోరాటాలతో దేశంలో అంటరాని తనాన్ని పారద్రోలి అన్నారు.



## ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

చంద్రకళాదీప్తి, దళిత సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేచి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ వంగాగీతా మాట్లాడుతూ భరత జాతి ముద్దు బిడ్డ డా. బీఆర్ అంబేద్కర్ అని.. ఏదో ఒక అంశానికే పరిమితం కాకుండా ఒకవైపు అసమానతలను తొలగించడానికి పోరాటం చేస్తూనే మరోవైపు ఉన్నత విద్యార్జన చేశారని పేర్కొన్నారు. ఆర్థిక, సామాజిక అసమానతలు తొలగడానికి విద్య ముఖ్యమని ఆయన గట్టిగా విశ్వసించారన్నారు. ఒక్క అట్టడుగు వర్గాల అభ్యున్నతికే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి, మహిళల అభివృద్ధికి, విద్యకు ఆయన కృషిచేశారన్నారు. జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ భారత రత్న డా. బీఆర్ అంబేద్కర్.. వివిధ దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిలోని మంచి అంశాలను పరిగణనలోకి తీసుకొని మన దేశానికి మహోన్నత రాజ్యాంగాన్ని అందించారని పేర్కొన్నారు. చదువు, విజ్ఞానం ద్వారా మనిషి ఎంత గొప్ప స్థాయికి వెళ్లొచ్చనే దానికి డా. బీఆర్ అంబేద్కర్ జీవితం గొప్ప ఉదాహరణ అని అన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ డా. బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సమయంలోనే జిల్లాకు కొత్త ఎస్పీగా రావడం చాలా సంతోషం కలిగిస్తోందన్నారు. సమానత కోసం ఆయన చేసిన కృషి చాలా గొప్పదన్నారు. కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారి అభివృద్ధికి ఎంతో కృషిచేసిన మహనీయులు డా. బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయినా ఇప్పటికీ కొన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. దీన్నిబట్టి 75 ఏళ్ల కిందట ఎలాంటి పరిస్థితులు ఉండేవో, వాటిని సరిదిద్దడానికి బీఆర్ అంబేద్కర్ ఎంత కష్టపడి ఉంటారో అర్థం చేసుకోవచ్చన్నారు. ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. సమాజంలోని అందరూ బాగుండాలనే తపనతో ఆయన కృషిచేశారన్నారు. కార్యక్రమంలో కాకినాడ సాంఘిక సంక్షేమ అధికారి జె.రంగలక్ష్మీదేవి, కాకినాడ ఆర్డీవో బీవీ రమణ, ఎస్పీ కార్పొరేషన్ ఈడీ డి.సునీత, సీపీవో పి.త్రినాథ్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నేతలు తదితరులు హాజరయ్యారు.

## దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి అంబేద్కర్

మొదటి పేజీ తరువాయి

**కాకినాడ రూరల్,ఏప్రిల్ 14, (ప్రభాతవార్త):** భారతదేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి, భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ డైరక్టర్,వైసిపి మహిళా విభాగం రీజనల్ కన్వీనర్ జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. స్థానిక 49 వార్డులో హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆర్మీ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132 జయింతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి అన్నవరం దేవాస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్,కర్రి భామిరెడ్డి,జమ్మలమడక నాగమణి ముఖ్య అతిధులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జమ్మలమడక మాట్లాడుతూ భారతదేశంలో కుల వివక్షత అంటరానితనం నిర్మూలనకు అంబేద్కర్ కృషి నిర్వచనీయమన్నారు.భారతదేశం కేవలం దళితులు,బడుగు బలహీనులకే కాకుండా ప్రతీ ఒక్కరూ సమానహక్కులు కల్గి ఉండాలనీ,మహిళలకు సైతం హక్కులు ఉన్నాయనీ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు.నేటి యువత అంబేద్కర్ ఆశయా సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నవసేన ట్రస్ట్ చైర్మెన్ ఫరాహ్ గ్లోబల్ హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్ అధినేత స్వరూప్, వై ఆర్జీ కేర్ ఈస్ట్ గోదావరి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రాజా, హెూప్ ఫర్ చేంజ్ అధినేత నాగేంద్ర,సేవాశక్తి క్లబ్ సెక్రటరీ రాకేష్, వాలంటీర్స్ సుధా ప్రియా, అను సన్నీ ,జయంత్,నవీన్, కృపావతి, విజయకుమార్,చందు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పై మంత్రి విశ్వరూపం

ముందు ఆసక్తికరమయిన అంశాలు చోటుచేసుకున్నాయి. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉదయం నుంచి కొంతమంది యువకులు వెహికల్స్ కు సైలెన్సుర్లు తీసివేసి హంగామ సృష్టించారు. కొద్దిసేపు చూసి చూడనట్టు వ్యవహరించిన పోలీసులు కొద్ది సేపటికి బళ్లను స్వాధీనం చేసుకోవడం మొదలుపెట్టారు. మంత్రి తనయుడు పినిపే శ్రీకాంత్ యూత్ కు చెందిన నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. దాంతో మంత్రి తనయుడు రంగంలోకి దిగారు. డీఎస్పీ కార్యాలయానికి చేరుకున్నారు ఆయనతోపాటు పలువురు అనుచరులు వెంట వచ్చారు. శ్రీకాంత్ ను లోపలికి అనుమతించిన పోలీసులు అనుచరులను గేట్ వద్ద నిలిపేశారు. అయితే ఈ విషయం లో అమలాపురం డిఎస్పి మాధవరెడ్డి శ్రీకాంత్ మధ్య కొంత వివాదం చోటుచేసుకుంది. స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిల్స్ ను వెంటనే వదిలేయాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. అయితే అందుకు డిఎస్పీ అంగీకరించలేదు. మొత్తం మీద సీ ఐ శేఖర్ రెడ్డి రాజీ ఫార్ములా లాగా గంట తరువాత వదులుతామని చెప్పడంతో విధిలేని పరిస్థితి లో శ్రీకాంత్ వెనుదిరిగారు. అయితే జరిగిన సంఘటనను శ్రీకాంత్ తండ్రి విశ్వరూప్ కు చెప్పారు. విజయవాడలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ముగించుకుని అమలాపురం వస్తున్న మంత్రి సరా సరి ఆగ్రహం గాఅమలాపురం పోలీస్ స్టేషన్ చేరుకున్నారు. గేట్ బయట వున్న దళిత యువకులు మంత్రిని చూడగానే రెట్టించిన ఉత్సాహంతో నినాదాలు చేశారు. మంత్రి వచ్చినట్లు తెలియగానే తన ఆఫీస్ నుంచి డిఎస్పీ మాధవ రెడ్డి బయటకు వచ్చి విషయాన్ని వివరించే ప్రయత్నం చేశారు. అప్పటికే ఆగ్రహం గా ఉన్న మంత్రి బళ్ళని వెంటనే విడిచి పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ దశలో ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్కా సంపత్ అగ్రహాంతో డిఎస్పీ తో వాగ్వివాదానికి దిగారు. పవన్, మహిషేబాబు పుట్టినరోజు వేడుకలకు సైలెన్సర్లు తీసి హంగామా చేసిన వారిపై చర్యలు ఉండవు అంబేద్కర్ జయంతి రోజు నీ నిబంధన లు వస్తాయా అంటూ ప్రశ్నించారు. అదే స్థాయిలో డిఎస్పి మాధవరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ విధంగా సైలెన్సులు తీసి తిరిగిన వెహికల్స్ ను గతంలోని సీజ్ చేసామని, కావాలంటే చూసుకోవాలని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్నాయని అన్నారు. దీంతో మంత్రి మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ గురించి నాకు తెలుసు. చలో అమలాపురానికి పిలుపుమంటావా, వందలాది మంది పోలీసులు ఉన్న ఏమీ చేయలేరంటూ బిగ్గరంగా కేకలు వేశారు. ఈ దశలో సీఐ శేఖర్ రెడ్డి తో పాటు పలువురు అధికారులు కల్పించుకుని వ్యవహారాన్ని సర్దుబాటు చేసారు. మోటార్ సైకిల్స్ ను స్వాధీనం చేసుకున్న వారికి అప్పగించడంతో మంత్రి పోలీస్ స్టేషన్ నుంచి వెను దిరిగారు. మంత్రి విశ్వరూపు స్వయంగా పోలీస్ స్టేషన్ రావడం పై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి..

## ఘనంగా అంబేద్కర్132వ జయంతి వేడుకలు

రఘునాయగం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ విజ్ఞాన భవనం వద్ద ఎమ్మెల్యే గొల్లపల్లి, పరిపాలన అధికారి మునుస్వామి లు బారీ కేకు కట్ చేశారు. అంబేద్కర్ ఎస్సీ,ఎస్టీ సంక్షేమ సంఘం,రాజ్యాంగ పరిరక్షణవేదిక తదితర సంఘాల నాయకులు, ప్రతినిధులు,బీజేపీ తదితర పార్టీల నాయకులు,ఆయా గ్రామాలకు చెందిన అంబేద్కర్ యువజన,మహిళాసంఘాల ప్రతినిధులు,యువకులు,మహిళలు తదితరులు సర్కిల్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పెండెం సూర్య ప్రకాష్, గిడ్ల చంద్రరావు తదితరులు పాల్గొన్నారు. గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు అంబేద్కర్ నగర్,రమాబాయినగర్,భీమ్ నగర్, ఆదిఆంధ్రపేట, ఫరంపేట, కనకాలపేట,దరియాలతిప్ప, వికాస్ నగర్,సిద్దార్థనగర్,దొమ్మేటిపేట గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు.

**సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు :** సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు, టాక్సీ వర్కర్స్ యూనియన్ సభ్యులు కలిసి అంబేద్కర్ జయంతి వేడుకలు స్థానిక టాక్సీ స్టాండ్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

## నాణ్యమైన నీరు అందించండి

సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్లను శుక్రవారం ఆయన వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి సందర్శించారు. అక్కడి వేసవి జలాశయాల్లో నీటి సామర్థ్యం ఎంత,ప్రస్తుతం ఎంత వరకు నీటిని నిల్వ చేశారు, ఇంకా ఎంత సమయం పడుతుంది,ఇందుకోసం తీసుకుంటున్న చర్యలేమిటి, అనే అంశాలను ఆరా తీశారు . వాటర్వర్క్స్ అధికారులకు పలు సూచనలు చేశారు. వేసవి జలాశయాల్లో ప్రధానమైన అరట్లకట్టలో ప్రస్తుత నీటి నిల్వసామర్థ్యం 6.5 మీటర్లు అని అధికారులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే చాలా వరకు నీటిని నిల్వ చేశామని, ఈ నెల 20వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో అరట్లకట్ట వేసవి జలాశయం నిండే అవకాశం ఉందని చెప్పారు. పంపింగ్ ద్వారా నీటిని తోడుతున్న విధానాన్ని, ఇతర అంశాలను, అందుబాటులో ఉన్న వనరులు, చేసిన ఏర్పాట్లను కమిషనర్కు వివరించారు.

**అధికారులతో సమీక్ష** : అరట్లకట్ట, సామర్లకోట వేసవి జలాశయాలను సందర్శించిన అనంతరం కమిషనర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో వాటర్వర్క్స్ అధికారులతో సమావేశమయ్యారు. వేసవిలో మంచినీటికి ఇబ్బందిలేకుండా తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఎటువంటి నీటి ఎద్దడి ఏర్పకుడా పూర్తిస్థాయిలో నీరందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎస్ఈ ఎం.వెంకట్రావు, వాటర్వర్క్స్ డిఈ ప్రభాకర్, ఏఈ రమేష్తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రా శబరిమలైలో ఘనంగా విషు పండగ

### అయ్యప్ప శరణు ఘోషతో మారు మ్రోగిన ఆలయ ప్రాంగణం



**శంఖవరం ఏప్రిల్14, ప్రభాతవార్త** : మండలం లోని సిద్ధివారిపాలెం లో ప్రముఖ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన ఆంధ్ర శబరిమలై లో కొలువై ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో కేరళ అయ్యప్ప మాదిరిగానే విషు పండుగ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విషు పండుగను పురస్కరించుకుని అయ్యప్ప స్వామి వారి ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి తెల్లవారుజాము నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి. ఆలయ ధర్మకర్త కుసుమంచి శ్రీనివాసరావు చేతులమీదుగా వివిధ రకాల పుష్పాలతో స్వామివారికి పుష్పాభిషేకం, మంచి ముత్యాల అభిషేకం చేసి ఉత్సవ మూర్తి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన మండపం క్రింద ఉంచి 18 మెట్ల ద్వారా తీసుకువచ్చి ఆలయ ప్రాంగణంలో గల కోనేటిలో వేద మంత్రోచ్చారణల మధ్య వివిధ రకాల పుష్పాలతో ఆలయ ధర్మకర్త కుటుంబ సభ్యులతో స్నానమాచరించి అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, హెూమాలు నిర్వహించి వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కలిగించారు.ఈ కార్యక్రమంలో యావన్మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధనలో పాల్గొని స్వామి వారి ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారిని కాకినాడ జిల్లా ఎడిషనల్ ఎస్పై బి సత్యనారాయణ దర్శించుకోగా ఆలయ మర్యాదలతో స్వాగతించి చైర్మన్ శ్రీనివాసరావు దుస్సాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రత్న డా బి ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్, గోకవరం బస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎంపి మార్గని భరత్ రామ్, కమిషనర్ దినేష్ కుమార్, డి ఆర్వో జీ. నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి భరత్ రామ్ మాట్లాడుతూ, డా బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు నిజమైన వారసుడుగా ఆయన ఆశయ స్ఫూర్తి తో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలనను అందించడం జరుగుతోందని అన్నారు. నేడు ప్రపంచంలో రెండే కులాలు ఉన్నాయని, ధనిక, పేదరికం అని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణానికి రాష్ట్రంలో అడుగులు వేయడం ద్వారా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతున్నట్లు తెలిపారు. కుల వివక్ష నేటికీ అక్కడక్కడ కొన్ని ప్రాంతాల్లో ఎదుర్కొంటున్నా, అంబేద్కర్ రచించిన రాజ్యాంగ వలన భారత దేశంలో మెరుగైన సమాజ పరిణామ క్రమంలో ముందుకు అడుగులు సాధ్యం అయ్యాయని పేర్కొన్నారు. గోకవరం బస్టాండ్ సెంటర్ ప్రస్తుతం ఉన్న విగ్రహం కంటే పెద్ద విగ్రహాన్ని లైటింగ్ తో ఏర్పాటు చేసి, ఈ సెంటర్ కి అంబేడ్కర్ సెంటర్ గా నామకరణం చెయ్యడం జరుగుతుందని భరత్ రామ్ అన్నారు. జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత సూచనలు మేరకు ఈ సెంటర్ ను అభివృద్ధి చేయనున్నట్లు ఎంపి తెలియచేశారు. మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ, నగరానికి ప్రత్యేక ఆకర్షణగా రానున్న రోజుల్లో అంబేడ్కర్ సెంటర్ అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఇందుకోసం రూ.60 లక్షలతో ప్రాజెక్ట్ సిద్ధం చేశామన్నారు. రాజ్యాంగ రచన స్ఫూర్తి తో పార్లమెంట్ భవనం పై అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసే విధానం లో ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు. ఈ సెంటర్ నుంచి పుష్కర్ ఘాట్ వరకు వెండర్ మార్కెటింగ్, సుందరి కరణ, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం విద్య యొక్క అవశ్యకత మేరకు ఉన్నత విద్యా వంతులుగా తీర్చి దిద్దుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జి. జనార్ధన రావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె యస్ జ్యోతి, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, ఎస్సీ ఎస్టీ నాయకులు కోరుకొండ చిరంజీవి , పాము బాబురావు వివిధ ఎస్సీ ఎస్టీ సంఘాల ప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ 132 జయంతి వేడుకలు



**కొత్తపేట ఏప్రిల్ 14, ప్రభాత వార్త** : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కొత్తపేట సెంటర్ లో ఉన్న అంబెడ్కర్ విగ్రహం వద్ద మండల బీజేపీ అధ్యక్షుడు పాలాటి మాధవ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ పాలూరి సత్యానందం విచ్చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సత్యానందం మాట్లాడుతూ కేంద్రం లోని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం అంబేద్కర్ పుట్టి, పెరిగిన చదివిన ప్రదేశాలను పంచారామాలు గా పూజిస్తూ గౌరవిస్తున్నారన్నారు. ఈ రోజు దేశ ప్రజలు అంతా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఒక మార్గదర్శి గా భావించి జీవిస్తున్నారు అని సత్యానందం అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ కోటిపల్లి దామోదర్,కాకినాడ పార్లమెంట్ జిల్లా యువ మోర్చా ఇంచార్జి పాలూరి జయ ప్రకాష్ నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి అన్యం సత్యనారాయణ, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు కుడిపూడి దావీదు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

**సఖినేటిపల్లి, ఏప్రిల్ 14,ప్రభాత వార్త:** రాజోలు నియోజకవర్గం వ్యాప్తంగా పలు గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పాల్గొని విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సఖినేటిపల్లి మండలపరిధిలోని కేశవదాసుపాలెం, శృంగవరపాడు, మూడుతూములు, సఖినేటిపల్లి లంకలలో రాపాక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాలకు ఆరాధ్యుడని పేర్కొన్నారు. అప్పనరాము నిలంక గ్రామంలో తూర్పులంక,మధ్య గ్రూపు,కొత్తలంక ప్రాంతాల్లో సంబరాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాలలో నెడ్కాప్ డైరెక్టర్ పాటి శివకుమార్,ఎంపిపి వీరా మల్లిఖార్జున రావు, కె యస్ ఎన్ రాజు,కుసుమ చంద్రశేఖర్,సర్పంచ్లు సుబ్బరాజు,లీలావతి,ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులు, పలు సంఘాల నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మామిడికుదురు.ఏప్రిల్14 ప్రభాతవార్త :** మామిడికుదురు మండలం లోని అన్ని గ్రామాల్లో వాడ వాడలా అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా స్థానిక సెంటర్లో ఉన్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి




టీడీపీ నాయకులు, మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ జెడ్పీ చైర్మన్ నామన రాంబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో... మండల పార్టీ అధ్యక్షుడు గెడ్డం వెంకటేశ్వరరావు,అప్పన రామకృష్ణ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, సొసైటీ అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్యకుమార్ పార్టీ నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన ఆధ్వర్యంలో...మండల పార్టీ అధ్యక్షుడు జాలెం శ్రీనివాసరాజా, పెనుమాల లక్ష్మి తదితర నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరితో పాటు ఉపాధ్యాయ సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## అర్ధరాత్రి చెలరేగిపోతున్న మట్టి మాఫియా

### సిమెంట్ రోడ్లు మట్టి రోడ్లుగా మారిపోతున్నాయంటూ గగ్గోలు పెడుతున్న ప్రజలు

**కాట్రేనికోన ఏప్రిల్ 14(ప్రభాతవార్త) :** కాట్రేనికోన మండలం మట్టి మాఫియా అడ్డగా మారింది అర్ధరాత్రి దాటిన తర్వాత మట్టి తరలింపులు జోరుగా సాగుతున్నాయి టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు



నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలించే క్రమంలో అది రోడ్లపై పడడంతో సిమెంట్ రోడ్డు మట్టి రోడ్డుగా మారిపోతుందని వాహనదారులుఅంటున్నారు. షాపులుదు మ్ముపడుతున్నాయని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. టిప్పర్లు వేగంగా వెళుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని నిద్ర పట్టడంలేదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ విషయమై స్థానిక అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న మట్టి తరలింపు ఆపకపోతే ధర్నా నిర్వహిస్తామని వీరు హెచ్చరించారు.కాట్రేనికోన లో పలుచోట్లవరిచేలు, కొబ్బరితోటలను లేఅవుట్ లు మార్చేస్తున్నారు.కందికుప్పలో ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కనే సుమారు ఎకరాఐదు సెంట్ల భూమి ని లేఅవుట్ చేసారు.మరో ఎకరా ఐదుసెంట్ల భూమి ని కప్పివేయటానికి సన్నహాలు జరుగుతున్నాయి.అమ్మకాలకు ప్లెక్సీ లు కూడా ఏర్పాటు చేసారు.కనీస పంచాయతీ అనుమతులు కూడా లేకపోయినప్పటికీ పంచాయతీ సిబ్బంది స్పందించకపోవడం.

## ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

**ముమ్మిడివరం ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** అయ్యప్ప స్వామి వారి జన్మదిన వేడుకలను ముమ్మిడివరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ



అర్చకులు పవన్ శర్మ ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు ప్రత్యేక పూజలు జరిపించారు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు అనంతరం ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో పెనుమత్స జగ్గప్పరాజు వేములవలస చిన్నారావు సిద్ధన రమణ సరిపెల్ల రామకృష్ణంరాజు కాజులూరి రామలింగేశ్వరరావు రామకృష్ణారావు సుంకర గంగ జాజి మణికంఠ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుపై వివాదం

- మొగళ్లమూరులో ఉద్రిక్తత

**అల్లవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** అల్లవరం మండలం మొగళ్లమూరు సెంటర్ వద్ద గురువారం రాత్రి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై వివాదం నెలకొంది. ఎటువంటి అనుమతి లేకుండా విగ్రహాన్ని ఏర్పాటు చేశారని కొందరు పోలీసులకు, పంచాయతీకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు పంచాయతీ సిబ్బంది ద్వారా శుక్రవారం విగ్రహాన్ని అక్కడి నుంచి తీయించివేశారు. దీంతో ఒక్కసారి దళిత వర్గాలు భగ్గుమన్నాయి. అంబేడ్కర్ జయంతి కోసం పెట్టిన విగ్రహాన్ని చెప్పాపెట్టకుండా తీయించడమేంటని వారు ఆందోళనకు దిగారు. దీంతో అమలాపురం ఎంపీ చింతా అనురాధ చొరవ తీసుకుని రెండు వర్గాల నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాలమహానాడు నాయకుడు నాతి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు గురించి ఎవ్వరి అనుమతులు అవసరం లేదంటూ జీవో చూపించారు. ఈనేపథ్యంలో మొత్తం మీద తీసివేసిన విగ్రహాన్ని మరళా పెట్టి అక్కడే జయంతి వేడుక జరుపుకునేలా చర్చలను ఓ కొలిక్కి తీసుకువచ్చారు. దీంతో విగ్రహాన్ని తొలగించిన చోటే



మరళా ఏర్పాటు చేసిన నాయకులు అక్కడే జయంతి వేడుక నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఇరువర్గాల నాయకులతో మరళా శనివారం సమావేశం నిర్వహించి తద్వారా విగ్రహ ఏర్పాటుగురించి నిర్ణయం తీసుకుంటామని అంతవరకు ఎటువంటి ఆందోళనలు చేపట్టమని ఇరువర్గాలు అల్లవరం ఎస్సై శ్రీను నాయక్కు ఎంపీ అనురాధ సమక్షంలో హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమనిగింది.

# అమలాపురంలో అంబరాన్నంటీన అంభేద్కర్ జయంతి వేడుకలు

**అమలాపురం టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 132 వ జయంతి సందర్భంగా అమలాపురం పట్టణంలో అంగ రంగ వైభవంగా అంబరాన్నంటాయి, ఈ సందర్భంగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ స్థానిక మద్దాల వారి పేటలో పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షులు సంసాని బులినాని,నాయకులు షేక ఖాదర్, వంటెద్దు వెంకన్నాయుడు , డి బి లోక్, జంగా బాబు రావు, ఇసకపట్ల రఘుబాబు, కె. రమణ, కందికట్ల రమణ ల , యువత ఆధ్వర్యంలో మంత్రి అంభేద్కర్ జయంతి వేడుకలు ప్రారంభించి ఘన నివాళులు అర్పించారు, మంత్రి గడియారం స్తంభం సెంటర్ లో వేదిక వద్ద అంభేద్కర్ జయంతి వేడుకలు ప్రారంభించి ఘన నివాళులు అర్పించారు, అలాగే తిరత్న బుద్ద విహార వద్ద మాజీ ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యరావు ఆధ్వర్యంలో అంభేద్కర్ మహనీయుని కు నివాళులు అర్పించారు. కొంకాపల్లి ఎత్తు రోడ్ వద్ద జనసేన నాయకులు శెట్టిబత్తుల రాజబాబు సారధ్యంలో అంభేద్కర్ మహనీయుని కు నివాళులు అర్పించారు, ఏపి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు జంగా గౌతమ్ నేతృత్వంలో అంభేద్కర్ మహనీయుడికి నివాళులు అర్పించారు. పట్టణ బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు వి. భాస్కర శాస్త్రి, నాయకులు మోకా వెంకట సుబ్బారావుల అధ్యక్షతన అంభేద్కర్ జయింతి కి ఘన నివాళులు



అర్పించారు, స్థానిక బండి వారి పేటలోను వైసిపి నాయకులు గొల్లపల్లి ప్రసాద్ అంభేద్కర్ జయంతి వేడుకలు ప్రారంభించి ఘన నివాళులు అర్పించారు, డా. బాబూ జగజ్జీవన్ రాం ఉద్యోగుల సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మడికి శ్రీ రాములు మాలమహానాడు రాష్ట్ర నాయకులు ఎం.ఎ.కె. భీమారావు , ఏరియా ఆసుపత్రిలో సూపరింటెంట్ అర్. శంకర్ రావు అధ్యక్షతన అంభేద్కర్ జయంతి వేడుకలు ప్రారంభించి ఘన నివాళులు అర్పించారు, గడియార స్తంభం సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేచి ఘనంగా నివాళులు అర్పించారు.

# దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు అంబేద్కర్

### టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు

**కొత్తపేట ఏప్రిల్ 14 ( ప్రభాతవార్త) :** దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు, మహోన్నతుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని కొత్తపేట బస్టాండ్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష వంటి వాటిని సువిశాల భారతదేశం నుండి తరిమికొట్టే విధంగా ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని సత్యానందరావు కోరారు. అలాగే మండలపరిధిలోని అవిడి, పలివెల, వాడపాలెం, వానపల్లి, గంటి తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘాలు, అభిమానులు, దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో మోర్త వేంకటేశ్వరరావు, నామాడి రాజేంద్ర ప్రసాద్ ఘనంగా నిర్వహించారు, అంబేద్కర్ విగ్రహాలను పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ముక్కంటి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మహేశ్వరరావు, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఎస్. మణికుమార్ లు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమాలలో కొత్తపేట సర్పంచ్ బూసి జయలక్ష్మి, కంఠం శెట్టి శ్రీనివాస్, ధరణాల రామకృష్ణ, మిద్దే ఆదినారాయణ, బీర ఇస్సాకు, నల్లా రమణ, ముద్రగడ సుబ్బారావు, బండి రాజు, కాశీ రాజు, నిమ్మకాయలు చిన్నయ్య నాయుడు, బూసి పెద్ద తదితరులు పాల్గొన్నారు.


# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

### రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు శివ

**శంకవరం ఏప్రిల్14, ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు సాధన కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న శివ అన్నారు. శంఖవరం మండలం కత్తిపూడి శంకవరం రోడ్డు కొల్లు ఫారం లో గల భి ఆర్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన వ్యక్తిగా డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ నిలిచిపోయారని, ప్రపంచంలోనే అత్యంత విలువైన రాజ్యాంగాన్ని భారత దేశానికి అందించిన వ్యక్తిగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నిలిచిపోయారన్నారు. వజ్ర కోట మాజీ సర్పంచ్ కీర్తి సుభాష్ మాట్లాడుతూ ప్రపంచంలో పది మంది మేధావులను తీసుకుంటే అందులో మొదటి వ్యక్తిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉంటారని అంతటి మహోన్నత వ్యక్తి భారతదేశంలో పుట్టడం భారత పౌరునిగా ఎంతో గర్వంగా ఉందన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా అందరూ కలిసి చేసుకోవాల్సిన పండుగ ఏదైనా ఉందంటే అది



అంబేద్కర్ జయంతి అన్నారు ప్రపంచంలోనే అత్యంత విజ్ఞానం, మేధావి శక్తి కలిగిన వ్యక్తిగా డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోయారన్నారు.. ఈ కార్యక్రమంలో , కంచ బోయిన శ్రీను, సాధనాలలక్ష్మి బాబు,గాబు కృష్ణ, అప్పారావు కొయ్య రమణ నక్క శీను కొయ్య విరస సత్యనారాయణ దేశి లంక వెంకటరమణ ఆలపు సత్యనారాయణ మాజీ సర్పంచ్ దువ్వాడ సాల్మన్ రాజు హరీష్ చక్రి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు



## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చెయ్యాలి

**అమలాపురం రూరల్, ఏప్రిల్ 14, (ప్రభాతవార్త):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చెయ్యాలని వన్నెచింతలపూడి పిఏసీఎస్ చైర్మన్ జంపన రమేష్ రాజు, ఎంపీటీసీ పరమట నాగమణి విష్ణుప్రసాద్ లు పిలుపునిచ్చారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి గ్రామ పరిధి స్తంభం గొయ్యి, ముంగండ వారిపేటలో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగానే యావత్ దేశ పరిపాలన సాగుతోందన్నారు. అటువంటి మహనీయుని ఆశయ సాధనకు అందరు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి, పి నాగేశ్వరరావు, మంగాదేవి, సత్యనారాయణ, నరేంద్ర, పి నాగరాజు, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.



## కాపుల వీధిలో ఘనంగా అంబేడ్కర్ జయంతి

**అల్లవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** సమానత్వం, సమ సమాజ స్థాపనకు తన రాజ్యంగం ద్వారా స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని ప్రసాదించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్, బీజేపీ నాయకుడు యాళ్ల దొరబాబు అన్నారు. అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామంలోని పిండివారి వీధి వద్ద భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని స్థానిక కాపు నాయకుడు పిండి మాచరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాచరయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఏఒక్క వర్గానికో నాయకుడు కాదని, దేశంలోని అందరి అభ్యున్నతికి పాటుపడిన మహామేధావి అన్నారు. కేవలం గ్రామాల్లో కేవలం దళితవర్గాలున్నచోట మాత్రమే అంబేద్కర్ మహనీయుని జయంతి జరపుకోవడం కాదని, ఆయన జయంతిని అన్ని వర్గాలు పండుగగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ కొనుకు బాపూజీ, రుద్రరాజు సీతబాబు, బొంతు సత్యనారాయణ, పెచ్చేట్టి వెంకటేశ్వరరావు, పిండి గణపయ్య, నల్లా రాము, పెమ్మాడి సాయి తదితరులు పాల్గొన్నారు.



## పవిత్ర రంజాన్ వేడుకల ప్రత్యేక ప్రార్ధనలు

**అమలాపురం టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో అమలాపురం పట్టణం మొల్ల ముస్తఫా మస్జిద్ లో మార్చి 24 నుండి ప్రారంభం అయిన తర్వాత ఈ రోజు నాల్గవ శుక్రవారం కావడంతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే రంజాన్ సందర్భంగా బీహార్ నుండి వచ్చిన ఆఫీస్ సద్దాం హుస్సేన్ రంజాన్ నెలలో ఖురాన్ పట్టిస్తారు, రోజు ఐదు పూటల నమాజు చేస్తామని వివరించారు. ఖురాన్, నమాజులు చదువుతారు తెల్లవారుజామున నాలుగు గంటలకి లేచి పలహారం పళ్ళు తీసుకొని ఆ రోజు సాయంత్రం 6:30 వరకు కటిక ఉపవాస చేస్తారు.ఈ రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం జకాత్ ఫిత్రా డబ్బుల్లో కొంత భాగం తీసి పేదలకు బట్టలు డబ్బులు పంచిపెడతారు.మొహమ్మద్ అమీర్ మహమ్మద్ ఆజం, మొహమ్మద్ బషీర్ ,మొహిద్దిన్, ఖాన్ ,లాల్ ,ఖాదరవల్లి ,అలీ షరీఫ్ ,షఫీ ,రాజేష్ పాల్గొన్నారు

## వాడవాడలా 132వ అంబేద్కర్ జయంతి వేడుకలు

**అయినవిల్లి, ఏప్రిల్ 14 ( ప్రభాత వార్త ) :** మండలంలోని వాడవాడలా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.మండల



కేంద్రమైన ముక్తేశ్వరం సెంటర్లో టిడిపి,జనసేన, వైసీపీ, వివిధ దళిత సంఘాల నాయకులు వేర్వేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు జోహార్లు అర్పించారు.అదేవిధంగా వీరవల్లిపాలెం, చింతనలంక,సిరిపల్లి , అయినవిల్లి, అయినవిల్లి లంక,తొత్తరమూడి తదితర గ్రామాలతో పాటు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి పండు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ముమ్మిడివరం ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి దశ దిశ నిర్దేశించిన మహెూన్నత వ్యక్తిని ఆయన ఒక జాతికి నాయకుడు కాదని యావత్ జాతికి నాయకుడని ప్రపంచ మేధావిగా కొన్ని యాడ పడుతున్న మహెూన్నత వ్యక్తిని పలువురు వక్తలు పేర్కొన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ముమ్మిడివరం మండలంలో వివిధ రాజకీయ పార్టీలు ఉద్యోగ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ లా ఆధ్వర్యంలో నగర పంచాయతీ పోలమ్మ చెరువు గట్టున జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమంలో కమిషనర్ జి లోవరాజు జడ్పిటిసి కుడుపూడి శంకర్రావు బొంతు సత్య శ్రీనివాస్ కాశి బాలమునికుమారి వేగిరవుతూ రాజబాబు జగతా బాబ్జి రెడ్డి హేమ సుందరి వేటుకూరు బోసురాజులతోపాటు పలువురు పాల్గొన్నారు అలాగే టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు గంటి హరీష్ మాధుర్ గుత్తులు సాయి చెల్లి అశోక్ గొల్ల కోటి దొరబాబు పొద్దోకు నారాయణరావు అద్దాని శ్రీనివాసరావు దొమ్మేటి రమణ కుమార్ మెండి కమలతో పాటు పలువురు పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు అలాగే జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు పితాని బాలకృష్ణ పార్టీ కార్యాలయం కాశి వాని తూము పల్లవారిపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గుద్దటి జమ్మి తాళ్లూరి ప్రసాద్ గిడ్డి రత్న శ్రీ గొల్ల కోటి వెంకన్న బాబు లతోపాటు పలువురు పాల్గొన్నారు అలాగే షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మట్ట శ్రీనివాసరావు ఎం ఆశీర్వాదం కాశి వెంకటాచార్య పాము ఆనందరావు కాశి జగజీవన్ రామ్ పలువురు పాల్గొని నివాళులర్పించారు



## వెంకటేశ్వర డిగ్రీ కాలేజీలో ఘనంగా అంభేడ్కర్ జయంతి వేడుకలు

**అమలాపురం టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** స్థానిక ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాలలో భారత రత్న డా.బాబా సాహెబ్ బి అర్ అంభేడ్కర్ 132 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ కె.వి.అర్.ఎన్ నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన అంభేడ్కర్ జయంతి వేడుకలో ఆ మహనీయుని చిత్ర పటానికి పూల మాలలుతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని ప్రపంచంలో లోనే అతున్యత మైన రాజ్యాంగాన్ని నిర్మించారని.ఆయన సేవలకు భారత ప్రభుత్వం భారత రత్న బిరుదును ఇచ్చి గౌరవించదని అన్నారు. ఈ కార్యక్రమంలోకళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.వి.అర్.ఎన్.నరసింహా రావు, ప్రిన్సిపాల్ మనోహర్,ఆంధ్ర సేవారత్న కరాటం ప్రవీణ్,కె.శ్రావణ్ దిలీప్,యాలంగి వరప్రసాద్, వెంకటేష్,డా.హేమావిజిత, సంసాన్, శ్రీనివాస్,రోషిని, అనురాధ, స్నేహిత,రత్న, కవిత, సత్య,వై.బి.ఎల్ తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### వాడవాడలా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గండేపల్లి ఏప్రిల్ 14 (ప్రభాతవార్త) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ చలగళ్ళ దొరబాబు, జెడ్పిటిసి సభ్యురాలు పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు గండేపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో వాడవాడలా, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, పంచాయతీ కార్యాలయాల వద్ద ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ దొరబాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఎన్.టీ రాజాపురంలో సర్పంచ్ బిక్కిన దేవి దుర్గాభవాని గంగాధర్, జడ్పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, సెక్రటరీ తరంగిణి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి ఎస్ఐ వై గణేష్ కుమార్, జాస్తి వసంత్,పరిమి వెంకటేశ్వరరావు,పరిమి గోవిందరాజు, సుంకువల్లి రమేష్ చిన్నోడు తదితరులు పాల్గొన్నారు.



## పలివెల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**సీతానగరం ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ నాయకులు జిల్లా కార్యదర్శి పలివెల వీరబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సీతానగరం బస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కత్తిరించి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీగా సింగవరం తరలివెళ్లారు. బాదంచెట్టు కోలనీ వద్ద పలివెల వీరబాబు ఆర్థిక సహకారంతో పునర్నిర్మించిన అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి కేక్ కత్తిరించి ఘనంగా నిర్వహించారు. పలివెల మాట్లాడుతూ దేశంలో అందరూ సమానంగా జీవించాలని స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలనే ఉద్దేశంతో రాజ్యాంగం రచించిన మహా మేధావి అంబేద్కర్ అని ఆయన 132వ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలు కొనసాగించడానికి అంబేద్కర్ జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దే నాగరాజు, నందమూరి చిట్టిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్నానానికి దిగి ముగ్గురు యువకులు గల్లంతు..

### కె.గంగవరం మండలంలో తీవ్ర విషాదం

**రాజమహేంద్రవరం బ్యూరో, ఏప్రిల్ 14, ప్రభాత వార్త:** అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం మండలం కుళ్ళ గ్రామంలో గోదావరిలో స్నానానికి దిగి ముగ్గురు యువకులు గల్లంతు. శుక్రవారం కాకినాడ జిల్లా వేళంగి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పితాని రాజేష్ (25), కొప్పిశెట్టి సాయి(22) పామర్రు గ్రామానికి చెందిన యువకుడు మట్టపర్తి ఆనంద్(26) గోదావరి నది ఒడ్డున పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకున్నారు. అనంతరం గోదావరి స్నానాలకి దిగగా ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. వారి ఆచూకీ కోసం గాలించిన లభ్యం కాలేదు. చేతికంది వచ్చిన ముగ్గురు కుమారులు గోదావరి లో గల్లంతవ్వడంతో వారి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

## ప్రశాంతత కావాలా...నీది.. నాది భావన వదిలేయండి

### ఓంశాంతి ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ సూరజ్ భాయ్



**అమలాపురం,ఏప్రిల్14,ప్రభాతవార్త :** ధ్యానం మనిషిని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి, అజ్ఞానం నుండి ఆత్మజ్ఞానం వైపుకీ నడిపిస్తుందని, ఒత్తిడిని జయించాలంటే నిరంతర యోగాబ్యాసం అవసరమని బ్రహ్మకుమారీస్ ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ బికె.సూరజ్ భాయ్ ఉద్బోధించారు. ప్రశాంతంగా ఉండాలంటే నీది,నాది అనే భావన ముందుగా విడనాడాలని తద్వారా యోగాబ్యాసం సాధ్యమవుతుందని సూరజ్ భాయి వివరించారు.ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం అమలాపురం ఓంశాంతి కేంద్రం ఆధ్వర్యంలో మెడిటేషన్ రిట్రీట్ సెంటర్ నందు మూడు రోజుల పాటు యోగభట్టీ కార్యక్రమం శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది.ఈ కార్యకమానికి మౌంట్ అబూ నుండి ప్రత్యేకంగా విచ్చేసిన ఎమినెంట్ ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్,సీనియర్ రాజయోగా మెడిటేషన్ టీచర్ రాజయోగి తపస్వి బి.కె.సూరజ్ భాయ్ నేతృత్వంలో ధ్యాన శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.సంపూర్ణత కోసం సూక్ష్మ పరివర్తనా భట్టీ పేరుతో జరుగుతున్న ఈ భట్టీలో వేలాదిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని బ్రహ్మకుమారీస్ సభ్యులు పాల్గొన్నారు.మూడు రోజుల పాటు జరగనున్న భట్టీని శుక్రవారం పట్టణ ప్రముఖులతో కలిసి సూరజ్ భాయి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం సూరజ్ భాయ్ సభికులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ మానసిక ప్రశాంతత కోసం,ధ్యానం ఒక నిరంతర యోగం అని, ప్రతిఒక్కరు రాజ యోగ మెడిటేషన్ ద్వారా స్వాంతన పొందాలని సూచించారు.ఓంశాంతి కేంద్రం కోనసీమ ఇంచార్జి బి.కె.శ్రీదేవి సారథ్యంలో జరుగుతున్నఈ యోగ భట్టీలో మౌంట్ అబూ ప్రధాన కేంద్రం నుండి విచ్చేసిన రాజయోగిలు బి.కె.గీతా బెహిన్జీ,బి.కె.సందీప్ భాయిజీ,బి.కె.అమిత్ భాయిజీ, లతో పాటు జిల్లా ఇంఛార్జులు బి.కె.అన్నపూర్ణ, బి.కె.శివలీల,బి.కె.మనీషా,జిల్లా బ్రహ్మ కుమారీస్ ఇంచార్జి బి.కె.రజని,బి.కె.శ్రీదేవి, బి.కె.మీరా, బి.కె.స్వరూప తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ, ఐ.ఎం.ఏ.అధ్యక్షుడు డాక్టర్ మూర్తి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి అంబేద్కర్..

### • డిసిపి సత్తిబాబు



**అమలాపురం,ఏప్రిల్14,ప్రభాతవార్త :** ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత, మానవతావాది,స్వేచ్ఛ సమానత్వ స్థాపన కోసం పాటుపడిన సామాజిక విప్లవకారుడు అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలని విజయవాడ డిసిపి మోకా సత్తిబాబు అన్నారు. చల్లపల్లి పంచాయితీ జగ్గరాజుపేటలో వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ నిలువెత్తు శిలా విగ్రహాన్ని శుక్రవారం డిసిపి సత్తిబాబు ఆవిష్కరించి మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం రమణారావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో డిసిపి సత్తిబాబు మాట్లాడుతూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమన్న అంబేద్కర్ ఆలోచన విధానంతో ప్రతి ఒక్కరూ విద్యకున్న విలువలను గుర్తించి తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా చదివించి జ్ఞానవంతులుగా చేసి అభివృద్ధి సాధించాలని అప్పుడే అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చిన వారమవుతామని అన్నారు.సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశించిన ఆశయాలు నెరవారాలంటే ప్రతి ఒక్కరూ విద్యావంతులై అభివృద్ధి సాధించాలన్నారు. ఈ సందర్భంగా పుట్టినరోజు కేక్ ను డిసిపి సత్తిబాబు,మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు,సర్పంచ్ ఇసుకపట్ల జయమణి, రమణారావు లు కట్ చేశారు.ముఖ్యఅతిథిగా హాజరైన డిసిపి సత్తిబాబును రమణారావు దుశ్శాలువా కప్పి గజమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.అలాగే కార్యక్రమానికి హాజరైన దళిత నాయకులను కూడా రమణారావు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈకార్యక్రమంలో దళిత నాయకులు జంగా బాబురావు,ఇసుకపట్ల రఘుబాబు,గెడ్డం సురేష్ బాబు, పచ్చిమాల బాబ్జి,ఎంకె భీమారావు,అయితాబత్తుల వెంకట కృష్ణారావు,బొంతు బాలరాజు,మెండి రమేష్ బాబు, రేవు తిరుపతిరావు,కుంచే బాబులు,నందిక శ్రీనివాసరావు,దేవరపల్లి శాంతి కుమార్,పాలమూరి మోహన్ బాబు,అయితాబత్తుల సుభాషిని, పుణ్యమంతుల రజిని తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం ఇవ్వకుండా అవమానిస్తున్నారు

**అల్లవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** గ్రామ మొదటి పౌరురాలిన్కెన తనకు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఏవీ చెప్పడం లేదని అల్లవరం మండలం గోడితిప్ప గ్రామ సర్పంచ్ చిట్నీడి శ్రీదేవి ఆరోపించారు. గ్రామంలో గెయిల్ ఇండియా సమకూర్చిన సోలార్ విద్యుద్దీపాలు ఏర్పాటు చేసినట్లు కనీసం తనకు తెలియదని, తమ ప్రాంతంలో లైట్లు వేయలేదని కొందరు గ్రామస్తులు తన దృష్టికి తీసుకువచ్చేవరకు ఈ విషయం తెలియలేదన్నారు. గ్రామ సర్పంచ్‌గా ఉన్న తనకు కనీస సమాచారం ఇవ్వకపోవడం తనను అవమానించినట్లేనని దీనిపై అధికారులు చొరవతీసుకుని సర్పంచ్‌కు, గ్రామపాలక వర్గానికి ప్రాధాన్యతనివ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన బాట పడతామన్నారు.

## సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్లు నియామకం

**అంబాజీపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** మండలంలోని నాలుగు సొసైటీలకు సంబంధించి నూతన చైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు వచ్చినట్లు ఆయా సొసైటీల సీఈఓలు శుక్రవారం తెలిపారు. అంబాజీపేట సొసైటీ అధ్యక్షుడిగా దొమ్మేటి సత్యమోహన్, పుల్లేటికుర్రు సొసైటీ అధ్యక్షుడుగా నందుల ఆదినారాయణ, చిరతపూడి సొసైటీ అధ్యక్షుడిగా బొంతు శ్రీనివాస్, గంగలకుర్రు సొసైటీ అధ్యక్షుడిగా మట్టపర్తి చంద్రశేఖర్లను నియమిస్తూ అగ్రికల్చర్ కార్పోరేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు. గంగలకుర్రు సోసైటీ వద్ద సర్పంచ్లు దొంగ నాగేశ్వరరావు, కాండ్రేగుల శ్రీనివాసరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎం.ఎం.శెట్టి, రాయుడు షన్ముఖ్, విత్తనాల శేఖర్, మట్టపర్తి నాగరాజు తదితరులు చంద్రశేఖర్ ను ఘనంగా సత్కరించారు. నందుల ఆదినారాయణ, దొమ్మేటి సత్యమోహన్, బొంతు శ్రీనివాస్ లకు వివిధ పార్టీల నాయకులు, రైతులు అభినందనలు తెలిపారు.



## వాడవాడలా ఘనంగా అంబేద్కర్ జయంతి

**రౌతులపూడి, ఏప్రిల్ 14( ప్రభాతవార్త ):** మండలంలో వాడవాడలా అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు మండల, గ్రామస్థాయి నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా బాణ సంచాలతో భారీ స్థాయిలో అంబేద్కర్ చిత్రపటాలు, జెండాలతో ఊరేగించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ ఎం గోవిందు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎంపీపీ రాజ్యలక్ష్మి, జడ్పిటిసి చిన్న దివాణం, సర్పంచ్ కటారి అర్జమ్మ, ఉప సర్పంచ్ భాస్కర బాబు, ఏపీవో చిన్నబాబు, కార్యాలయ సిబ్బంది పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మండల టిడిపి శ్రేణులు ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో డా.బి. ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**కోరుకొండ ఏప్రిల్ 14 (ప్రభాతవార్త) :** దాదాసాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకొని కోరుకొండ మండల ప్రధాన కేంద్రంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని వేడుకగా నిర్వహించారు. తొలుతగా అంబేద్కర్ చిత్ర పటానికి నా సేన కోసం నా వంతు ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి,పూలదండలు వేసిపుష్పాంజలి ఘటించారు. ఆయనను కొంతసేపు స్మరించుకుంటూ అణగారిన ప్రజల పట్ల అస్పృశ్యత,అంట రానితనం, నిర్మూలనకు ఆయన బోధించిన వచనములో నీ కోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు,అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు,అనే మాటలను మననం చేసుకుంటూ శాంతిమూర్తి బాబాసాహెబ్ అంబేద్కర్ కిఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు కొత్తపల్లి రఘు, మన్యం శ్రీను, బదిరెడ్డి దొర, మిరియాల సాయి, నాతిపాం దొరబాబు, అడ్డాల దొరబాబు, సుంకర బాబ్జి, తోట అనిల్ వాసు, దేనెడి మణికంఠ స్వామి (డి ఎం ఎస్)మొక్కపాటి గోపాలం, నల్లమోలు సోమరాజు, నాతిపాం పద్మారావు, ఎడవెల్లి కలవ సుందర్రావు, నాతిపాం రాజు, నాతిపాం తేజ, జనసైనికులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో డా. బి.ఆర్. అంబేద్కర్ భవనం ప్రారంభం



**మామిడికుదురు.ఏప్రిల్14 ప్రభాతవార్త :** మామిడి కుదురు మండలం నగరం గ్రామంలో బి.ఎస్.మూర్తి రోడ్ లో సుమారు 40 లక్షలతో నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు శుక్రవారం ప్రారంభించారు.తొలుత అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ చేశారు. అనంతరం మాజీ కేంద్రమంత్రి బి.ఎస్. మూర్తి, మాజీ శాసనసభ్యులు నీతిపూడి గణపతి రావు ల విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం చైతన్య నగర్ కాలేపు వారి పేటలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలోనగరం మాజీ సర్పంచ్ నీతిపూడి గణేష్ బాబు, కొండేటి వికాస్ బాబు,స్టాలిన్ బాబు,రాజన్, నీతిపూడి చందర్రావు, ఎంపిపి కుసుమ వనజకుమారి, ఉప సర్పంచ్ అన్వర్ తాహెర్ హుస్సేన్,ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఆపద వస్తే కాపాడ్డానికి ముందుంటారు..



మార్చ్‌ఫాస్ట్.. డ్రిల్, యోగా అన్నింట్లోనూ ఆరితేరారు! ఆపద వస్తే కాపాడ్డానికి ముందుంటారు. ప్రాణాలమీదకు వస్తే సిపిఆర్ అందించి దేవుళ్ల అవుతారు. ఇవన్నీ విని వీళ్ల ఏ పోలీసులో అయ్యుంటారులే అనుకొంటే పొరపాటు.

వీళ్లంతా ప్రభుత్వ ఆధ్వర్యంలో మొదటిసారి సెక్యూరిటీ గార్డ్ శిక్షణ తీసుకుంటున్న 32 మంది మహిళలు.

ఇద్దరు చంటిపిల్లలు మామగారికి పక్షవాతం. భర్త లైన్‌మెన్. ఇల్లు, ఆసుపత్రి ఖర్చులు. కుటుంబమంతా ఒకరి జీతంమీదే ఆధారపడాలి. తనకేమో బిటెక్ మధ్యలోనే ఆగిపోయింది. దీంతో ఎవరూ ఉద్యోగం ఇవ్వలేదు. ప్రవళిక పరిస్థితి ఇది. మల్లేశ్వరిది ఇంకో కథ! భర్త కిడ్నీ సమస్యలతో చనిపోయాడు. అతనికి సేవలు చేసి, ఆమె ఆరోగ్యమూ క్షీణించింది. అత్తింటివాళ్లు ఆదరించలేదు. దీంతో పుట్టింటికి చేరింది. ఇంటర్ కూడా పూర్తికాలేదు. కానీ ఎంత కష్టమైనా ఎవరి పైనా ఆధారపడొద్దన్నది ఆమె లక్ష్యం! అక్కడున్న 32 మంది అమ్మాయిలవీ ఇలాంటి కథలే.

**పెళ్లైన వారికీ...** పెద్ద చదువులు చదివిన వాళ్లకే అవకాశాలు అంతంత మాత్రం. మరి చదువు పూర్తిచేయని వాళ్ల పరిస్థితేంటి? ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలవారికి అవకాశాలు తక్కువ. ఇలాంటివారికి చేయూతనివ్వడానికి కేంద్రం దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ గ్రామీణ కౌసల్య యోజన పథకం కింద శిక్షణ అందిస్తోంది. ఈ ఏడాది పైలట్ ప్రాజెక్టు కింద మహిళలకూ సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ విభాగంలో శిక్షణ ఇవ్వాలనుకుంది. తెలంగాణలో పైలట్ ప్రాజెక్టు కింద మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి జిల్లాల వారికి అవకాశం కల్పించారు. అలా సంగారెడ్డిలోని దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రంలో ఈ జనవరి నుంచి శిక్షణ ప్రారంభమైంది 32 మంది మహిళలు ఇందులో చేరారు.

వారిలో 14 మంది వివాహితులు.

**ఈపిఎఫ్ ఇస్తారు...** 'శిక్షణలో భాగంగా మార్చ్‌ఫాస్ట్, డ్రిల్, వ్యాయామాలుంటాయి. గ్రామీణ యువతులు. పోషకాహార లోపంతో త్వరగా అలసిపోయేవారు. సెక్యూరిటీ విభాగమంటే దృఢంగా ఉండాలిగా! అందుకే పోషకాహారాన్ని అందిస్తున్నాం. కొందరికి చిన్న పిల్లలున్నారు. వాళ్లని విడిచి ఉండలేకపోతోంటే వెంట తెచ్చుకునే వీలు కల్పించాం. వాళ్లు మానసికంగా నిబ్బరంగా ఉండటమూ ప్రధానమే. అందుకే యోగానీ నేర్పిస్తున్నాం. ఇప్పటికే రెండు నెలల శిక్షణ పూర్తైంది. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5.30 వరకు శిక్షణ ఉంటుంది. వారాంతాల్లో ఇంటికి వెళ్లే అవకాశం కల్పించాం. ఉద్యోగం తప్పక చేయాలన్న నిబంధన ముందే పెట్టాం. నగరం చుట్టుపక్కల ఊళ్లలో ఎక్కడ పనిచేయగలరన్నదీ వాళ్లనే ఎంచుకోమన్నాం. రూ.10-12వేల జీతంతోపాటు ఈపిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలూ ఉంటాయి. అని చెబుతున్నారు మహిళా శిశు వికాస కేంద్రం మేనేజర్ సుగుణ. ఈ 32 మందిదీ ఒకే లక్ష్యం! తమ కాళ్లపూ తాము నిలవాలని! ఈ శిక్షణతో మిగతావాళ్లకు స్ఫూర్తిగా నిలవాలని. ఆల్ దబెస్ట్ చెబుదామా మరి!

**ఆపదొస్తే ముందుంటారు....** ఇంటర్ పాసై 18-35 వయసులోపు వారిని, పేద కుటుంబాల మహిళలను ఈ శిక్షణకు ఎంపిక చేశారు. మూణ్నెళ్ల నివాసం, ఆహారం, యూనిఫాం వంటి వసతులన్నీ కల్పించి, వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తారు. సెక్యూరిటీ గార్డు సూపర్ వైజర్ బాధ్యతలు, ఆపదవేళ స్పందించేలా, అగ్ని ప్రమాదాలు వంటివి జరిగినప్పుడు పరిస్థితిని అదుపు చేయడం, ప్రజల్ని రక్షించడం, ఎవరైనా అనారోగ్యం పాలైతే ఫస్ట్ ఎయిడ్ చేయడం, సిపిఆర్ వంటివి నేర్పిస్తున్నారు. తొక్కిసలాటలు, యాక్సిడెంట్ల సమయంలో స్పందించడం వంటివాటితోపాటు సాఫ్ట్‌స్కిల్స్‌నీ నేర్పిస్తున్నారు. ❑

# ఈ కాలంలో తక్షణ శక్తినిస్తుంది !



మండే ఎండల్లో ఓ గ్లాసు చల్లని చెరకు రసం తాగితే హాయిగా అనిపిస్తుంది. క్షణాల్లో శరీరం ఉత్తేజిత మవుతుంది. ఇందులోని చక్కెరలు, పోషక ఖనిజాలే అందుకు కారణం. చెరకు రసం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు.

- చెరకులో పిండి పదార్థాలు, మాంసకృత్తులతోపాటు పొటాషియం, జింక్ ఫాస్ఫరస్, క్యాల్షియం, ఐరన్ లాంటి ఖనిజాలుంటాయి. విటమిన్-ఎ, బి,సి కూడా ఎక్కువే.
- ఇది అలసట, నిస్సత్తువను తగ్గించి తక్షణ శక్తిని అందిస్తుంది. శరీరాన్ని రీహైడ్రేట్ చేస్తుంది.
- దీనిలోని ఖనిజాలు దంతాలు, ఎముకలకు బలాన్నిస్తాయి.
- మలబద్ధకాన్ని పారదోలుతుంది.
- క్రమం తప్పకుండా తాగితే రోగనిరోధకత పెరుగుతుంది.
- దీంట్లోని ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర ఫెనోలిక్ సమ్మేళనాలు వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకుంటాయి.
- పీచు సమృద్ధిగా ఉంటుంది. దీన్ని తాగిన వెంటనే పొట్ట నిండిన భావన కలిగి ఆకలి వేయదు. బరువు తగ్గాలనుకునే వారికి చక్కని ఎంపిక. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
- నోటి దుర్వాసనను తగ్గించి దంతసమస్యలను నిర్మూలిస్తుంది.
- శరీరంలో ప్రొటీన్ స్థాయులను పెంచుతుంది. అలాగే మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.
- కామెర్లు వచ్చినవారికి ఈ రసం మేలు చేస్తుందంటారు కాలేయం పనితీరును మెరుగుపరచి అనారోగ్యానికి కారణమైన పదార్థాలను బయటకు పంపుతుంది. ❑

# ఆధునిక పైథానీ డిజైన్స్

మరాఠీ పెళ్లిళ్లలో సంప్రదాయంగా మెరిసిపోయే పైథానీ ఉత్తరదక్షిణాలు తేడాలేకుండా ఆ సేతు హిమాచలం సందడి చేస్తోంది. చీరలతో పాటూ ఆధునిక దుస్తుల డిజైన్లపైనా అందంగా అమరిపోతోంది. చీరలూ, దుపట్టాలూ, బ్లవుజులూ, పిల్లల పట్టు పరికిణీలూ.. ఇలా ఒకటేమిటి అన్నీ ఆకట్టుకుంటున్నాయి. ముదురు రంగు వస్త్రాలపై జిగేల్‌మనే మెరుపులతో ఆకట్టుకునే ఈ నేత పనితనంలో చిలుకలూ, నెమళ్లూ, పూలతలదే హంగు అంతా బాగున్నాయి కదూ!









**చెలి చిట్కా**



బత్తాయిలు, నిమ్మకాయల్ని పదినిమిషాలు వేడినీటిలో ఉంచితే రసం ఎక్కువగా వస్తుంది

**ఆరోగ్య భాగ్యం**

# ల్యూకేమియా-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**కారణాలు** : సరైన కారణాలు తెలియవు. కొన్ని రకాల వైరస్ ఇన్ఫెక్షన్స్, రేడియేషన్, బెంజీన్, ఎరువుల మందులు, రసాయంనాలు డ్రగ్స్, క్లైయిన్ ఫెల్టర్ సిండ్రోమ్, న్యూరోఫైబ్రోమాటోసిస్, బ్లూమ్ సిండ్రోమ్ డౌన్స్, సిండ్రోమ్ వంటి జన్యు పరమైన వ్యాధులున్న పిల్లలు, వారసత్వం, మంగో జాతి పిల్లల్లో, ఆటోఇమ్యూన్ వ్యాధులు, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ చేసుకున్న తర్వాత కూడా ల్యూకేమియా కారణాలుగా చెప్పవచ్చు.

**వ్యాధి లక్షణాలు :** మొదట్లో సాధారణ లక్షణాలే కన్పిస్తాయి. తరుచు బాక్టీరియల్, వైరస్ ఇన్ఫెక్షన్స్, అంటువ్యాధులు రావడం, తరుచు నోటిపూత, చలి, జ్వరం, అలసట, బలహీనత, కిడ్నీ కాలేయం లేదా స్లీన్ వాపు, గజ్జిలో, మెడలోని లింఫ్ గ్రంథుల వాపు, తేలికగా రక్తస్రావం లేదా గాయాలు కావడం, తరు ముక్కు నుండి రక్త స్రావం, చర్మంపై చిన్న చిన్న ఎరుపు మచ్చలు (పెటికె), రాత్రిళ్ళు అధిక చెమటలు, ఎముకల నొప్పులు, పిల్లలు రక్తహీనతతో పాలిపోయి, వీక్‌గా ఉంటారు. కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, ఛాతీనొప్పి, ఆయాసం, దగ్గు, జలుబు, తలనొప్పి, చూపు తగ్గడం, ఫిట్స్, శరీరం వాపులు, రాషెస్, వాంతులు, చిగుళ్ళ వాపు వంటి వ్యాధి లక్షణాలుంటాయి.

**రిస్క్:** రేడియేషన్‌కి గురైన పిల్లలు, జెనిటిక్ వ్యాధులున్న వారు, వంశంలో ఎవరికూనా ఉన్నా, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న, సిగరెట్స్ త్రాగే పేరంట్స్ ఉన్న పిల్లల్లో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ వ్యాధిదారులు, ఎమోషనల్ ప్రాబ్లమ్స్, రక్తస్రావాలు, కేన్సర్స్, క్రానిక్ ల్యూకేమియా, కాటరాక్ట్, చెవుడు, ఎముకలు బోలువారడం (ఆస్టియోఫోరోసిస్), మాటలు సరిగా రాకపోవడం, ఎదుగుదల లోపాలు, ఇన్ఫెక్షన్స్ తరుచుగా, తీవ్రంగా రావడం, వంధ్యత్వం, మరణం వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**వ్యాధి నిర్ధారణ:** బోన్‌మారో, లింఫ్‌నోడ్ ఆస్పిరేషన్ బయాప్సీ లంబార్ పంచ్చర్, ఎక్స్‌రే, జెనిటిక్ పరీక్షలు, రక్త పరీక్షలు, సిటిఎమ్మార్ఐ, స్కానింగ్ ద్వారా వ్యాధినిర్ధారణ చేయవచ్చు.

**జాగ్రత్తలు-చికిత్స :** ల్యూకేమియా రకం, వ్యాధి తీవ్రతవ్యాప్తి రోగి వయస్సు, మెడికల్ హిస్టరీ, ఇతర సమస్యల్ని బట్టి రోగి ప్రతిస్పందనను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. విశ్రాంతితోపాటు తగిన ఎక్సర్‌సైజ్‌లు చేయించాలి. రోగ నిరోధక శక్తిని పెంపొందించేలా సులభంగా జీర్ణవయ్యే పోషకాహారం కొద్ది కొద్దిగా ఇవ్వాల్సి ఉంటుంది. ఎమోషనల్ సపోర్ట్ ఇవ్వాలి. ఇమ్యూనో థెరపీ, టార్గెటెడ్ థిరపీ, మెడికల్ హిస్టరీ, ఫ్యామిలీ హిస్టరీని బట్టి ఇవ్వాల్సి ఉంటుంది. అబ్‌నార్మల్ తెల్లరక్తకణాలు ఉత్పత్తి కాకుండా చూడాలి. రేడియేషన్ థిరపీ, కీమో థిరపీ, బయో లాజికల్ థిరపీ స్టెమ్‌సెల్ ట్రాన్స్‌ప్లాంట్, బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజిన్, ఆంటిబయటిక్స్, కేన్సర్ మందుల్ని డాక్టర్ల పర్యవేక్షణలో వాడాల్సి ఉం టుంది. వీటివల్ల జుట్టు రాలడం, వికారం, వాంతులు, చర్మ సమస్యలు, పోషణలోపం వంటి అనేక సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ఆరంభ దశలో ల్యూకీమియా వ్యాధిని గుర్తించడం కష్టం. తగిన జాగ్రత్తలు, చికిత్స ద్వారా కాంప్లికేషన్స్ లేకుండా, వ్యాధి లక్షణాల్ని బట్టి జీవితకాలాన్ని కొంతవరకు పొడి గించవచ్చు. వ్యాధి ఇతర అవయవాలకి వ్యాప్తి చెంద కుండా (సెకండరీస్) కొంత వరకు ఆరికట్టవచ్చు.

**హోమియో చికిత్స:** ఆర్స్ ఆల్బ్ : 6-30. తరచు జలుబు, దగ్గు, ఆయాసం వల్ల నీరసం, ఆందోళన, అస్థిమితంగా, పల్చటి పిల్లలకిది ఇవ్వదగ్గ మందు. అర్ధరాత్రి తర్వాత ఎముకల్లో కోయుచున్నట్లు, పొడుచున్నట్లు బాధలు, అధిక చెమటలు, వాంతులు ఉంటాయి.


**ఎఖినేషియా క్యూ:** రక్త దోషంతో వచ్చే బాధలకిది ప్రధానాషధం. ఇన్ఫెక్షన్స్, చర్మంపై ఎర్రటి మచ్చలు, పుండ్లు రావడం, ముక్కు, చిగుళ్ళ వాపు, రక్తం కారడం నిస్త్రాణ ఉంటుంది.

**కార్బోవెజ్ :** ఆకలి తగ్గి పొట్ట ఉబ్బరం, తలనొప్పి, నిస్త్రాల రక్తహీనత, విరేచనాలు, లివర్, స్లీన్ వాపు ఉంటుంది.

**లేకసిస్ :** తలనొప్పి చిరాకు, గొంతులో నొప్పి, ముక్కు గొంతు, చర్మం నుండి రక్త స్రావాలు, చలి, జ్వరం, నోటి పొక్కులు, పూత, ఎముకల వాపు, బాధలుంటాయి. ఇవేగాక నేట్రంఫాస్, సైలీషియా, తూజీ, కాల్కేరియా అయోడ్, హైడ్రాస్టిన్, ఆర్నికా, ఎపిస్ మందుల్ని లక్షణానుసారం డాక్టర్ల పర్యవేక్షణలో వాడితే కొంత వరకు సత్ఫలితాల్ని పొందవచ్చు. ❑



# క్యారట్లతో పాలిమర్లు !





క్యారట్ ఉండే కెరోటినాయిడ్స్ అనే పదార్థంవల్ల వాటికి ఎరుపు, నారింజ, పసుపు.. మొదలైన రంగులు వస్తాయి. ఇవే విటమిన్-ఎగా మారి కంటిని అతినీల లోహిత కిరణాల నుంచి రక్షిస్తాయి. క్యారట్లతో మరో వస్తాయి. ఇవే విటమిన్-ఎగా మారి కంటిని అతినీల లోహిత కిరణాల నుంచి రక్షిస్తాయి. క్యారట్లతో మరో ప్రయోజనమూ ఉందంటున్నా శాస్త్రవేత్తలు. వాటిలోని బీటా-కెరోటిన్ లాంటి కెరోటినాయిడ్స్ అణు నిర్మాణం కొన్ని రకాల పాలిమర్లను పోలి ఉందని ఓ పరిశోధనలో కనుగొన్నారు. బీటా-కెరోటిన్ లాంటి కెరోటినాయిడ్స్ అను నిర్మాణం కొన్ని రకాల పాలిమర్లను పోలి ఉందని ఓ పరిశోధనలో కనుగొన్నారు. బీటా-కెరోటిన్ నుంచి సేకరించిన ఓ పదార్థంతో బయోడిగ్రేడబులో పాలిమర్‌ని అభివృద్ధి చేసినట్లు చెబుతోందా శాస్త్రవేత్తల బృందం. దీనికి సంబంధించిన పరిశోధక వ్యాసం అమెరికన్ కెమికల్ సొసైటీ. జర్నల్‌లో ప్రచురించారు. సహజ. బయోడిగ్రేడబుల్ పదార్థాల నుంచి ఉత్పత్తిచేసిన పాలిమర్స్‌కు ఆహార పానీయాలూ, ఔషదాలు, కాస్మటిక్స్, ఎలక్ట్రిక్, వస్త్ర పరిశ్రమల్లో గిరాకీ ఉంది. విద్యుత్ వాహక లక్షణం ఉండటంవల్ల ఇండిగో, వెనిలిన్, మెలనిన్‌ల నుంచి తయారుచేసిన బయో పాలిమర్స్‌ను ఇప్పటికే ఉపయోగిస్తున్నారు. కెరోటినాయిడ్స్ కూడా ఆ కోవకే చెందుతాయంటోందా పరిశోధక బృందం. అతినీల లోహిత కిరణాలూ, కొన్ని రసాయనాలతో ఈ పాలిమర్స్‌లోని అణువుల్ని సులభంగా విడగొట్టొచ్చనీ, ఇవి వేగంగా ప్రకృతిలో కలిసిపోతాయనీ నిర్ధరించారు. ❑

# వేసవిలో సహజంగా ..



ఈ కాలం వేడిగాలులు, హానికర రవి కిరణాలు చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ట్యాన్, దద్దుర్లు, నిర్జీవంగా తయారవడం వంటివన్నీ వీటి పరిణామాలే! పరిరక్షణ కోసం రసాయనాలతో కూడిన క్రీముల వాడకం ఇంకాస్త చేటు చేయొచ్చు. సహజంగా కాపాడేద్దామా?

- రెండు స్పూన్ల ఓట్స్‌కి తగినన్ని పాలు కలిపి పేస్ట్‌లా చేయాలి. దానికి చెంచా చొప్పున టొమాటో, నారింజ గుజ్జు కలిపి పేస్ట్‌లా చేయాలి. శుభ్రం చేసుకున్న ముఖానికి, మెడకీ పట్టించి ఆరనివ్వాలి. తర్వాత చేతుల్ని కొద్దికొద్దిగా తడిచేసుకుంటూ కడిగేయాలి. టొమాటో, నారింజ ట్యాన్‌ని పోగొడితే, పాలు నిగారింపు తెచ్చిపెడతాయి.
- 2 లేదా 3 స్పూన్ల ముల్తానీ మట్టికి చిటికెడు సేంద్రియ పసుపు, తగినన్ని గులాబీనీళ్లు కలిపి చిక్కని పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. దీన్ని ముఖానికి రాసి ఆరాక కడిగేయాలి. ముల్తానీ మట్టి చర్మ రంధ్రాల్లో పేరుకున్న మురికి, జిడ్డు తొలగించి ముఖాన్ని తేటగా మారుస్తుంది. పసుపు ట్యాన్‌ని
- నిగనిగలాడే చర్మం కావాలా? బాగా పండిన బొప్పాయి ముక్క తీసుకొని మెత్తగా మెదపాలి. ఆ గుజ్జును ముఖానికి పట్టించి, ఆరనిచ్చి కడిగితే సరి. దీనిలోని ఎంజైమ్‌లు మృతకణాలను తొలగించి, చర్మాన్ని మృదువుగా మారుస్తాయి.

# శ్రీహరి నామమే మధురం !



శ్రీ మహా విష్ణువును ఆరాధించిన వారు గొప్ప విష్ణు భక్తులు ప్రతి నిత్యం శ్రీహరి నామం జపిస్తూ రాక్షస మాయ నుండి కాపాడబడినవాడు ప్రహ్లాదుడు తన చిన్న తనం నుండే తల్లి గర్భం నుండే శ్రీహరి నామం యొక్క విశిష్టత గ్రహించాడు. తన తండ్రి హిరణ్యకశివుడు దుష్ట భావాలు కలవాడు. కొడుకు తన నామంగాక శ్రీహరి నామం పదేపదే పలకడంతో ఆగ్రహం వ్యక్తం చేసాడు ప్రహ్లాదుడు తన స్వంత కుమారుడే అయినప్పటికీ, తన శత్రువు శ్రీహరి నామం పదే పదే జపిస్తున్నాడు అన్న కారణంగా హిరణ్యక శివుడు తన స్వంత కుమారుడు అయినప్పటికీ ప్రహ్లాదుడికి మరణదండన విధించడానికి సిద్ధం అయ్యాడు విఫలం అయ్యాడు. శ్రీహరి నామం ముందు ఏ దుష్ట శక్తి పని చేయలేదని నిరూపించాడు. అందుకే శ్రీహరినామం అంతటి మధురం అయ్యింది అపురూపం అయింది. కౌరవులు నీతి తప్పిన తరుణంలో శ్రీకృష్ణుడి రూపంలో వచ్చి పాండవులను కాపాడింది సాక్షాత్తు శ్రీ మహా విష్ణువే అని చెప్పాలి. ఎందరినో కాపాడిన కలియుగ దైవం శ్రీ మహావిష్ణువు ప్రస్తుతం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి రూపంలో తిరుమలలో వెలసిన నిజ రూప దర్శనం అందుకు నిదర్శనం అట్టి మహా విష్ణువుని భక్తితో ప్రార్థిద్దాం. శ్రీహరి నామం ఎంతో మధురం విష్ణువు ఆపదలోనున్న ఏనుగును మొసలి బారి నుండి కాపాడాడు సకల జీవ కోటికి శ్రీ మహా విష్ణువు ఒక్కడే దైవం దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం దశావతారాలు ఎత్తిన శ్రీ మహావిష్ణువు అందరికీ కొండంత ఇలవేలుపు. అదేవిధంగా విష్ణు సహస్ర నామం చదివిన వారికి సకల కోరికలు నెరవేరగలవు. ఎక్కడ శ్రీహరి నామం వినిపిస్తుందో అక్కడ సకల సౌభాగ్యాలు వెల్లి విరుస్తాయి.



- ఎల్ ప్రఫుల్ల చంద్ర

ఆధ్యాత్మికం

# అఖిల్ 'ఏజెంట్'తో మోరియా పరిచయం

యంగ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్టు 'ఏజెంట్'లో పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాక్షి వైద్య అఖిల్‌కు జోడీగా కన్పించనుంది.. మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి కీలకపాత్రలో నటిస్తున్నారు. తాజాగా శుక్రవారం ఏజెంట్ నుంచి డినో మోరియాను 'ది గాడ్'గా పరిచయం చేశారు. రాజ్, అక్సర్, జూలీ మొదలైన చిత్రాల్లో తన పాత్రలకు పేరుపొందిన బాలీవుడ్ స్టార్ డినో



మోరియా. .చేతిలో మెషీన్ గన్‌తో పోస్టర్‌లో పవర్‌ఫుల్‌గా కన్పిస్తున్నారు.. ఆయన పొడవాటి జుట్టు, నెరిసిన గడ్డం, ముఖం మీద గాయాలు ఈ పాత్రకు మరింత డెడ్లీగా ప్రజెంట్ చేస్తున్నాయి. మొదటి రెండు పాటల్లానే ఇటీవల విడుదలైన మూడో పాట రామాకృష్ణ కూడ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. హిప్, హాఫ్ ఈచిత్రానికి సంగీతం అందించారు. ఏప్రిల్ 28న తెలుగు,హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

# 'ప్రచండ తరుణం కారిన్య కావ్యం'

పురాణాలకు టెక్నాలజీ తోడైతే ఎలా ఉంటుందో తెలియజెప్పటమే మా సినిమా యొక్క ముఖ్యఉద్దేశ్యమని శ్రీ హర్షిత మైవీస్, కళా మూవీ మేకర్స్ నిర్మాతలు పులిచర్ల నాగరాజు, రామచంద్ర కొల్లకుంట నాగరాజు. వీరి నిర్మాణ సారధ్యంలో బాల పొలుబోయిన దర్శకత్వంలో తెరకెక్కబోతున్న చిత్రం ప్రచండ తరుణం కారిన్య కావ్యం.. ఈసినిమా పూజా కార్యక్రమాలు శుక్రవారం హైదరాబాద్‌ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కన్నడ హీరో సిద్ధార్ధ్ మహేష్ క్లాప్ ఇచ్చారు. ప్రొడక్షన్ హెడ్ రాజ్యలక్ష్మి కెమెరా స్విచ్చాన్ చేశారు. సీనియర్ రచయిత పరుచూరి గోపాలకృష్ణ యూనిట్‌కు స్క్రిప్టు అందించారు. పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దర్శక, నిర్మాతలు మాట్లాడుతూ,



టీం అంతా కొత్తవాళ్లమని, టాలెంట్‌కు బ్యాగ్రౌండ్ అవసరం లేదని చెప్పేలా మేమంతా కష్టపడుతున్నామని అనారు. కంటెంట్ ఉంటే కచ్చితంగా అందరికీ నచ్చుతుందని మేం నమ్ముతున్నామని అన్నారు. మన పురాణాలు, ఇతిహాసాలను అన్నింటినీ సైన్స్ అండ్ టెక్నాలజీతో బ్యాలెన్స్ చేసి తయారుచేసిన స్క్రిప్టుతో ఓ ఫ్యూజన్ జోనర్‌ను పరిచయం చేయబోతున్నామని తెలిపారు. ఈ సినిమాలో చాలా ప్రత్యేకతలున్నాయని చెప్పారు. ఇండియన్ సినిమాకు ఈ సినిమాతో సరికొత్త స్క్రీన్‌ప్లే విధానాన్ని పరిచయం చేయబోతున్నామని తెలిపారు. తప్పకుండా మా ప్రయత్నం విజయవంతం అవుతుందని భావిస్తున్నామని తెలిపారు. అశోక్‌రాజ్, రితికా రాజ్, శ్రష్టి వర్మ, వినయ్ బిడ్డప్ప, ఉగ్రం మంజు, రవితేజ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

# 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పురంగనూరు-500 143'

యూత్ ఆడియెన్స్ కనెక్ట్ అయ్యే సినిమాలను తెరకెక్కించటానికి ఆసక్తి చూపుతున్నారు నేటితరం దర్శక, నిర్మాతలు. ఈ క్రమంలోనే ఓ యదార్ధ సంఘటనను తీసుకుని ఎంతో ఆసక్తికరంగా మలిచారు దర్శకుడు శ్రీనాథ్ పులకురం. దీనికి ప్రభుత్వ జూనియర్ కళాశాల, పుంగనూరు-500 143 అనే టైటిల్‌ను ఖరారు చేశారు.. యువత నచ్చేలా ఆ వాస్తవ కథకు తెరరూపమిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈసినిమా రిలీజ్‌కు సిద్ధమైన క్రమంలో ప్రమోషన్స్‌పై ఫోకస్ పెట్టారు.. ఇంటర్మీడియెట్ టీనేజ్ లవ్‌స్టోరీగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న



ఈ చిత్రంతో ప్రణవ్ సింగంపల్లి, పాజు శ్రీవేణున్, రామన పటాస్, తేజ గౌడ్, బాంబే పద్మ , శ్రీముని చంద్ర, మండపేట మల్లి జాగుల్ ముఖ్యపాత్రల్లో నటించారు. తాజాగా ఒక గ్లింప్స్ వీడియో రిలీజ్ చేయగా, ఆ గ్లింప్స్ సినిమాపై ఒక్కసారిగా బజ్ పెరిగిపోయింది.. తెల్లవారుజాము మంచు పొగలాంటి ప్రేమ అనే వలయంలో చిక్కుకున్న ప్రేమికుల కోసం ఈచిత్రంతో ఆ గ్లింప్స్ ఆకట్టుకునే విధంగా వీడియో సాగుతోంది.. ఇక ఈ మధ్యనే ఈసినిమా ఆడియో హక్కులను టీసిరీస్ తెలుగు సంస్థ దక్కించుకుంది.. బ్లాక్ అండ్ పిక్చర్స్, శ్రీనాథ కథలు సంయుక్తంగా అన్ని హంగులతో ఈసినిమా శ్రీమతి కొవ్వూరి అరుణ సమర్పణలో రాబోతోంది. భువన్‌రెడ్డి కొవ్వూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. కార్తీక్ రోడ్రీగుజ్ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమాతో ప్రేక్షకులకు ఓ కొత్త ఫీల్ దొరుకుతుందని మేకర్స్ తెలిపారు.



న్యూ ఫొటో లుక్: ఐశ్వర్యా మీనన్

# 'మేమ్ ఫేమస్' నుంచి ఫస్ట్ సింగిల్

రైటర్ పద్మభూషణ్ బ్లాక్ బస్టర్ విజయం తర్వాత లహరి ఫిల్మ్స్, ఛాయ్‌బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేస్తున్న మరో ఆసక్తికరమైన చిత్రం మేమ్ ఫేమస్.. సుమంత్ ప్రభాస్ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. అంతేకాదు ఆయన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ హిలేరియస్ మ్యూజికల్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను అనురాగ్‌రెడ్డి శరత్, చంద్రు మనోహరన్ కలిసి నిర్మిస్తున్నారు. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య, సిరి రాసి ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. కల్యాణ్ ఆయక్ ఈచిత్రానికి 9 పాటలను కంపోజ్ చేశారు. శుక్రవారం ఫస్ట్ సింగిల్ అయ్యయ్యయ్యో పాటను విడుదల చేశారు.



మేమ్ ఫేమస్ విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే సినిమా.. పాటలో కూడ పల్లెటూరి వైబ్ ఉంది.. ప్లజంట్ ఆర్కెస్ట్రేషన్‌తో కంపోజిషన్ పూర్తిగా లోకల్‌గా ఉంది. అకాడమీ విజేత రాహుల్ సిప్లిగంజ్ తన వాయిస్‌తో మరింత ప్రత్యేకతను తీసుకొచ్చారు.. ఈ అందమైన పాటకు కంపోజర్ కళ్యాణ్‌నాయక్, నటి పార్య కలిసి లిరిక్స్ అందించారు. పాట విజువల్‌గా మరింత ఆహ్లాదకరంగా ఉంది.. ఈ పాట హీరోహీరోయిన్ల మధ్య అందమైన కెమిస్ట్రీని ప్రజెంట్ చేసింది.. జూన్ 2న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# పవన్ మూవీలో మాస్ స్టెప్పులు!



కన్నడ అందాల ముద్దుగుమ్మ శ్రీలీల.. ఇపుడు సూపర్ క్రేజ్‌ను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం స్టార్ హీరోల సరసన లక్కీచాన్స్‌లు అందుకుంటోంది.. తాజాగా పవర్ స్టార్ పవన్‌కల్యాణ్ చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా చేస్తున్న ఈ భామ మహేష్‌బాబుతో త్రివిక్రమ్ సినిమాలో కూడ నటిస్తోంది. ఇక పవర్‌స్టార్ సినిమా డైరెక్టర్ హరీశ్ శంకర్‌కు ఫ్యాన్స్ శ్రీలీలతో ఒక మాస్ స్టెప్పు పెట్టండంటూ మెసేజ్‌లు చేస్తున్నారు.. పవన్‌తో శ్రీలీల మాస్ స్టెప్పు పెట్టు గురూ..అంటూ కామెంట్లు పెడుతున్నారు దీనికి దర్శకుడు హరీశ్ శంకర్ డబుల్ థమ్స్ అప్ సింబల్ పెట్టారు. సో హరీశ్ శంకర్ మైండ్‌లో కూడ అలాంటి ప్లాన్ ఉందని చెప్పొచ్చు.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈసినిమా రీసెంట్‌గా సెట్స్ మీదకు వెళ్లింది..

# 'కేజీఎఫ్-3'పై మేకర్స్ హింట్



కన్నడ స్టార్ హీరోయి యష్ హీరోగా, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ కేజీఎఫ్2. ఈచిత్రం ఇండియన్ బాక్సాఫీసు వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసింది. భారీ వసూళ్లను రాబట్టి ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది.. ఈచిత్రం రిలీజై ఏడాది పూర్తి అయ్యింది. తాజాగా మేకర్స్ ఈచిత్రానికి సంబంధించిన సీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చారు. ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ఒక వీడియోను రిలీజ్ చేశారు. ఇచ్చిన ప్రామిస్‌ను నిలబెట్టుకున్నాడా? అంటూ వీడియో ముగిసింది. అయితే దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.. ఈ కేజీఎఫ్ సిరీస్ చిత్రాలు ప్రశాంత్‌నీల్‌ను స్టార్ డైరెక్టర్‌గా నిలబెట్టాయి.. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా సలార్ చిత్రాన్ని ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్నారు. కేజీఎఫ్2ను హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించంగా, సంజయ్ దత్, రవీనా టాండన్, శ్రీనిధి శెట్టి కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిచారు.

# సమంతతో కలిసి నటించాలని ఉంది: మృణాల్ ఠాకూర్

'సీతారామం'తో తెలుగు ప్రేక్షకు లను ఫిదా చేసిన బ్యూటీ మృణాల్ ఠాకూర్.. టాలీవుడ్ లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ భామా మీడియాలో ఎపుడూ యాక్టివ్‌గా ఉంటుంది.. తనకు సమంతతో కలిసి నటించాలని ఉందంటూ తాజాగా ట్విట్టర్‌లో ఆస్క్ సామ్ అనే హ్యాష్‌ట్యాగ్‌లో తన అభిప్రాయాన్ని తెలియజేసింది.. సమంతను ఉద్దేశిస్తూ, శాకుంతలం సినిమాను ఎపుడెప్పుడు చూస్తానా అన్న ఆతృతగా ఉన్నానని, సామ్ .మీరు చాలా మందిని ఇన్‌స్పైర్ చేస్తున్నా రని..మనిద్దరం కలిసి సినిమా ఎపుడు చేద్దాం.. అంటూ పేర్కొంది.. దీనికి



సమంత కూడ వెంటనే రియాక్ట్ కావటం విశేషం.. ఈ ఐడియా నాకు వచ్చింది. అబి, నందనలు చెబుదాం.. మీరూ ఈ ఐడియాని ప్రేమించండ.. అంటూ రిప్లై ఇచ్చింది సమంత.. కాగా మృణాల్ ప్రశ్నకు సమంత సమాధానం చెప్పటం నెటిజన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. ఒక నెటిజన్.. వావ్ మీరిద్దరూ కలిసి నటిస్తే.. అంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేశాదరు. అయితే సమంతకు కూడ మృణాల్‌తో కలిసి నటించటానికి ఇష్టంగా ఉందని, అందుకే ఆమె రియాక్ట్ అయ్యిందని చాలా మంది పేర్కొన్నారు. ఈ బ్యూటిఫుల్ లేడీస్ మధ్య జరిగిన ఈ సంభాషణ ఇపుడు ఇంటర్నెట్‌లో తుఫాన్‌లా మారింది..

# తండ్రీ కొడుకుల అనుబంధాన్ని ఆవిష్కరించే 'విమానం'

జీవితంలో ఏదో సాధించాలని మనకు చెప్పే పాత్రలను వెండితెరపై చూడటానికి ప్రేక్షకులు ఎపుడూ ఇష్టపడుతుంటారు.. అలాంటి పాత్రలతో రూపొందిన చిత్రమే విమానం.. ద్విభాషా చిత్రంగా తెలుగు, తమిళ భాషల్లో ఆడియెనన్స్‌ను అలరించటానికి సిద్ధంగా ఉందీ సినిమా.. వైవిధ్యమైన పరిస్థితులు, వాటికి సరిపోయేటటువంటి సున్నితమైన పాత్రలను ఈచిత్రంలో మనం చూడొచ్చు.. విమానం సినిమాలోవెర్సటైల్ యాక్టర్ సముద్రఖని అంగవైకల్యంతో బాధపడే మధ్య వయస్కుడిగా , భార్య లేకపోయినా పిల్లాడిని జాగ్రత్తగా చూసుకునే వీరయ్య అనే తండ్రి పాత్రలో నటించారు. జీ స్టూడియోస్, కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్, బ్యానర్లపై సినిమా రూపొందనుంది. శివ ప్రసాద్ యానాల దర్శకత్వం వహిస్తున్నారు. విమానం ప్రోమోను మేకర్స్ శుక్రవారం విడుదల చేశారు. ప్రోమోను గమనిస్తే అందులో తండ్రీ కొడుకుల మధ్య అనుబంధం కన్పిస్తోంది.. రాజు అనే అబ్బాయి తన తండ్ర ఇపాత్రలోని సముద్రఖనితో మాట్లాడుతూ, ఓసారైనా తనని



విమానం ఎక్కించమని అడుగుతుంటాడు.. విమానం ఎక్కడటానికి ఎందుకంత ఇష్టం నీకు.. అని అడిగితే పై నుంచి చూస్తే అన్నీ చిన్నగా కన్పిస్తాయని అంటాడు. అయితే బాగా చదువుకుంటే పెద్దయ్యాక నువ్వే విమానం ఎక్కొచ్చని తండ్రి అంటాడు. ఇందులో సున్నితంగా చక్కగా తండ్రీ కొడుకుల మధ్య ఉన్న భావోద్వేగాలను ప్రోమోలో చక్కగా ఎలివేట్ చేశారు. ఈ సందర్భంగా జీ స్టూడియోస్ సౌత్ మూవీస్ హెడ్ అక్షయ్ క్రేజీవాల్ మాట్లాడుతూ, కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్‌తో అసోసియేట్ కావటం చాలా ఆనందంగా ఉందన్నారు మా కాంబోలో మంచి నటీనటులు టెక్నీషియన్లు టీమ్‌గా ఏర్పడి భావోద్వేగాల కలబోతగా బలమైన కథాంశంతో రూపొందిన విమానం ప్రేక్షకులను మెప్పిస్తుందని అన్నారు. సముద్రఖని, మాస్టర్ ధ్రువన్‌తోపాటు ఇందులో మీరాజాస్మిన్, అనసూయ భరధ్వాజ్, రాహుల్ రామకృష్ణ, ధన్‌రాజ్ తదితరులు కీలకపాత్రల్లో నటించారు. చరణ్ అర్జున్ సంగీతం అందించారు. ఈచిత్రం జూన్ 9న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# ఆసక్తికరంగా 'కబ్జ 2' స్టార్ట్ !

ఈ ఏడాది కన్నడ సినిమా నుంచి ఎనోన అంచనాలు పెట్టుకుని రిలీజ్‌కు వచ్చిన తాజా చిత్రం కబ్జ.. ఆర్ చంద్రు తెరకెక్కించిన ఈ చిత్రంలో రియల్ స్టార్ ఉపేంద్ర హీరోగా నటించారు. శ్రేయ హీరోయిన్‌గా నటించింది. అలాగే కిచ్చా సుదీప్ కీలకాపత్రలోనటించారు. కాగా ఈసినిమాకు కూడ కేజీఎఫ్ తరహాలోనే సీక్వెల్ ఉంటుందని అపుడు హింట్ ఇచ్చారు. తాజాగా ఈ సినిమా పార్ట్2ను స్టార్ చేస్తున్నట్టుగా కన్నడ సినీ వర్గాలు కన్ఫర్మ్ చేస్తున్నాయి.. ఈచిత్రానికి రవి బస్కర్ సంగీతం అందించారు.



# ఆ 30 మంది జవాన్లను ప్రశ్నించేందుకు
# కేంద్రం నో!



**కోహిమా, ఏప్రిల్ 14:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నాగాలాండ్ పౌరుల కాల్చివేతకు సంబంధించిన కేసులో అభియోగాలను ఎదుర్కొంటున్న సైనికులను విచారించేందుకు కేంద్రం అనుమతించట్లేదు. ఈ మేరకు నాగాలాండ్ పోలీసులు కోర్టుకు వెల్లడించారు. దాదాపు యేడాదిన్నర క్రితం జరిగిన ఈ ఘటనలో 13 మంది పౌరులు, ఓ సైనికుడు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన నాగాలాండ్ సిట్, 30 మంది సైనికులపై అభియోగాలు మోపింది. వారిని ప్రశ్నించేందుకు రాష్ట్ర పోలీసులు, కేంద్ర రక్షణ శాఖ నుంచి అనుమతి కోరారు. అయితే అందుకు సంబంధిత రక్షణ శాఖ అధికారులు నిరాకరించారని పోలీసులు న్యాయస్థానానికి తెలిపారు. నాగాలాండ్‌లోని మోన్ జిల్లా ఓటింగ్ గ్రామం సమీపంలో నిషేధిత ఎన్ఎస్‌సిఎన్(కె) సంస్థకు చెందిన యంగ్ ఆంగ్ చీలికవర్గం తిరుగుబాటుదారులు సంచరిస్తున్నట్లు 2021 డిసెంబరు 4న భద్రతాదళాలకు నిఘా సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన బలగాలు ఆపరేషన్‌ను ప్రారంభించాయి. మెరుపు వేగంతో తిరు, ఓటింగ్ గ్రామాల మధ్య రోడ్డులోకి ప్రవేశించి, ఆ రోడ్డుపై ప్రయాణిస్తున్న ఓ వాహనంపై కాల్పులు జరిపాయి. అయితే వాహనంలో ఉన్నది తిరుగుబాటుదారులు కాదు. సామాన్య కూలీలు. వారంతా రోజూలాగే ఓ బొగ్గు గనిలో పనికి వెళ్లి సాయంత్రం వేళ ఇంటికి తిరిగొస్తున్నారు. వారిని తిరుగుబాటుదారులుగా బలగాలు పొరబడడంతో ఘోరం జరిగిపోయింది. ఆరుగురు కూలీలు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. చీకటి పడుతున్నా కూలీలు ఇళ్లకు చేరుకోకపోవడంతో ఆందోళన చెందిన గ్రామస్థులు వారికోసం వెతుకుతూ వెళ్లారు. కాల్పుల సంగతి తెలుసుకుని ఆగ్రహంతో ఊగిపోయారు. బలగాలను చుట్టుముట్టి దాడి చేశారు. వాహనాలకు నిప్పుపెట్టారు. ఆత్మరక్షణ కోసం సిబ్బంది మళ్లీ కాల్పులు జరపడంతో ఏడుగురు స్థానికులు మృత్యువాతపడ్డారు. పౌరుల దాడిలో ఓ సైనికులు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు నాగాలాండ్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ కేసులో సిట్ సమగ్రంగా దర్యాప్తు చేపట్టి 21 పారా కమాండో యూనిట్‌కు చెందిన 30 మంది ఆర్మీ సిబ్బందిపై అభియోగాలు నమోదు చేసింది. హత్య, హత్యాయత్నం, సాక్ష్యాల ధ్వంసం తదితర ఆరోపణల కింద ఈ అభియోగాలు మోపారు. ఆకస్మిక దాడిలో పాల్గొన్న సైనికులు స్టాండర్డ్ ప్రొసీజర్స్, ఎంగేజ్‌మెంట్ నియమాలను పాటించడం లేదని సిట్ ఆరోపించింది.

చంపాలనే ఉద్దేశంతోనే జవాన్లు కాల్పులు జరిపినట్లు పేర్కొంది. అయితే చట్టం ప్రకారం విధుల్లో ఉన్న భద్రతా దళాల చర్యలకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నా కేంద్రం నుంచి న్యాయపరమైన అనుమతులు అవసరం. ఈ క్రమంలోనే ఆ 30 మంది సైనికులను విచారించేందుకు నాగాలాండ్ పోలీసులు రక్షణ శాఖను అనుమతి కోరగా కేంద్రం అందుకు నిరాకరించింది.

# కర్ణాటకలో 'అమూల్', కేరళలో 'నందిని'పై రగడ!

**తిరువనంతపురం, ఏప్రిల్ 14:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల వేళ అమూల్ ప్రవేశం రాజకీయ రంగ పులుముకున్న నేపథ్యంలో పొరుగు రాష్ట్రానికీ ఈ మంటలు




వ్యాపించాయి. నందిని బ్రాండ్‌కు పోటీగా అమూల్ ప్రవేశాన్ని కర్ణాటకలో విపక్ష పార్టీలు వ్యతిరేకిస్తుంటే, ఇదే నందిని సంస్థ తమ రాష్ట్రంలో స్టోర్లు తెరవడంపై కేరళకు చెందిన పాల సహకార సంస్థ మిల్మా అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తమ రాష్ట్ర పరిధులు దాటి విక్రయాలు చేపట్టడాన్ని తప్పుబట్టింది. ఇది సహకార స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. కేరళ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ మిల్మా పేరిట ఆ రాష్ట్రంలో పాల ఉత్పత్తులను విక్రయిస్తోంది. నందిని పేరిట పాలు, ఇతర ఉత్పత్తులను విక్రయించే కర్ణాటక మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ కేరళలో పలు చోట్ల ఔట్‌లెట్లు తెరవడంపై అభ్యంతరం వ్యక్తంచేసింది. లక్షలాది మంది పాడి రైతుల ప్రయోజనాల కోసం ఉద్దేశించిన సహకార వ్యవస్థకు వ్యతిరేకంగా నడుచుకుంటున్నారని మిల్మా సంస్థ ఆరోపించింది. కొన్ని రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర పాల సహకార సంఘాలు తమ రాష్ట్రాల పరిధులను దాటి ఇతర రాష్ట్రాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇది సమాఖ్య, సహకార స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. సహకార స్ఫూర్తికి ప్రాణం పోసిన త్రిభువన్‌దాస్, వర్గీస్ కురియన్ వంటి మహానుభావుల ఆదర్శాలకు వ్యతిరేకం అంటూ మిల్మా చైర్మన్ కెఎస్ మణి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కర్ణాటకలో అమూల్ తన ఉత్పత్తులను విక్రయించడాన్ని వ్యతిరేకిస్తూ కేరళలో నందిని బ్రాండ్‌ను ప్రమోట్ చేయడాన్ని ఎలా సమర్థించుకుంటారని మణి ప్రశ్నించారు. ఈ ధోరణి రాష్ట్రాల మధ్య అనారోగ్య పోటీకి దారితీస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం అవసరం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాల పరిధి దాటి వేరే రాష్ట్రాల్లో పాల ఉత్పత్తులు విక్రయించకూడదన్న ఒప్పందం పాల సహకార సంఘాల మధ్య ఉందని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాల్లో ఔట్‌లెట్లు ప్రారంభించడాన్ని మానుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేరళలో పాల సేకరణ ఖర్చు అధికంగా ఉందని, తన వార్షిక లాభాల్లో 83 శాతాన్ని మిల్మా పాడి రైతులకు వివిధ రూపాల్లో తిరిగి చెల్లిస్తోందని పేర్కొన్నారు.

## మోడీజీ! నా మొరకూడా ఆలకించండి
## సోషల్‌మీడియాలో ఓ చిన్నారి వేడుకోలు

**శ్రీనగర్, ఏప్రిల్ 14:** మోడీజీ దేశం చెప్పింది మొత్తం వినండి నామొర కూడా ఆలకించండి అంటూ ఓ స్కూలులో చదువుతున్న చిన్నారి విద్యార్థిని పంపించిన విడియో సందేశం దేశవ్యాప్తంగా ప్రకంపనలు రేపింది. తమకోసం ఓ మంచి స్కూలు నిర్మించాలని ఆ చిన్నారి అభ్యర్థిస్తూ తీసిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. స్కూలు దుస్థితిని మొత్తం విడియోలో వివరించిన ఆమె దేశం మొత్తం చెప్పింది వినాలని, నా మొరకూడా ఆలకించాలని విజ్ఞప్తిచేసింది. జమ్ముకాశ్మీర్‌కి చెందిన సీరత్‌నాజ్ విడియోను స్థానిక మీడియా పోస్టుచేసింది. జమ్ముకాశ్మీర్‌లోని కథువా జిల్లా లోహాయ్ మల్హార్‌గ్రామానికిచెందిన సీరత్‌నాజ్ విడియోను ఒక మీడియా సంస్థ తన ఫేస్‌బుక్‌లో షేర్‌చేస్తే రెండు మిలియన్లకుపైగా వ్యూస్ దాదాపు 1.20 లక్షల లైకులు వచ్చాయి. ఐదునిమిషాల నిడివి ఉన్న ఈ విడియోలో బాలికతన గురించి పరిచయం చేసుకుంటూ స్థానికప్రభుత్వపాఠశాలలో చదువుతున్నట్లు తెలిపింది. తన పాఠశాల కాంపౌండ్‌లో నడుస్తూ మోడీజీ మా స్కూలులో వసతులు లేవని చర్యలు తీసుకోండి అని కోరింది. ఫోన్‌కెమేరాను తలుపులు మైసి ఉన్న ఓ గదిముందు ఉంచి ప్రిన్సిపాల్ ఆఫీస్ స్టాఫ్‌రూమ్ అని వివరించింది. ఫ్లోరింగ్ ఎంతమురికిగా ఉందో చూడాలనిచూపించింది. ఐదేళ్లుగా మా స్కూలు భవనం ఎంత అధ్వానంగా ఉందో చూడండి, మాకోసం మంచి స్కూలు కట్టాలని ఆమె ప్రాధేయపడింది. మురికిగా ఉన్న ఫ్లోర్‌పై కూర్చోవడంతో మా యూనిఫారాలు మురికి అవుతున్నాయని మా అమ్మలు తిడుతున్నారని ఏం చేయం మాకు కూర్చోడానికి బెంచీలు కూడా లేవని చెప్పింది. కాంపౌడ్‌వాల్ వద్ద విరిగిపోయి ఉన్న టాయిలెట్‌నుకూడా చూపించింది. కొత్తభవనం ఇక్కడ కట్టాలని ఒక ఖాళీస్థలాన్ని కూడా చూపించింది. నేలపై కూర్చోడానికి వీలులేకుండా మా పాఠశాల ఉండాలని, నా యూనిఫాం మురికిగా ఉందని మా అమ్మ నన్ను తిట్టకుండా ఉండేలా స్కూలు నిర్మించాలని మేం బాగా చదువుకుంటామని, దయచేసి మాకోసం ఒక మంచి పాఠశాలను నిర్మించాలంటూ విడియోను ముగించింది.



## ట్యునీసియా తీరంలో పడవ ప్రమాదం
## 25మంది మృతి, 15మంది గల్లంతు

**టునిస్, ఏప్రిల్ 14:** టునీసియా సముద్ర తీరంలో పడవ బోల్తా పడిన ఘటనలో మృతుల సంఖ్య 25కు చేరింది. ఇంకా 15మంది ఆచూకీ తెలియలేదని తీరరక్షణ దళం అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగినపుడు పడవలో మొత్తం 110మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధితులంతా వలసదారులని అధికారులు పేర్కొన్నారు. దాదాపు 70మందిని టునీషియా తీర రక్షణ దళాలు కాపాడి ఒడ్డుకు చేర్చినట్లు అధికారులు తెలిపారు. ఇటీవల సబ్‌సహారా ఆఫ్రికా ప్రాంతం నుంచి వలసలు అధికమైనట్లు అధికారులు వెల్లడించారు. టునీషియా మీదుగా ఇటలీ తీరానికి చేరుకొని యూరప్ దేశాలకు వెళ్లాలన్న ఆలోచనతో వారు ప్రాణాలకు తెగించి వస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. పేదరికం నుంచి బయటపడేందుకు యూరప్ దేశాల్లో మంచి భవిష్యత్‌ను ఆశిస్తూ వారు అక్రమ వలసలకు సిద్ధపడుతున్నారు. ఈ నెలలోనే 14 వేలమందికిపైగా టునీషియా మీదుగా వెళ్లారని వారు తెలిపారు. గత నెలలో జరిగిన ఓ ప్రమాదంలో 52మంది చనిపోగా, 70మంది గల్లంతయ్యారని గుర్తు చేశారు.

## కాంగ్రెస్‌లో చేరుతున్న డిప్యూటీ మాజీ సిఎం
### డికేఎస్, సిద్ధరామయ్యలను కలిసిన లక్ష్మణ్ సవది


**బెంగళూరు, ఏప్రిల్ 14:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకుగాను బిజెపి ఒక సీనియర్ నాయకుడికి టికెట్ ఉపసంహరించడంతో ఆనాయకుడు నేరుగా కాంగ్రెస్ పార్టీలోచేరేందుకు నిర్ణయించుకున్నారు. కర్ణాటక మాజీ డిప్యూటి సిఎం లక్ష్మణ్ సవది రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ డికె శివకుమార్,మ ఆజీ సిఎం సిద్ధరామయ్యలను బెంగళూరులో శుక్రవారం ఉదయం కలుసుకున్నారు. సిద్ధరామయ్య ఇంట్లోనే వీరి భేటి జరిగింది. బిజెపినుంచి బుధవారమే వైదొలిగిన లక్ష్మణ్ వెంటనే కాంగ్రెస్‌కు మారుతున్నట్లు ఆరోజే సంకేతాలిచ్చారు. కాంగ్రెస్ పార్టీకూడా సవదిని బిజెపిపై పోటీకి నిలబెట్టేందుకే నిర్ణయించింది. ఆయనకు ఎలాంటి షరతుల్లేవని, పార్టీలో ఆయన్ను వేధింపులకు గురిచేసారని, కాంగ్రెస్ పార్టీలోనికి అలాంటి గొప్పనాయకులను ఆహ్వానించాల్సిందేనని, అది మాబాధ్యత అని ఆయనే కాదు సుమారు పదిమందికిపైగా సీనియర్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అయితే అందరికీ టికెట్లు ఇవ్వడానికి మావద్ద అవకాశాలు తక్కువని శివకుమార్ చెప్పారు. శివకుమార్ మాజీ సిఎం బిఎస్ యెడియూరప్పకు విధేయుడిగా అత్యంత శక్తివంతమైన లింగాయత్‌నాయకునిగాపేరుపొందారు. 63 ఏళ్ల సవది మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. టికెట్లకోసం చిప్పపట్టుకుని అడుక్కునేవాడిని కాదని నాకు ఆత్మాభిమానం ఉందని ఎవరి ఒత్తిడికో లొంగి ఈ ప్రకటనలు చేయడంలేదని సవది



విలేకరులతో అన్నారు. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై మాట్లాడుతూ సవది నిర్ణయం బాధాకరమన్నారు. ఆయనతో నాకు అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయని, కొన్నిపర్యాయాలు రాజకీయ సమస్యలు వస్తుంటాయని, అందుకే ఆయన కాంగ్రెస్‌లో తన రాజకీయభవిష్యత్తును వెతుకుతున్నారని అన్నారు. మేం మాపని మేం పార్టీపరంగా చేస్తామని బొమ్మై చెప్పారు. అథని నియోజకవర్గంనుంచి పోటీచేసిన సవది 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుమతహళ్లి చేతిలో ఓటమి పాలయ్యారు. ఏడాది తర్వాత కాంగ్రెస్ జెనతదళ్ ఎస్ నుంచి తిరుగుబాటుతో బిజెపి మళ్లీప్రభుత్వం ఏర్పాటుచేయడంలో ఆయన కీలకపాత్రపోషించారు. దీనితో ఆయనకు డిప్యూటి సిఎం పోస్టు లభించింది. 2012లో ఆయన అసెంబ్లీలోపోర్న్‌విడియోలు చూస్తున్నట్లు విడియోలు వైరల్ అయినా సరే వాటినుంచి అధిగమించారు. ఈసారి అథనినుంచి కుమతహళ్లి బిజెపి అభ్యర్థిగా వస్తున్నారు. 2018 ఎన్నికల్లో బిజెపి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించి 104స్థానాలు గెలిచింది. కాంగ్రెస్; మిత్రపక్షం జనతాదళ్‌ఎస్ 80స్థానాలు, 37 స్థానాలు గెలిచాయి. 224 సీట్ల కర్ణాటక అసెంబ్లీకి పోలింగ్‌మే 10వ తేద ఈజరుగుతుంది. ఓట్లలెక్కింపు మే 13వ తేదీ జరుగుతుంది.

# అమెరికా రక్షణశాఖ వివరాలు లీక్
# 21 యేళ్లయువకుడి సంచలనం

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికా రక్షణశాఖకు చెందిన అత్యంత కీలకమైన రహస్యాలను యుద్ధప్రణాళికలను లీక్‌చేసిన 21 ఏళ్ల యువకుడిని పోలీసులు అరెస్టుచేసారు. ఆతడు అమెరికా ఎయిర్‌నేషనల్ గార్డ్ జాక్ టెయిక్సిరా అని గుర్తించారు. మసాచుసెట్స్‌లోని ఆతడి నివాసంలో ఎఫ్‌బిఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. జాక్‌పై గూఢచర్యం అభియోగాలునమోదుచేసిన పోలీసులు శుక్రవారం బోస్టన్‌లోని న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నారు. ఈ దశాబ్దకాలంలో అమెరికాలో అతిపెద్ద భద్రతా రహస్యాల లీక్ ఇదేకావడంతో బైడెన్ యంత్రాంగానికి మింగుడుపడటంలేదు. జాక్ టెయిక్సిరా మసాచుసెట్స్ 102 ఎయిర్‌నేషనల్ గార్డ్ ఇంటెలిజెన్స్ విభాగంలో సైబర్‌ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్ జర్నీమ్యాన్‌గా పనిచేస్తున్నాడు. 2019లో సర్వీసులో చేరిన జాక్ కేప్‌కోడ్‌లోని ఒటిస్‌వద్ద విధులు నిర్వహించాడు. చిన్నహోదాలో ఉండే వ్యక్తికి కీలకపత్రాలు ఎలా చిక్కాయో అంతుబట్టడంలేదు. ఈ విభాగంనుంచే అమెరికా వాయుసేన దాడులకు ముందు డ్రోన్లద్వారా సమాచారాన్ని సేకరిస్తారు. ఇరాక్ సిరియా వంటిచోట్ల అమెరికా పదాతి దళాలకు అవసరమైన సహాయ కార్యక్రమాలు ఇలాగే జరుగుతాయి. అత్యంత రహస్య ఆపరేషన్లకువెళ్లే బృందాలకు కూడా సహాయంగా ఉంటారు. దీనితోపాటు నాటో జనరల్స్‌ప్రపంచవ్యాప్తంగా ఉన్నఅమెరికన్ బ్యూరోక్రాట్లకు అవసరమైన సహకారం అందిస్తుంది. ఈనేపథ్యంలోనేషనల్‌గార్డ్ ఇంటెలిజెన్స్‌లో పనిచేసేవారికి అమెరికాలోని అత్యంత రహస్య పత్రాలనుచూసే అవకాశం ఉంటుంది. వాటిల్లో మ్యాప్‌ల విశ్లేణ పత్రాలుంటాయి. అమెరికా సైన్యంలోని 600 మందికిపైగా అధికారులకు టాప్‌సీక్రెట్‌క్లియరెన్స్‌లున్నాయి. అమెరికా రక్షణ రహస్యాలు మొదటిసారి మార్చి 1న డిస్కార్డ్ అనే సోషల్‌మీడియాలో కనిపించాయి. తర్వాత వీటిసంఖ్య మరింతపెరిగింది. డిస్కార్డ్‌ను ఎక్కువగా విడియోగేమర్లు చాట్‌రూమ్‌లకోసం వినియోగిస్తుంటారు. వీటిల్లోమైన్‌క్రాఫ్ట్



అనే గేమ్‌కోసం ఫిలిప్పినో యూట్యూబర్‌కోసం ఏర్పాటుచేసిన చాట్‌రూమ్‌ల్లో ఇవిప్రత్యక్షం అయ్యాయి. తర్వాత మరింత విస్తరించాయి. లీక్ తీవ్రతను తగ్గించేందుకు బైడెన్‌ప్రయత్నించారు. నిపుణులు మాజీ అధికారులు ఇదిఉక్రెయిన్‌యుద్ధంకకు సంబంధించిన అంచనాలను మాత్రమేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా గూఢచర్యానికి పాల్పడుతుందనే విషయాన్ని హైలైట్‌చేసే భారీ లీక్ అని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. జాక్‌తోపాటే పెంటగాన్‌లో పనిచేసే చాలామంది కల్నల్స్,యుద్ధనౌకల కెప్టెన్లు, జూనియర్ అధికారులు, ఇంటెలిజెన్స్ విభాగంలోపనిచేసే ఏజెంట్లకు ఇలాంటి క్లియరెన్సులు లభించాయి. జాక్‌కు కూడా ఇలాగే యాక్సెస్ లభించినట్లుతెలుస్తోంది. అయితే కీలకమైన డాక్యుమెంట్లను జాతీయ గార్డు యూనిట్‌తోపంచుకోవడం దారుణం. నిజంగా పెంటగాన్ వైఫల్యమేనని వైట్‌హౌస్‌ప్రతినిదులు పేర్కొంటున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 11,100 మృతులు 20
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,97,269

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 11,100కేసులు నమోదయ్యాయి. మృతి 20 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,97,269కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,16,583మంది కోలుకోగా 49,622మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,064కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,53,377కి చేరగా,79,99,206మంది వరకు కోలు కున్నారు. 1,48,471మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,60,538కి చేరింది.అందులో 67,71,367మంది కోలు కున్నారు.71,675 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,81,037కి చేరింది.అందులో 40,38,990 మంది కోలుకున్నారు. 40,333మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,00,706కి చేరింది.

## 68.54కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు
## ప్రపంచదేశాల్లో 68.41 లక్షల కరోనా మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో అయితే ఈకేసుల పెరుగుదల మరింత కలవరం కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.54కోట్లమందికిపైగా వైరస్ బాధితులున్నారు. వారిలో 68.41 లక్షలమంది చనిపోయినట్లు తేలింది. మరో 39,538 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.82 కోట్లమందికిపైగా సోకితే వారిలో 20.34 లక్షలమందిచనిపోయారు. మరో 6424 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.40 కోట్లకుపైగా నమోదయితే మరో 21.96లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.
ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.59 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6811 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా ఉంటే మరో 27.24 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు.



## యెమెన్..సౌదీ మధ్య శాంతి దిశగా తొలి అడుగు
## మొదలైన 800 మంది ఖైదీల మార్పిడి


**సనా, ఏప్రిల్ 14:** యెమెన్ యుద్ధంలో శాంతి దిశగా అడుగులు పడుతున్నాయి. శుక్రవారం అందుకు సంబంధించిన కీలక ఘట్టం మొదలైంది. అటు హూతీ తిరుగుబాటుదారులు, ఇటు సౌదీ సంకీర్ణ సేనల వద్ద బందీలుగా ఉన్న 800 మంది ఖైదీల మార్పిడి ప్రారంభిస్తున్నట్లు రెడ్‌క్రాస్ తెలిపింది. ఈమేరకు హూతీ రెబెల్స్‌కూ, సౌదీ సంకీర్ణ సేనలకూ మధ్య ఐక్యరాజ్యసమితి మధ్యవర్తిత్వంతో ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందంమేరకు ఖైదీల మార్పిడి కోసం మూడు రోజులపాటు సౌదీ అరేబియా..యెమెన్ రాజధాని సనా మధ్య విమానాలు తిరగనున్నాయి. ఈ విషయాన్ని యెమెన్ మానవ హక్కుల డిప్యూటీ మంత్రి మాజిద్ ఫదాయిల్ పేర్కొన్నారు. గతేడాది అక్టోబర్‌లోనూ దాదాపు 1000మంది ఖైదీలను ఇరు వర్గాలు మార్పిడి చేసుకున్నాయన్నది గమనార్హం. యెమెన్ యుద్ధం 2014లో మొదలైంది. హూతీ రెబెల్స్ దేశంలోని ప్రధాన నగరమైన సనాతోపాటు ఉత్తరభాగంలోని కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నారు. దాంతో, అంతకుముందు అధికారంలో ఉన్న ప్రభుత్వం దక్షిణ భాగానికే పరిమితమైంది. ఆ ప్రభుత్వంలోని కొందరు సౌదీకి వలస వెళ్లారు. సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ సేనలు రెబెల్స్‌పై యుద్ధం ప్రకటించాయి. రెబెల్స్‌కు ఇరాన్ మద్దతు ఇస్తోంది. దాంతో, ఈ యుద్ధం ఇరాన్..సౌదీ మధ్య పరోక్ష యుద్ధంగా మారిపోయింది. మరోవైపు యెమెన్ పౌరులపై సౌదీ దళాలు జరుపుతున్న దాడుల పట్ల అంతర్జాతీయ సమాజం నుంచి విమర్శలు వచ్చాయి. దాంతో, సౌదీకి అమెరికా మద్దతు ఉపసంహారించుకుంది. యెమెన్ యుద్ధంలో దాదాపు 1,50,000మంది చనిపోయారు.

## శ్రీలంకనుంచి లక్షకుపైగా కోతులు చైనాకు ఎగుమతి



**కొలంబో, ఏప్రిల్ 14:** చైనానుంచి రుణాలు తీసుకున్న శ్రీలంక వాటి తీర్చులేక నిండా మునిగిపోయింది. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న శ్రీలంక హంబన్‌తొట్టౌరేవును 99 ఏళ్లపాటు చైనాకు లీజుకిచ్చింది. అంతరించిపోతున్న ఒకరకం కోతులు పంపాలని చైనా కోరినవెంటనే శ్రీలంకప్రభుత్వం ఇపుడు లక్షకోతుల నుఎగుమతి చేసేందుకునిర్ణయించింది. టోక్‌మకాక్ కోతులను పంపించాలనిచైనాచేసిన ప్రతిపాదనను ఇపుడు శ్రీలంక వ్యవసాయ శాఖ పరిశీలిస్తోంది. ఈ జాతికోతులు శ్రీలంకకే ప్రత్యేకం. ఇంటర్నేషనల్ యూనియన్‌ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్(ఐయుసిఎన్) ప్రకారం తమదేశంలోని జూలలో ఉన్న టోక్‌మకాక్‌కోతులను ప్రదర్శనకోసం ఎగుమతిచేయాలనికోరుతూ చైనాప్రతినిధులు శ్రీలంక వ్యవసాయ మంత్రి మహింద అమరవీరాని కలిసి ప్రతిపాదనలుచేసారు. తమదేశంలో ఈకోతుల సంఖ్య అధికంగా ఉన్నందున డ్రాగన్ విజ్ఞప్తికి వెంటనే స్పందించింది. మొదటి విడత కోతులను తరలించడంపై మంత్రి ఇటీవలే చర్చలుకూడా జరిపారు. శ్రీలంకలో టోక్‌మకాక్ కోతులసంఖ్య30 లక్షలకుపైగా ఉంది. దీనితో స్థానికంగా పంటలకు నష్టం కలిగిస్తున్నాయి. ఈ సంతతిని అరికట్టేందుకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం లేదని శ్రీలంక ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం 250 వ్యవసాయ ప్రాంతాల్లో సర్వేనిర్వహిస్తే 110 చోట్ల ఈ కోతులు పంటలు ధ్వంసంచేసాయి. అలాగే 235 ప్రాంతాల్లో తీవ్రనష్టం 155 చోట్ల పాక్షికంగా నష్టంజరిగినట్లు తేలింది. ఎక్కువభాగం శ్రీలంక వావయ్య ప్రావిన్సుల్లోనే పంటలకు నష్టం కలిగినట్లు గుర్తించారు. శ్రీలంకలో విదేశీ మారకనిల్వల కొరతతో మొదలైన ఆర్థికసంక్షోభం రాజకీయ మానవతా సంక్షోభానికి దారితీసింది.

## టెక్సాస్ డెయిరీఫామ్‌లో అగ్నిప్రమాదం
## 18వేలకుపైగా ఆవులు సజీవదహనం



**టెక్సాస్, ఏప్రిల్ 14:** అమెరికాలోని టెక్సాస్‌లో ఉన్న ఒక భారీ డెయిరీ ఫామ్‌లోని యంత్రంలో షార్ట్ సర్క్యూట్‌కారణంగా ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి 18వేలకుపైగా ఆవులు దుర్మరణం పాలయ్యాయి. పేలుడు అనంతరం అగ్నికీలలు చెలరేగడంతో సజీవదహనం అయ్యాయి. అమెరికాలోని టెక్సాస్‌లో చోటుచేసుకన్న ఈ ప్రమాదం ఇపుడుప్రపంచాన్ని నివ్వెరపరుస్తోంది. డెయిరీఫామ్ నిర్వాహకుడు కూడా తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రిలోప్రాణాలతో పోరాడుతున్నాడు. టెక్సాస్‌లోని డిమ్మిట్‌ప్రాంతంలోని సౌత్‌ఫోర్క్ డెయిరీఫామ్‌లో ఈప్రమాదం జరిగింది. ఇక్కడ 18వేలకుపైగా ఆవులున్నాయి. వాటి సంరక్షణకు పదులసంఖ్యలో ఉద్యోగులుకూడా ఉన్నారు. యంత్రాలతో పాలనుసేకరించి ప్రాసెస్‌చేసి చాలా ప్రాంతాలకు సరఫరాచేస్తారు. రోజులాగే షెడ్డు శుభ్రంచేసి పాలు సేకరణకు యంత్రాలను సిద్ధంచేస్తుండగా భారీ పేలుడు సంభవించింది.చూస్తుండగానేమంటలు ఫామ్ అంతా వ్యాపించాయి. డెయిరీఫామ్‌మొత్తం మంటల్లో చిక్కుకుంది. ఆపరిసరాలన్నింటినీ దట్టమైన పొగ కమ్మేసింది. పొగకారణంగా ఊపిరాడక పెద్దసంఖ్యలో ఆవులు చనిపోయాయి. మంటల్లో చిక్కుకున్న కొంతమందిని సురక్షితంగా బయటకు తెచ్చారు.

## జమ్మూకాశ్మీర్‌లో కూలిన పాదచారుల వంతెన - 40 మందికి గాయాలు



**ఉధమ్‌పూర్, ఏప్రిల్ 14:** జమ్మూకాశ్మీర్‌లో శుక్రవారం ఘోర ప్రమాదం జరిగింది. ఉధమ్‌పూర్ జిల్లాలో పాదచారుల వంతెన కుప్పకూలింది. ఈ ఘటనలో 40మందికిపైగా గాయపడ్డారు. చెనానీ బ్లాక్‌లోని బెయిన్ గ్రామం బేణీ సంగమం ప్రాంతంలో వైసాఖీ ఉత్సవాలు జరుగుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. వైసాఖీ ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన భక్తులు..పాదచారుల వంతెనపైకి ఒక్కసారిగా రావడంతో అది కుప్పకూలిందని జమ్మూ డివిజనల్ కమిషనర్ రమేశ్‌కుమార్ తెలిపారు. దుర్ఘటన గురించి తెలియగానే అక్కడికి చేరుకున్న పోలీసులు, సహాయక బృందాలు.. బాధితులకు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడినవారిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## వచ్చే పదేళ్లలో మరో కొవిడ్ తరహా మహమ్మారి
## హెచ్చరించిన పరిశోధన సంస్థ

**లండన్, ఏప్రిల్ 14:** ప్రపంచాన్ని కరోనా వైరస్ అతలాకుతలం చేసింది.చైనాలో వెలుగులోకి వచ్చిన ఈ మహమ్మారి లక్షలాది మందిని పొట్టనబెట్టుకుంది. ఇప్పటికీ ప్రపంచంలో ఏదో ఒక మూల కొత్త రూపంలో సంతరించుకొని మానవాళిని భయపెడుతూనే ఉంది. అయితే లండన్ కేంద్రంగా జరిగిన ఓ తాజా పరిశోధన మరో ఆసక్తికర అంశాన్ని వెలుగులోకి తెచ్చింది. వచ్చే పదేళ్లలో కొవిడ్ తరహా మహమ్మారి మరోసారి ప్రపంచాన్ని చుట్టుముట్టే ప్రమాదం ఉందని హెచ్చరించింది. వచ్చే దశాబ్ద కాలంలో దాదాపు కరోనా వైరస్‌కు ఉన్నంత తీవ్రతతో మరో మహమ్మారి వచ్చే అవకాశం 27.5శాతం ఉన్నట్లు ఆరోగ్య విశ్లేషణా సంస్థ 'ఎయిర్‌ఫినిటీ లిమిటెడ్' వెల్లడించింది. వాతావరణ మార్పులు, అంతర్జాతీయ ప్రయాణాలు పెరగడం, జనాభా పెరుగుదల, జంతువుల నుంచి మనుషులకు సోకే సామర్థ్యం ఉన్న కొత్త వ్యాధులు పుట్టుకు రావడం వంటి కారణాలు అందుకు దోహదం చేస్తాయని పేర్కొంది. అయితే 100 రోజుల్లోగా సమర్థమైన వ్యాక్సిన్లను ఆవిష్కరించగలిగితే, వాటిని నివారించే అవకాశం ఉంటుందని తెలిపింది. మనిషి నుంచి మనిషికి వ్యాపించేలా పరివర్తన చెందగలిగే అవకాశం ఉన్న బర్డ్‌ఫ్లూ తరహా వైరస్‌లు వెలుగులోకి వస్తే, యూకేలో ఒకే రోజు 15వేల మంది మరణించే
ప్రమాదం ఉంటుందని ఎయిర్‌ఫినిటీ తెలిపింది. భారత్‌లో ఇప్పటికే సార్స్, మెర్స్, కొవిడ్-19 మహమ్మారులు వెలుగులోకి వచ్చిన విషయం విదితమే.

# కెకెఆర్‌పై చెలరేగి దుమ్మురేపిన ఆరెంజ్ ఆర్మీ



## నైట్‌రైడర్స్‌పై 23 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలుపు

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జూలు విదిల్చింది. 19వ మ్యాచ్‌గా ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌ను సొంతగడ్డపైనే చిత్తుచేసింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన ఆరెంజ్ ఆర్మీ హ్యారీబ్రూక్ 55 బొంతుల్లో 100 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 12 ఫోర్లు, మూడు సిక్స్‌లతో అజేయ సెంచరీ బాదడంతో నాలుగు వికెట్ల నష్టానికి ఆరెంజ్ ఆర్మీ 228పరుగులుచేసింది. అనంతరం లక్ష్యఛేదనలో కోల్‌కత్తా టీమ్ చివరికి ఏడు వికెట్ల నష్టానికి 205 పరుగులకే పరిమితం అయింది. 23 పరుగుల తేడాతో మార్‌క్రమ్‌జట్టు గెలిచింది. సీజన్‌లో నాలుగోమ్యాచ్ ఆడిన హైదరాబాద్‌కు రెండో విజయం కాగా కోల్‌కత్తాకు ఇది రెండో ఓటమి. మ్యాచ్‌లో హ్యారీబ్రూక్ సెంచరీ బాదడంతో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ టీమ్ నాలుగు వికెట్లనష్టానికి 228 పరుగులుచేసింది. హ్యారీబ్రూక్‌కు తోడుగా కెప్టెన్ ఆడెన్ మార్‌క్రమ్ 50 పరుగులుచేసాడు. 26 బంతుల్లో రెండు ఫోర్లు, ఐదు సిక్స్‌లుతో రాణించాడు. అభిషేక్‌శర్మ 17 బంతుల్లో మూడు ఫోర్లతో రెండుసిక్స్‌లు బాది 32 పరుగులుచేసాడు. హెన్రిచ్ క్లాసెన్ 16 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బౌలర్లలో రస్సెల్‌మూడు వికెట్లు తీస్తే వరుణ్‌చక్రవర్తి ఒక వికెట్‌తీసాడు. అంతకు ముందుమ్యాచ్‌లో చివరి ఓవర్‌లో ఐదుసిక్స్‌లు బాది కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు విజయం తెచ్చిన రింకూసింగ్ ఆట సరిపోలేదు. కెప్టెన్ నితీష్‌రాణా 41 బంతుల్లో 75 పరుగులుచేసి ఐదుఫోర్లు, ఆరు సిక్సర్లు బాది టాప్‌స్కోరరుగా నిలిచాడు. చివరిలో విజయం కోసం రింకూసింగ్ 31 బంతుల్లో 58 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు నాలుగు సిక్సరలతో చివరివరకూ పోరాడినా ఫలితం దక్కలేదు. సన్‌రైజర్స్ బౌలర్లలో మయాంక్ మార్కండే మార్కో జాన్సెన్‌లు చెరో రెండు వికెట్లుసాధించారు.



### ఐపిఎల్ తరహాలో సౌదీ

## భారీ క్రికెట్ లీగ్‌కు కసరత్తు

### బిసిసిఐ సహకారం కోసం సంప్రదింపులు

**దుబాయి:** ప్రపంచంలోనే అతిపెద్దక్రికెట్ లీగ్ అనగానే ఐపిఎల్ అని చెపుతారు. ఇపుడు అంతకుమించిన ప్రతిష్టాత్మకంగా సౌదీ అరేబియా లీగ్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం ఐపిఎల్ ఫ్రాంచైజీలతో పాటు బిసిసిఐ సాయంకూడా తీసుకుంటున్నది. ఇప్పటికే ఫార్ములా వన్, సౌదీ అరేబియన్ గ్రాండ్‌ప్రిక్స్, లివగోల్ఫ్ తదితర క్రీడా ఈవెంట్లు నిర్వహిస్తున్న సౌదీ ఇపుడు క్రికెట్‌మీద దృష్టిసారిస్తోంది. ఇప్పటికే నూతన క్రికెట్‌లీగ్ గురించి ప్రణాళికలు ఐపిఎల్ యజమానులకు సౌదీ వివరించింది. అమలులో ఉన్న బిసిసిఐ నిబంధనలప్రకారం క్రికెటర్లు ఎవరూ ఇతర దేశాలు నిర్వహించే టి20 లీగ్‌ల్లో ఆడటానికి వీలులేదు. కానీ తమ లీగ్‌లో భారతక్రికెటర్లు ఆడేందుకువీలుగా నింధనలు సడలించాలని బిసిసిఐని సౌదీ కోరుతోంది. ఒకవేళ సౌదీ అబ్యర్థనకు బిసిసిఐ స్పందిస్తే ఈలీగ్‌లో భారత క్రికెటర్లకు బంపర్ ఆఫర్లు లభిస్తాయి. సౌదీ భారత్‌ల మధ్య ఇప్పటికే మంచి సంబంధాలున్నాయి. క్రికెట్ ద్వారా మనదేశంతో సంబంధాలను మరింత బలోపేతచేసుకోవాలని సౌదీ భావిస్తోంది. ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభా ఉన్న భారత్‌నుంచి పెద్దమొత్తంలో పర్యాటకులను ఆకర్షించాలనేదికూడ సౌదీ వ్యూహంగా ఉంది. 2030 నాటికి ప్రనపంచంలోనే నంబర్‌వన్ టూరిస్టు డెస్టినేషన్‌గా సౌదీ మారాలన్న లక్ష్యంతో కృషిచేస్తోంది. దిఏజ్‌పత్రిక కథనంలో సౌదీ ఏడాదిగా క్రికెట్ లీగ్‌కోసం చర్చలుజరుపుతున్నట్లు వెల్లడించింది. ఫుట్‌బాల్, ఎఫ్‌వన్‌లలో భారీగా నిధులు వెచ్చించిన సౌదీ క్రికెట్‌లోనూ పెద్దమొత్తంలోపెట్టుబడి పెట్టాలని చూస్తోందని ఐసిసి ఛైర్మన్ గ్రెగ్ బార్క్లే వెల్లడించారు. సౌదీ లక్ష్యం నెరవేరితే ఆదేశానికి భారీ నిధులు రావడంతోపాటు భారత్‌తో సంబంధాలు బలపడతాయి. పర్యాటకులకుసైతం ఆకర్షణీయంగా మారుతుంది. ప్రస్తుతం గల్ఫ్‌లో మ్యాచ్‌ల నిర్వహణకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోనే నిర్వహిస్తున్నారు. గ్లోబల్‌క్రికెటింగ్ డెస్టినేషన్‌గా తాము రూపొందాలని ఇపుడు సౌదీ భావిస్తోంది. ఆదేశంలో క్రికెటర్లు తక్కువ ఉండటంతో ఎక్కువమంది విదేశీ ఆటగాళ్లతో లీగ్‌ను మొదలుపెడుతోంది.

## రికీపాంటింగ్‌తో జూనియర్‌పాంటింగ్ హల్‌చల్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో రికీపాంటింగ్ ఢిల్లీకేపిటల్స్ హెడ్‌కోచ్‌గా పనిచేస్తుపన్నాడు. ఈ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోను ఓటమి పాలయి పాయింట్లపట్టికలో చివరి స్థానంలోఉంది. డేవిడ్ వార్నర్, అక్షర్‌పటేల్ మినహా ఇతరులు రాణించకపోవడంతో ఢిల్లీవరుస ఓటములు చవిచూస్తోంది. దీనికితోడు రిషబ్‌పంత్ కూడా ప్రమాదం కారణంగా దూరం కావడంతో ఆతడు లేని లోటు తెలుస్తోంది. ఢిల్లీకేపిటల్స్ హెడ్‌కోచ్ పాంటింగ్ ఆర్సీబీ స్టార్ విరాట్‌కోహ్లీ ఒక ప్రమోషన్ కార్యక్రమం సందర్భంగా ఎదురు పడ్డారు. చాలారోజుల తర్వాత ఇద్దరు కలవడంతో పిచ్చాపాటి మాట్లాడుకున్నారు. వీరి మీటింగ్‌లో ఒక కుర్రాడు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడు. పాంటింగ్ వెనకాల నిలుచుని అదేపనిగా కోహ్లీని చూస్తున్నాడు. కాసేపటి తర్వాత కోహ్లీకి ఆకకుర్రాడిని పరిచయం చేసాడు. అచ్చం నీలాగే ఉన్నాడు. కొత్తవాళ్లతో మాట్లాడా లంటే బెరుకు అనుకుంటా అని కోహ్లీనవ్వుతూ అన్నాడు. పాంటింగ్‌అదేమీ కాదు ఒకసారి నువ్వు నచ్చావనుకో ఇక జన్మలో నిన్ను వదలడు అని అన్నాడు. తర్వాత ఇద్దరూ అక్కడినుంచి వెళ్లిపోయారు. రికీపాంటింగ్‌కుమారుడు జూనియర్ పాంటింగ్ అలియాస్ ఫ్లెచర్ విలియమ్ పాంటింగ్.ఐపిఎల్‌చూసేందుకు తండ్రితోపాటు వచ్చిన ఫ్లెచర్‌మ్యాచ్‌లను ఎంజాయ్‌చేస్తున్నాడు. పాంటింగ్‌లాగే ఫ్లెచర్‌కు కూడా క్రికెట్ అంటేపిచ్చి. ఢిల్లీకేపిటల్స్ షేర్‌చేసిన ఈ విడియో ఇపుడు నెట్‌లో వైరల్ అవుతోంది.



## 23న ఆర్సీబీ గోగ్రీన్ మ్యాచ్

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆర్సీబీ బెంగళూరుజట్టు కొత్త ప్రయోగంచేస్తోంది. ఆర్సీబీ శనివారం మధ్యాహ్నం ఢిల్లీకేపిటల్స్‌తో ఆడుతోంది. ఈమ్యాచ్ రెండుజట్లకు ఎంతో కీలకం. తన పరాజయాల పరంపరకు అడ్డుకట్టవేయడానికి ఆర్సీబీ ఈమ్యాచ్‌లోనైనా గెలిచి ఈసీజన్‌లో బోణీ కొట్టాలని ఢిల్లీకేపిటల్స్ పట్టుదలతో ఉంది. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఫ్రాంచైజీ తన జెర్సీని మార్చివేస్తోంది. లేత ఆకుపచ్చ రంగుతోకూడిన జెర్సీని ధరించబోతోంది. ఈ కొత్త జెర్సీతో ఈనెల 23వ తేదీ మ్యాచ్ ఆడనున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించింది. బెంగళూరు హోం పిచ్‌పై రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టనున్నది. గోగ్రీన్ జెర్సీగా ప్రకటించింది రాయల్‌ఛాలెంజర్స్. పచ్చదనం పరిరక్షించాలన్న సందేశం ఇవ్వడానికి జెర్సీని లేత ఆకుపచ్చరంగులోకి మార్చుకుంది. ప్రతి ఏటా కూడా ఆర్సీబీ జట్టు ఒక మ్యాచ్‌ను ఇలా గ్రీన్ జెర్సీతో ఆడటం ఆనవాయితీగా వస్తోంది. గత సీజన్‌లో ఇదే జెర్సీతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ఖు ఎదుర్కొంది. ఆమ్యాచ్‌లో ఆర్సీబీ 67 పరుగుల తేడాతో గెలిచింది. 2011నుంచి గ్రీన్‌జెర్సీని ధరించడం ఆనవాతీగా మార్చుకుంది. పెద్దగా అదృష్టం కలిసి రాలేదు. ఇప్పటివరకూ డజను మ్యాచ్‌ల్లోఆర్సీబీ ప్లేయర్లుగ్రీన్‌జెర్సీతో గ్రౌండ్‌లోకి దిగారు. రెండు మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించారు.

## షమీతో ప్రీతిజింటా నవ్వుల్‌పువ్వుల్!



**మొహాలి:** పంజాబ్‌కింగ్స్‌సహయజమాని ప్రీతి జింటా తమకు గతంలో తమ జట్టులో ప్రాతినిధ్యం వహించిన మహ్మద్‌షమీతో క్రికెట్ మైదానంలోనే ముచ్చట్లు పెట్టడం వైరల్ అయింది. గుజరాత్ టైటాన్స్‌తో పోటీపడి చివరి బంతికి ఓటమి పాలయిన పంజాబ్‌కింగ్స్ ఈసారి కూడా విజేత కాలేదు. మ్యాచ్ ముగిసిన తర్వాత గుజరాత్ టైటాన్స్ బౌలర్ మహ్మద్ షమీతో ముచ్చటించడం ఆసక్తిగా మారింది. ఇద్దరూ చాలాసేపు మాట్లాడుకుంటూ పిచ్చాపాటి కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకున్నారు వీరిద్దరు నవ్వుతున్న ఫోటోలను కెమెరామెన్ క్లిక్‌మనిపించాడు. గుజరాత్ టైటాన్స్ ఈఫోటోను షేర్‌చేస్తూ పాత స్నేహితుడిని కలిసిన ఆనందం అనుకుంటా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇక షమీ పరంగాచూస్తే 2019 నుంచి 2021వరకూ పంజాబ్‌కింగ్స్‌లో ఉన్నాడు. తర్వాత పంజాబ్‌కింగ్స్‌కు కీలక బౌలర్‌గా వ్యవహరించాడు. గత సీజన్‌నుంచి కొత్తజట్టుగా వచ్చిన గుజరాత్ టైటాన్స్‌కు ఎంపికయి ఐపిఎల్ ఈసీజన్‌లో జిటి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

## ఐటి రంగ లాభాలకు టిసిఎస్, ఇన్ఫోసిస్ కీలకం

**ముంబై, ఏప్రిల్ 14:** టిసిఎస్, ఇన్ఫోసిస్ రెండూ ఐటి మార్కెట్లో దిగ్గజాలే. అయితే ప్రస్తుతం అంతర్జాతీయంగా ఈ రంగంలో పరిణామాలు రోజు రోజుకూ దిగజారుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితులు ఇందుకు కారణాలుగా ఉన్నాయి. తాజాగా ఈ రెండు కంపెనీలు తమ నాలుగవ త్రైమాసిక ఫలితాలను మార్కెట్లోకి విడుదల చేశాయి. భారత ఐటి సేవల రంగం విలువ 245 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో ప్రత్యర్థులైన టిసిఎస్, ఇన్ఫోసిస్ భారీ వ్యాపారాన్ని కలిగి ఉన్నాయి. ఈ వారం రెండు కంపెనీలు తమ నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేశాయి. ఈ రెండు కంపెనీలు మార్కెట్ల అంచనాలను అందుకోలేక పోయాయి. ఈ క్రమంలో టిసిఎస్ రూ.11,530 కోట్ల లాభాల అంచనాలకుగాను రూ.11,392 కోట్లను ఆర్జించింది. ఇన్ఫోసిస్ రూ.6,613 కోట్లను ఆర్జిస్తుందని అంచనా వేయగా చివరికి రూ.6,128 కోట్ల లాభాన్ని ప్రకటించింది. ఆదాయ ఆర్జన విషయానికి వస్తే టిసిఎస్ 16.9 శాతం వృద్ధితో రూ.59,160కోట్లను నమోదుచేసింది.




ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ రెవెన్యూ 16శాతం పెరిగి రూ.37,441 కోట్లను ఆర్జించింది. టిసిఎస్ టాప్‌లైన్, బాటమ్‌లో రెండంకెల వృద్ధిని నమోదు చేయగలిగింది. ఈ క్రమంలో ఇన్ఫోసిస్ జనవరి నుంచి మార్చి మధ్య కాలంలో 10 బిలియన్ డాలర్లతో బలమైన ఆర్డర్ బుక్ కలిగి ఉండగా, ఇన్ఫోసిస్ 2.1 బిలియన్ డాలర్ల ఆర్డర్ బుక్ కలిగి ఉంది. ఇక డివిడెండ్ విషయానికి వస్తే టిసిఎస్ ఒక్కో షేరుకు రూ.24 చెల్లిస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఇన్ఫోసిస్ ఒక్కో షేరుకు రూ.17.50 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఐటి మేజర్ టిసిఎస్ 6.15 లక్షల మంది ఉద్యోగులను కలిగి ఉండగా, ఈ క్రమంలో 40వేల మంది ఫ్రెషర్లను నియమించుకున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో ఇన్ఫోసిస్ 3.43 లక్షల మందిని కలిగి ఉంది. ప్రస్తుతం మార్కెట్లో టిసిఎస్ షేర్లు రూ.3,192 వద్ద ఉండగా, ఇన్ఫోసిస్ షేర్లు రూ.1,383.40 వద్ద ఉన్నాయి.

## ఆఫీస్ స్పేస్‌లో ఇండియన్ కంపెనీలు ముందంజ

**ముంబై, ఏప్రిల్ 14:** కార్యాలయాల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న కంపెనీల్లో భారతీయ సంస్థలే ముందంజ ఉన్నాయని సిబిఆర్ఇ ఇండియా నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా తొమ్మిది ప్రధాన నగరాల్లో 2023 జనవరి- మార్చిలో స్థల లీజింగ్‌లో అమెరికా కంపెనీలను ఇక్కడి సంస్థలు వెనక్కి నెట్టాయని తెలిపింది. దాదాపు డిసెంబర్ త్రైమాసికం మాదిరిగానే జనవరి- మార్చిలో మొత్తం డిమాండ్‌లో

భారతీయ సంస్థల వాటా ఏకంగా 50 శాతం ఉంది. 2022లో తొలిసారిగా అమెరికన్ కంపెనీలను మించి భారతీయ సంస్థలు ఎక్కువ స్థలాన్ని లీజుకు తీసుకున్నాయి. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 2023 మార్చి త్రైమాసికంలో స్థల ఆఫీస్ స్పేస్ లీజింగ్ 9శాతం పెరిగి 1.26 కోట్ల చదరపు అడుగులుగా నమోదైంది. స్థల ఆఫీస్ స్థల లీజింగ్‌లో బెంగళూరు, ఢిల్లీ ఎన్‌సిఆర్, చెన్నైల వాటా 62శాతం ఉంది. హైదరాబాద్ స్థిరంగా 14 లక్షల చదరపు అడుగుల డిమాండ్‌ను చూసింది. ఢిల్లీ ఎన్‌సిఆర్ స్వల్పంగా పెరిగి 24 లక్షలు, ముంబై రెండింతలై 16 లక్షలు, చెన్నై స్వల్పంగా అధికమై 20 లక్షలు, పుణె కొద్దిగా పెరిగి 12 లక్షల చదరపు అడుగులు నమోదైంది. బెంగళూరు స్వల్పంగా తగ్గి 35 లక్షల చదరపు అడుగులుగా ఉంది. 2022లో స్థల ఆఫీస్ లీజింగ్ 40శాతం అధికమై 5.66కోట్ల చదరపు అడుగులుగా ఉంది. ఇందులో దేశీయ కంపెనీల వాటా 2.77 కోట్ల చదరపు అడుగులు కాగా, అమెరికా కంపెనీలు 2 కోట్ల చదరపు అడుగుల స్థలాన్ని తీసుకున్నాయి. అంతకు ముందు త్రైమాసికాల్లో సాంకేతిక రంగ కంపెనీలే ముందు వరుసలో ఉండేవి. అందుకు భిన్నంగా జనవరి-మార్చి బిఎఫ్ఎస్ఐ, ఫ్లెక్సిబుల్ స్పేస్ కంపెనీలు చెరి 22 శాతం వాటాతో తొలిస్థానాన్ని సొంతం చేసుకున్నాయి. టెక్నాలజీ కంపెనీలు 20శాతం, ఇంజినీరింగ్, తయారీ 11, పరిశోధన, కన్సల్టింగ్, అనలిటిక్స్ కంపెనీలు 10శాతం వాటాకు పరిమితమయ్యాయి. మధ్య, భారీ స్థాయి డీల్స్‌లో బిఎఫ్ఎస్ఐ కంపెనీల గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్, భారతీయబ్యాంకులు, ఫ్లెక్స్‌కంపెనీలు ముందంజలో ఉన్నాయి. బిఎఫ్ఎస్ఐ కంపెనీల వాటా డిసెంబర్ త్రైమాసికంలో 20శాతం ఉంటే, మార్చిలో ఇది 44 శాతానికి పెరిగింది.



## టాటా కార్ల ధరలు పెంపు

**ముంబై, ఏప్రిల్ 14:** అంతర్జాతీయంగా ద్రవ్యోల్బణం కారణంగా ముడి సరుకుల రేట్లు భారీగా పెరిగాయి. ప్రస్తుతం ఈ ప్రభావం వాహన తయారీ రంగాన్ని కూడా తాకింది. దీంతో దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. టాటా మోటార్స్ మే 1, 2023 నుంచి తమ ప్యాసింజర్ వాహనాల ధరలను పెంచుతున్నట్లు వెల్లడించింది. నియంత్రణ మార్పులు, పెరిగిన ఖర్చులను దీనికి కారణంగా కంపెనీ చెబుతోంది. వాటిలో కొంత భాగాన్ని వినియోగదారులకు బదలీ చేసేందుకు రేట్ల పెంపును ఆశ్రయించింది.




దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం కార్లు కొనాలనుకునే వారికి కొత్త షాక్ తప్పదని చెప్పుకోవాలి. వేరియంట్, మోడల్ ఆధారంగా టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాల ధరల్లో సగటు పెరుగుదల 0.6శాతంగా ఉంటుందని తెలిపింది. ఈ స్వల్ప పెరుగుదల తయారీలో పెరుగుతున్న ఖర్చులు, దాని వినియోగదారులకు అధిక నాణ్యత గత వాహనాలను అందించడానికి టాటాల నిబద్ధత మధ్య సమతుల్యతను కొనసాగించే ప్రయత్నమని కంపెనీ వెల్లడించింది. ప్రస్తుత తరుణంలో వాహనాల ధరలను పెంచాలని నిర్ణయించిన కార్ల తయారీ సంస్థ కేవలం టాటా మోటార్స్ ఒక్కటి మాత్రమే కాదు, ఇతర పోటీదారులపైన మారుతీ సుజుకీ, హ్యూండాయ్, హోండా వంటి ఇతర ప్రధాన కార్ల తయారీదారులు కూడా దేశంలో తమ కార్ల ధరలను పెంచాలని నిర్ణయించాయి. కారు మోడల్‌ను బట్టి 2వేల రూపాయల నుంచి 15వేల రూపాయల వరకు ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి.

## పెరిగిన దేశ వాణిజ్య లోటు..

## వాణిజ్యం

**ముంబై, ఏప్రిల్ 14:** గత మూడు నెలలతో పోలిస్తే, మార్చిలో వాణిజ్య లోటు విపరీతంగా పెరిగినట్లు గణాంకాలు వెలువడ్డాయి. దిగుమతుల కంటే పెద్ద మొత్తంలో ఎగుమతులు పడిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు పరిశ్రమల శాఖ వెల్లడించింది. ఫిబ్రవరిలో 17.43 బిలియన్లుగా ఉన్న లోటు మార్చినాటికి 19.73 బిలియన్లకు పెరిగినట్లు తెలిపింది. యేడాది ప్రాతిపదికన మార్చిలో ఎగుమతులు 13.9 శాతం తగ్గి 38.38 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అయితే ఇప్పటికీ ఎగుమతులు 9నెలల గరిష్టస్థాయికి పెరగడం విశేషం. ఇక దిగుమతుల విషయానికి వస్తే, సంవత్సరానికి 7.9శాతం క్షీణించి 58.11 బిలియన్‌లకు చేరుకున్నాయి. ఇవి కూడా 3 నెలల గరిష్టానికి పెరగడం విశేషం. ఒక్కమాటలో చెప్పాలంటే, మార్చిలో ఎగుమతులు 13.3 శాతం పెరగ్గా అంతేస్థాయిలో దిగుమతుల్లోనూ వృద్ధి కనిపించింది. 2023 పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను సరుకుల ఎగుమతులు 6.03 శాతం పెరిగి 447.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. కాగా ఇదే అత్యధిక రికార్డు. దిగుమతుల విషయానికి వస్తే, 16.5 శాతం పెరిగి 714.24 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందాయి. సేవా రంగంలో రికార్డు స్థాయిలో 26.79 శాతం పెరుగుదల నమోదైంది. మొత్తం వాణిజ్య లోటును గమనిస్తే, అంతకుముందు యేడాదిలో




కనిపించిన 83.5 బిలియన్ డాలర్ల నుంచి 2023లో 122 బిలియన్లకు చేరింది. దేశీయ సరుకుల ఎగుమతులు 2023లో 6శాతం పెరిగినా, రెండో అర్థ సంవత్సరంలో మాత్రం అంతర్జాతీయ మందగమనం, వస్తువులధరల్లో బాహ్య డిమాండ్ తగ్గడం, చమురేతర ఎగుమతులు 0.5శాతం స్వల్పక్షీణత ఏర్పడినట్లు ఇక్రాకు చెందిన ప్రధాన ఆర్థికవేత్త అదితి నాయర్ వెల్ల డించారు. 2024లో ఈ ఆందోళనలు తీవ్రతరం కానున్నట్లు అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో ఎగుమతులు తీవ్ర ఒత్తిడికిలోను కావచ్చని చెప్పారు. ఫలితంగా తయారీ రంగం పనితీరుపై ఈ ప్రభావం పడి జిడిపి వృద్ధిని కిందకు లాగుతుందన్నారు. ఇండియా విదేశాలపై అధికంగా ఆధారపడుతున్న పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 5.4 బిలియన్ డాలర్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే 44.6శాతం ఈ విభాగంలో వృద్ధి నమోదైంది. దిగుమతులు కూడా 23.8 శాతం వరకు గణనీయంగా తగ్గాయి.

## అమెజాన్‌లో 27వేల మందికి ఉద్వాసన

**ముంబై, ఏప్రిల్ 14:** ఉద్యోగుల తొలగింపుపై ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సిఇఒ ఆండీ జాస్సీ కీలక వ్యాఖ్యలు చేశారు. సంస్థలో 27వేల మందిని తొలగించడం అనేది చాలా కఠినమైన నిర్ణయం, కానీ తప్పలేదని తెలిపారు. ఖర్చులను నియంత్రించుకునే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఈ మేరకు సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో ఒక లేఖను పోస్ట్ చేశారు. కంపెనీ ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ వాటాదారులకు సిఇఒ వార్షిక లేఖ రాశారు. ఖర్చు తగ్గించే ప్రయత్నాలు కంపెనీ వృద్ధికి సహాయపడతాయనే విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. ఉద్యోగులను తొలగించే నిర్ణయం కష్టమైనదే కానీ దీర్ఘకాలంలోకంపెనీకి ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు. కంపెనీ సంక్షేమంపై లోతుగా సమీక్షిస్తూ, ఒక్కో బిజినెస్‌ను స్టడీ చేసిన అనంతరం తీసుకున్న నిర్ణయం రానున్న రోజుల్లో కంపెనీకి మంచి జరుగుతుందని నమ్ముతున్నామని పేర్కొన్నారు.




అలాగే ఖర్చులను తగ్గించేందుకు అమెజాన్ కంపెనీకి చెందిన ఫిజికల్ స్టోర్స్‌ను మూసివేశామన్నారు. అమెజాన్ ఫ్యాబ్రిక్, అమెజాన్ కేర్ ఎఫర్ట్స్‌ను కూడా మూసివేస్తున్నట్లు చెప్పారు. తొలగించిన ఉద్యోగులకు తెగతెంపుల చెల్లింపు, తాత్కాలిక ఆరోగ్య బీమా ప్రయోజనాలతోపాటు బయట ఉపాధిని కనుగొనడంలో సహాయం అందిస్తుంది. మే నెల నుంచి సిబ్బంది వారానికి కనీసం మూడు రోజులు ఆఫీసు నుంచి పని చేస్తారని కూడా ఆండీ జాస్సీ పేర్కొన్నారు.

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** దేశీయ ఐటి దిగ్గజ కంపెనీల్లో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ తన నాలుగో త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన విషయం విదితమే. ఈ క్రమంలో కంపెనీ తన ఆదాయాల గురించిన రిపోర్టును ప్రకటించింది. త్రైమాసికంలో రూ.6,134 కోట్ల బలమైన లాభాలను నమోదు చేసింది. అయినప్పటికీ కంపెనీ మార్కెట్ అంచనాలను అందుకోవడంలో విఫలమైంది. ఈ క్రమంలో కంపెనీ షేర్‌హోల్డర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఒక్కో షేరుపై రూ.17.50 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించినట్లు

### బ్రిటన్ ప్రధాని భార్యకు ఇన్ఫోసిస్ నుంచి రాబడులు

ప్రకటించింది. అయితే కంపెనీ తీసుకున్న నిర్ణయం బ్రిటన్ ప్రధాని రిషి సునక్ భార్య అక్షత మూర్తికి భారీగా ఆదాయాన్ని తెచ్చిపెట్టనుంది. కంపెనీ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుమార్తె అక్షత ఇన్ఫోసిస్ సంస్థలో 3.89 కోట్ల షేర్లను కలిగి ఉన్నారు. కంపెనీ డివిడెండ్ చెల్లింపుకు జూన్ 2, 2023ను రికార్డు తేదీగా నిర్ణయించింది. దీంతో కంపెనీ నుంచి అక్షత రూ.68.17 కోట్లను ఆదాయంగా పొందనున్నారు.




గతేడాది అక్టోబర్‌లో ప్రకటించిన ఒక్కో షేరుపై రూ.16.50 మధ్యంతర డివిడెండ్‌తో కలిపి మొత్తం రూ.132.4 కోట్లను ఆమె డివిడెండ్ ఆదాయంగా పొందనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇన్ఫోసిస్ మొత్తంగా ఒక్కో షేరుకు 31 రూపాయలని డివిడెండ్ల రూపంలో చెల్లించింది. ఇది అక్షతకు భారీ ఆదాయన్ని తెచ్చిపెట్టింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.